
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 99, పేజీలు : 12 వెల : 6.50


రాహుల్ గాంధీకి ఢిల్లీ వర్సిటీ నోటీసులు 5లో

ఒక్క మామిడి పండు ధర రూ.1900!


మీకు అర్హత ఉండి కూడా ఏ కారణం చేతనైనా
మీకు సంక్షేమ పథకాలు రాకపోయినా,
ప్రభుత్వ సేవలు అందకపోయినా..
న్యాయం మీ వైపునే ఉన్నా, న్యాయం జరగని పక్షాన..
ఇంతకుముందు ప్రయత్నం చేసినా
ఆ ప్రయత్నం సత్ఫలితం ఇవ్వని పరిస్థితుల్లో..
మీ సమస్యలకు మరింత మెరుగైన,
నాణ్యమైన పరిష్కారం అందించాలన్న తపనతో..



జగనన్నకు చెబుదాం
1902

ప్రభుత్వ సేవలకు సంబంధించి
మీ వ్యక్తిగత స్థాయి ఫిర్యాదులకు
మరింత మెరుగైన, సంతృప్తికర పరిష్కారం
పెంఛన్లు అయినా, రేషన్ కార్డు అయినా, ఆరోగ్య శ్రీ సేవలు అయినా,
సంక్షేమ పథకాల లబ్ధి అయినా, రెవెన్యూ రికార్డుల సమస్యలు అయినా..
ప్రభుత్వ సేవలకు సంబంధించి ఇలాంటి ఏ వ్యక్తిగత స్థాయి
ఫిర్యాదులకైనా అత్యున్నత స్థాయి పరిష్కారం..
మీ సమస్య పరిష్కారం.. మాకు ప్రాధాన్యతాంశం...
ప్రతి అడుగు లంచాలు లేని, వివక్ష లేని సమాజం కోసం..
జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


# అందరికి 'సంక్షేమం'



మంగళవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్న సిఎం జగన్

## 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

## సజావుగా అమలుకు జిల్లాకో స్పెషల్ ఆఫీసర్

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హత ఉన్న లబ్దిదారుడికి సంక్షేమం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేసారు. దీంతో రాష్ట్రంలో ఎటువంటి సమస్యను ఎదుర్కొంటున్న వారికైనా పరిష్కారమార్గం చూపాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు, అర్హత ఉన్నా, సంక్షేమం అందని పరిస్థితులున్నా, అనేకంశాల్లో న్యాయం తమ వైపు ఉన్నా, తమ అవసరతలకు సంబంధించిన ప్రయత్నాలు సత్ఫలితం ఇవ్వని తరుణంలో ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. ప్రజావినతులు సంతృప్త స్థాయిలో పరిష్కారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. తాను ప్రజలకు సేవ చేయడానికే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. పెత్తనం చేయడానికి కాదని స్పష్టం చేసారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా 1902టోల్ ఫ్రీ నెంబరు ద్వారా నేరుగా సీఎం జగన్‌కు తమ సమస్యలను ప్రజలు వివరించే అవకాశం అందుబాటులోకి వస్తోంది. సీఎం జగన్ ఆయా వినతులను బట్టి నేరుగా స్పందించి, సమస్య పరిష్కరించే వీలు కల్పించబడింది. ఇందులో ప్రతివినతి పరిష్కారం అయ్యేవిధంగా ఈ కార్యక్రమంలో ట్రాకింగ్ ఉంటుంది. 'జగనన్నకు చెబుదాం'కార్యక్రమంలో టోల్ ఫ్రీనెంబరుకు ఫోన్ చేయగానే ≫2



# కర్ణాటకలో నేడే పోలింగ్

## మరోసారి పట్టుకోసం బిజెపి

## పాగా వేసేందుకు కాంగ్రెస్

## సంకీర్ణంలో కీలకమంటున్న జెడిఎస్

**బెంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. బుధవారం ఉదయం ఏడు గంటలనుంచి సాయంత్రం ఐదుగంటల వరకూ పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్నిఏర్పాట్లుచేసారు. 224 స్థానాలకుగాను ≫2

# 'ఉగ్ర' కలకలం!

## హైదరాబాద్‌లో ఐదుగురు, భోపాల్‌లో 11 మంది అరెస్టు

## పట్టుబడిన వారంతా హెచ్‌యుటి మద్దతుదారులే

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్ర కలకలం రేగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక రెండవసారి హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూశాయి. హైదరాబాద్‌లో పాటు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన టెర్రరిస్టు లు కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, యువతను జిహాదీ వైపు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర నిఘా వర్గాలు అందించిన సమాచారంతో మధ్యప్రదేశ్ యాంటి టెర్ర రిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు శివార్లలోని జగద్గిరిగుట్టతోపాటు నగరంలోని దక్షిణ, పశ్చిమ మండల పరిధుల్లో దాడులు నిర్వ హించి ఐదుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో భోపాల్‌లో అక్కడి ఎటిఎస్ పోలీసులు దాడులు చేసి ఇదేసంస్థకు చెందిన మరో 11 మందిని అరెస్టు చేశారు. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ వారిలో మధ్య మండలంలోని ఓ రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్‌ఓడిగా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి కూలీలుగావున్న మహమ్మద్ అబ్బాస్, హమీద్‌లు వున్నారు. మరో ఉగ్రవాది సల్మాన్ కోసం గాలిస్తున్నారు. వీరంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. కొన్నేళ్ల క్రితం వీరంతా హైదరాబాద్‌కు వలసవచ్చి యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు వ్యూహాలు పనుతున్నారని తేలింది. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఉగ్రవాదులనుంచి ఎయిర్ పిస్టళ్లతోపాటు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి లభ్యమైంది. ≫2








ALSO AVAILABLE VIA SUBSCRIPTION. SCAN TO KNOW MORE.
www.marutisuzuki.com/subscribe

SWIFT SAVE UP TO ₹49 100*

SWIFT

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Visakhapatnam. Above offer is valid till 31st May 2023.



రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మంగళవారం కోల్‌కతాలో నివాళులర్పిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# కర్ణాటకలో నేడే పోలింగ్

ఒకే విడతలో బుధవారం పోలింగ్ జరుగుతుంది. గతంలో 113 స్థానాలు గెలిచిన పార్టీ అధికారంకోసం మరోసారి పట్టుబిగిస్తోంది. ఇప్పటికే ఎన్నికల పోలింగ్‌కుసంబంధించి అన్ని రకాల ఏర్పాట్లుపూర్తిచేసిన యంత్రాంగం ఐవిఎంలను పోలింగ్‌కేంద్రాలకు తరలించారు. బెంగళూరులోని ప్యాలెస్‌రోడ్డులోని పోలింగ్‌కేంద్రాల్లో ముఖ్య గుర్తింపు సైతం అమలుచేస్తున్నారు. మొత్తం 5.21 కోట్లమంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2.59కోట్లమంది మహిళా ఓటర్లు కాగా 2.62 కోట్లమంది పురుషులున్నారు. కర్ణాటకలో తొలిసారి 9.17 లక్షలమంది ఈసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,282 పోలింగ్‌స్టేషన్లను సిద్ధంచేసింది. వీటిలో 1320 కేంద్రాలను మహిళా అధికారులే నిర్వహిస్తారు. స్టేషన్‌కు సగటున 883 మందిప్రజలు ఓటువేయనున్నారు. కర్ణాటకలోని మొత్తం ఓటర్లలో 17శాతం లింగాయత్‌లు, 15శాతం మంది వొక్కలిగలు, 35శాతం ఓబిసిలు, 18శాతం ఎస్సీఎస్టీలు, 12.92శాతం ముస్లింలు, మూడుశాతం బ్రాహ్మణులు ఉన్నారు. ఈసారి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ముఖ గుర్తింపు విధానాన్ని అమలుచేస్తున్నారు. ఈ వ్యవస్థలో పోలింగ్‌స్టేషన్‌లోని ఓటర్లు ఇసి చునావానా మొబైల్ అప్లికేషన్ ఉపయోగించాలి. ఇందుకోసం ఓటర్లు తమ ఫోటో గుర్తింపు కార్డు,నంబరు, మొబైల్ నంబర్ నమోదుచేసి ఒటిపిని జనరేట్‌చేయాలి. ఒటిపివచ్చినతర్వాత ఓటర్లు యాప్‌ద్వారా సెల్ఫీని అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది. ఓటరు బూత్‌కు చేరినపుడు వెరిఫికేషన్‌కోసం వారి ముఖాన్ని ముఖగుర్తింపు టెక్నాలజీ ఉపయోగించి స్కానింగ్‌చేస్తారు. ఓటరు ఎపిక్‌లోని ఫోటో, ఇసి డేటాబేస్‌లోని ఫోటోతో మ్యాచ్ అయితే ఓటరు ఎలాంటి అదనపుపత్రాలు అందించకుండానే ఓటువేయవచ్చు. దీనివల్ల పోలింగ్ స్టేషన్లవద్ద వేచి ఉండే సమయం చాలావరకు తగ్గుతుంది. క్యూలో నిలుచోవాల్సిన అవసరం ఉండదు. ఫేక్ ఓటింగ్, ఇతర అవకతవకలను అరికట్టవచ్చని అంచనా. అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి 224 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దింపింది. ప్రతిపక్ష కాంగ్రెస్ 223 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దింపితే దేవెగౌడ స్థాపించిన జనతాదళ్ సెక్యులర్ పార్టీ 207గురిని బరిలోకి దింపింది. ఆమ్ ఆద్మీపార్టీ తరఫున 209 మందిపోటీప డుతున్నారు. బిఎస్‌పినుంచి 133మంది, సిపిఐఎంనుంచి ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిపిఐ నుంచి నలుగురు పోటీపడుతుండగా స్వతంత్రులు 918 మంది ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలను కలిపి మొత్తం 2613 మంది అభ్యర్థులుపోటీపడుతున్నారు. కర్ణాటకలో 224 సీట్లు ఉండగా మేజిక్ ఫిగర్ 113సీట్లు సాధించిన పార్టీ అధికారం చేపడుతుంది. ఎన్నికల్లోవిజయం కోసం అధికార బిజెపి చతురంగ బలాలను వినియోగించింది. ప్రధానిమోదీ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తంకర్ణాటకపైనే ఉంచారు. రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా రాహుల్ ప్రచారాన్ని హోరెత్తించింది. అస్వ స్థతతో ప్రచారానికి దూరంగా ఉన్న ఎఐసిసిమాజీ అధ్యక్షురాలు సోనియా సైతం ఈసారి రాహుల్ వెంట కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# అందరికి 'సంక్షేమం'

కాల్‌సెంటర్ ప్రతినిధి సంప్రదింపులోకి వస్తారు.ఆయనకు సమస్యను చెప్పగానే ఫిర్యాదు నమోదు చేసుకుని వైఎస్సార్(యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ) ఐడిని కేటాయిస్తారు.ఎప్పటికప్పుడు అర్జీ స్టేటస్ గురించి ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదికి అప్డేట్ అవుతుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం లాంఛనంగా కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు.ఈ సందర్భంగా తన కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు,ఉన్నతాధికారులు,ఆయా ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రమంత్రులు,శాసనసభ్యులు,క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులతో సీఎం జగన్ వర్చువల్‌గా మాట్లాడుతూ సమస్యలను గమనిస్తే చాలా వరకు మానవ తప్పిదాలే అందుకు కారణమన్నారు.ప్రభుత్వం సమస్యలపై వినతి వచ్చినప్పుడు స్పందిస్తే, న్యాయంగా ధర్మంగా ఉంటే ఎటువంటి సమస్యపైనా పరిష్కరించవచ్చన్నారు.ఈ పద్ధతిలో ప్రభుత్వం లేకపోతేన 90 నుంచి 95శాతం సమస్యలు వస్తాయన్నారు.పాదయాత్ర సందర్భంగా తాను అంశాలను గ్రహించానన్నారు.అందుకే ప్రభుత్వం ప్రజా సమస్యలదిశలోనే నిరంతరం పరిష్కరిస్తుందన్నారు..గత ప్రభుత్వ హయంలో జన్మభూమి కమిటీలు రెచ్చిపోయి వ్యవహరించాయి.పెన్షన్ దగ్గర నుంచి సంక్షేమ పథకాల విషయంలో అర్హత అరాచకత్వం జరిగేదన్నారు.ఒక పథకం ప్రయోజనం జరగాలంటే జన్మభూమి కమిటీ పెద్దమనుషులు లంచ్చ ఏ రాజకీయ పార్టీ అని ఆరా తీసేవారన్నారు.ఇళ్ళు,పెన్షన్ అన్నింటిలోనే అవినీతి,లంచగొండి తనం స్పష్టంగా కన్పించేవన్నారు.సంక్షేమ పథకాలను అరకొరగా ఇచ్చి,ఇంతకన్నా ఇవ్వలేమని తెలిపేవారన్నారు. నా సుదీర్ఘ పాదయాత్రలో ఇవన్నీ చూసామన్నారు.సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హత ఉన్న వాళ్ళు ఎంతమంది ఉంటే,అంతమందికి ఇవ్వడం,తమ పార్టీ, వేరే పార్టీని చూడకుండా ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.అదే విధంగా మాట రాకుండా అమలు చేస్తున్నామన్నారు.లంచాలు లేకుండా ఇవ్వడం, సంతృప్తి స్థాయిలో ఇవ్వడం, గ్రామ స్థాయిలో ఇవ్వగలిగితే, అన్ని పరిష్కారాలు దొరుకుతాయని పరిపాలనలో మార్పులు తెచ్చామన్నారు.తనకు ఓటు వేసిన వారికి,వేయని వారికి తాము సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.జగనన్న మంచి చేస్తున్నాడని వారు భావిస్తేనే వారే తనకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో ఇవ్వగలిగితే, అన్ని సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని పరిపాలనలో మార్పులు తీసుకుని వచ్చామన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. వ్యవస్థలో లంచాలు, వివక్షలేని గొప్ప మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్‌లు,ఫ్యామిలీ డాక్టర్,ఆస్పత్రుల్లో వైద్యసేవలు,పిల్లలు చదువుతున్న పాఠశాలలు ఇతరత్రా మనం ఎదుర్కొంటున్న సమస్యలు కనిపించింది ప్రజలు మరింత చేరువగా పరిపాలనను తీసుకుని వచ్చేలా ఈ నాలుగేళ్ళలో మన ప్రభుత్వ అడుగులు పడ్డాయన్నారు.అర్హత ఉన్న ప్రభుత్వ సేవలు అందకపోయినా, పథకాలు అందకపోయినా, ఆరోగ్యశ్రీ,పెన్షన్ కానుక, భూమి రికార్డులు ఇలా ఎలాంటి సేవ అయినా, మనం ప్రయత్నం చేసినప్పటికీ కూడా మనకు ఫలితాలు రాని పక్షంలో నేరుగా మీ జగన్‌కు,మీ అన్నకే,మీ తమ్ముడికు,మీ ఇంట్లో మీ బిడ్డ కే ఫోన్ కొట్టండన్నారు.1902కు ఫోన్ కొడితే,నేరుగా సీఎంఓ కే వస్తుందన్నారు.పరిష్కారం ఈ స్థాయిలో చూపించే గొప్ప ఆలోచనకు అడుగులు వేస్తున్నామన్నారు. మీరు ప్రయత్నం చేసినా పరిష్కారం కాని సమస్యలు నేరుగా తన దృష్టికే వస్తాయని సీఎం జగన్ తెలిపారు. కాల్ చేసాక మీకు వైఎస్సార్ రిఫరెన్స్ ఐడీ నెంబరు వస్తుందన్నారు.మీ ఫిర్యాదుకు అంత గౌరవం ఇస్తూ వైఎస్సార్ పేరు పెట్టామన్నారు. మీసమస్యను నా సమస్యగా భావించి,దాన్ని ఎక్కడికక్కడ ట్రాక్ చేస్తామన్నారు. నేరుగా సీఎంవోనే దీన్ని ట్రాక్ చేస్తుందన్నారు. ప్రతి అడుగులో కూడా ఎస్ఎంఎస్ ద్వారా, ఐవీఆర్ఎస్ ద్వారా మీ ఫిర్యాదు పరిష్కారంపై ఎప్పటికప్పుడు మెసేజ్‌లు, సందేశాలు వస్తాయన్నారు.లేని పక్షంలో నేరుగాను చూడవచ్చన్నారు.మండలాలు, జిల్లాలు, రాష్ట్ర సచివాలయాల్లో ,సీఎంవోలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు పెట్టామన్నారు.సీఎంవో, సీఎస్, డీజీపి ముగ్గురు కూడా సమీక్షలు చేసి,ఈ కార్యక్రమాన్ని మరింత బలీయంగా ముందుకు తీసుకుని వెళ్తారన్నారు. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లలో ప్రతి బోటా కూడా మీ సమస్య పరిష్కారాన్ని మానిటరింగ్ చేస్తారన్నారు.సమస్యకు పరిష్కారం వచ్చే విధంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు.సమస్య పరిష్కారం అయ్యాక, మీకు ఫోన్ చేసి,మీ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఇవన్నీ కూడా జరుగుతాయన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజలకు ఇంకా మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న తన దగ్గర నుంచి మొదలు పెడితే, అంతా ప్రజలకు సేవకులు అందించడానికి తాము ఉన్నామన్నారు. కేవలం అధికారాన్ని చెలాయించడానికి కాదన్నారు.సచివాలయంలోని అధికారి నుంచి వాలంటీర్ వరకూ కూడా ప్రజలకు సేవకులమేనన్నారు. ప్రజలముఖంలో చిరునవ్వులకోసమే తమ ప్రభుత్వం ఉందన్నారు.ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వమన్నారు. భాగస్వాములైన అధికారులందరిని కూడా కోరేది ఒక్కటేనన్నారు. అంతా కలిసి కట్టుగా ఒక్కటై ప్రతిముఖంలో చిరునవ్వులు చూడాలన్నారు.ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంచే విధంగా సహకరించాలని కోరారు.ప్రభుత్వానికి మరింత సమర్థతను పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు.జిల్లాలకు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమ పర్యవేక్షణ కోసం జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు.క్రమం తప్పకుండా జిల్లాలకు వస్తా రన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సమర్థవంతంగాఅమలయ్యే విధంగా చూస్తారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎంవో కార్యాలయ కీలకాధికారులు,ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి ఎలికోహెన్ మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

## వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి మంచి వేదిక 'జగనన్నకు చెబుదాం': మంత్రి బొత్స

విజయనగరం, మే9 (ప్రభాత వార్త) : ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు పరిష్కరించుకొనేందుకు జగనన్నకు చెబుదాం ఒక మంచి వేదిక అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రజలు తమ సమస్యలను 1902 నెంబరుకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ నెంబరుకు ఫోన్‌చేసి తెలియజేస్తే ఆ సమస్య నేరుగా సీఎం కార్యాలయానికి చేరుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక మెరుగైన వేదికను ఏర్పరిచే లక్ష్యంతోనే జగనన్నకు చెబుదాం తీసుకువచ్చామన్నారు. తాడేపల్లి నివాసం నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు ఆయా వ్యవస్థల బలోపేతంపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు స్పందనలో ఇచ్చే వినతులు ఏ కారణం వల్లయినా పరిష్కారం కాకపోతే అటువంటి వినతులను సీఎం కార్యాలయ స్థాయిలో వాటికి పరిష్కారం చూపేందుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ్యులు బడుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పి.సురేష్ బాబు, జిల్లా ప్రత్యేక అధికారి, పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.సి.ఎం.ఎస్. మాజీ ఛైర్మన్ కె.వి.సూర్యనారాయణ రాజు, ఏ.పి.టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రేగాన శ్రీనివాసరావు, డిఆర్ఓ ఎం.గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 775328
2nd Prize Rs.7000/- 04895
3rd Prize Rs.3500/-
11468 22537 27714 35422 38078
50308 58606 69870 79992 94841
4th Prize Rs.200/-
1025 1108 1365 3399 4546 6212 6851
7685 7921 9518
5th Prize Rs.100/-
0595 1241 2192 2703 3372 4063 4231
7644 8261 8792
6th Prize Rs.50/-
0156 1885 3393 4371 6334 7774 9509
0341 1938 3397 4441 6399 7856 9523
0358 1982 3471 4566 6442 7907 9616
0404 2010 3546 4653 6451 7987 9747
0562 2109 3702 5042 6486 8369 9783
0626 2298 3752 5301 6725 8637 9856
0758 2510 3756 5489 6745 8673 9859
0862 2643 3759 5638 6898 8864 9922
0959 2647 3810 5703 7006 8898 9971
1028 2772 3824 5842 7117 9118 9986
1318 2857 3949 6009 7409 9120
1323 2861 4058 6073 7434 9233
1574 3126 4068 6078 7561 9355
1776 3279 4170 6121 7725 9464
1858 3379 4238 6124 7753 9482

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 564531
2nd Prize Rs.7000/- 98529
3rd Prize Rs.3500/-
10812 13551 18300 24150 31861
79403 86739 87931 93236 96790
4th Prize Rs.200/-
1041 2034 3051 3760 3806 3889 6082
7277 9435 9863
5th Prize Rs.100/-
0761 1383 2312 2444 2651 3722 3924
6479 7022 7538
6th Prize Rs.50/-
0007 2354 3577 5463 6832 8284 9423
0204 2419 3907 5524 6834 8393 9485
0280 2533 3970 5531 7032 8526 9537
0311 2654 3999 5571 7108 8680 9580
0400 2678 4201 5645 7225 8919 9656
0424 2749 4255 5725 7272 8988 9811
0504 2782 4290 5806 7275 9090 9822
0628 2824 4310 6097 7397 9097 9864
0639 2855 4697 6218 7428 9113 9896
0715 3035 5188 6328 7513 9160 9900
1048 3046 5234 6331 7517 9245
1687 3047 5271 6342 7613 9252
1752 3072 5290 6366 7839 9275
2072 3120 5327 6489 8018 9317
2144 3423 5432 6744 8268 9332

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:09/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 667723
2nd Prize Rs.7000/- 27859
3rd Prize Rs.3500/-
08767 09945 24092 31120 47907
53592 58893 72554 79635 98207
4th Prize Rs.200/-
1254 3370 3432 5868 5948 6112 8949
9003 9057 9672
5th Prize Rs.100/-
0776 2143 3023 4289 4455 5625 8643
9696 9753 9882
6th Prize Rs.50/-
0023 1815 3639 4772 6279 7139 8751
0086 1884 3808 4865 6312 7165 8807
0154 2002 3810 4947 6609 7221 8814
0168 2135 3815 5037 6628 7438 8898
0194 2173 3831 5238 6653 7478 8932
0359 2198 3918 5489 6657 7547 9015
0396 2319 4060 5646 6689 7688 9086
0617 2525 4204 5653 6694 7716 9369
0659 2544 4547 5704 6697 7746 9924
0714 2574 4557 5934 6861 8189 9935
0984 2950 4641 5939 6865 8280
0995 3161 4650 6033 6928 8304
1280 3244 4692 6046 6952 8331
1368 3467 4720 6207 7068 8489
1417 3637 4734 6230 7088 8562

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 236845
2nd Prize Rs.7000/- 18804
3rd Prize Rs.3500/-
10975 24200 32916 36692 53697
55665 68540 70162 87025 93070
4th Prize Rs.200/-
2827 4723 5163 5603 5775 6662 7834
9013 9515 9816
5th Prize Rs.100/-
1360 1994 2007 2574 3214 5498 5611
6938 8720 9652
6th Prize Rs.50/-
0195 1682 3377 4977 6254 7343 9057
0210 1702 3575 5065 6545 7347 9149
0212 2206 3578 5157 6569 7742 9191
0337 2276 3619 5217 6633 8061 9247
0351 2329 3713 5222 6652 8301 9279
0482 2672 3914 5339 6714 8429 9291
0529 2677 3965 5343 6752 8501 9385
0593 2685 4171 5347 6788 8609 9455
0931 2778 4493 5627 6913 8626 9675
0951 2809 4539 5731 6953 8635 9873
1239 2832 4773 5767 6986 8659
1267 2885 4774 5838 7004 8667
1400 3138 4775 5920 7151 8858
1438 3310 4779 6013 7206 8870
1566 3315 4896 6021 7231 8941

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 326159
2nd Prize Rs.7000/- 01541
3rd Prize Rs.3500/-
04074 16752 19006 20650 47192
66574 68582 74376 88579 99610
4th Prize Rs.200/-
0010 0067 2366 2719 3028 4333 6659
7774 9147 9758
5th Prize Rs.100/-
1298 2878 5921 6377 7148 7223 7977
8292 8397 8740
6th Prize Rs.50/-
0218 1119 2090 3377 5634 7075 9267
0307 1285 2146 3485 5749 7108 9281
0337 1310 2277 3610 5780 7622 9286
0388 1505 2329 4248 5781 7905 9352
0454 1543 2341 4429 5852 7908 9544
0490 1593 2462 4512 5895 7937 9652
0591 1614 2556 4603 5968 8014 9683
0645 1702 2625 4682 6072 8394 9774
0870 1712 2700 5024 6138 8439 9841
0875 1720 2966 5041 6242 8611 9891
0880 1807 3034 5049 6479 8728
0941 1827 3037 5121 6547 9058
0946 1841 3056 5183 6822 9115
1105 1857 3244 5316 6837 9122
1106 1905 3271 5435 6868 9139

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 728296
2nd Prize Rs.7000/- 63310
3rd Prize Rs.3500/-
20392 20596 27594 29690 35169
39001 63041 64617 87421 87594
4th Prize Rs.200/-
1434 2891 3155 4878 6228 7956 8159
8640 8879 9110
5th Prize Rs.100/-
2050 2312 2606 2839 4490 4804 6229
6485 7098 8770
6th Prize Rs.50/-
0170 1264 3419 4448 6270 7729 8638
0249 1346 3570 4459 6278 7775 8796
0293 1377 3636 4876 6283 7781 8974
0300 1508 3694 4993 6336 7791 8990
0528 1534 3725 5115 6443 7841 9237
0551 1587 3749 5156 6615 7843 9302
0557 1837 3750 5232 6756 7914 9347
0635 1961 3812 5265 6831 7954 9384
0640 2377 3887 5411 6856 8002 9953
0682 2585 3935 5685 6882 8066 9994
0687 3095 3961 5827 6962 8132
0763 3114 3982 5874 6991 8377
0933 3154 4190 5982 7381 8429
1013 3181 4192 6226 7503 8602
1134 3189 4226 6258 7610 8615

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 717641
2nd Prize Rs.7000/- 19719
3rd Prize Rs.3500/-
06283 16480 18505 22105 23184
35341 38779 42880 61337 72562
4th Prize Rs.200/-
0146 1004 4365 5123 5508 7916 8739
8843 9310 9609
5th Prize Rs.100/-
0140 0386 1271 2107 4142 4704 6026
6045 9302 9626
6th Prize Rs.50/-
0010 2275 3203 4588 5768 7325 8990
0092 2341 3233 4666 5806 7675 9021
0241 2375 3291 4876 5919 7708 9177
0245 2380 3794 4887 5975 7711 9207
0261 2397 3864 4984 6040 7739 9239
0272 2517 3893 5216 6050 8008 9327
0832 2559 3958 5254 6159 8039 9333
1248 2606 4005 5328 6287 8193 9853
1371 2773 4149 5436 6312 8234 9854
1609 2823 4154 5451 6313 8368 9928
1798 2843 4252 5519 6548 8409
1804 2894 4374 5628 6749 8520
1829 2899 4418 5649 7001 8629
2055 3006 4532 5739 7124 8633
2242 3069 4578 5743 7280 8791

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 551252
2nd Prize Rs.7000/- 25146
3rd Prize Rs.3500/-
02297 28350 31435 41420 56339
61571 65609 66507 68162 89374
4th Prize Rs.200/-
1847 1978 2367 2553 2793 5455 6797
7991 8627 9783
5th Prize Rs.100/-
4986 5074 5355 7100 7106 7410 8160
8187 8371 9672
6th Prize Rs.50/-
0154 1399 1958 3413 5875 7013 8242
0312 1449 1987 3593 5893 7134 8323
0322 1570 2334 3595 5894 7142 8369
0358 1607 2397 3688 5913 7181 8708
0378 1619 2432 3690 6028 7251 8753
0396 1628 2491 3742 6121 7330 8808
0421 1639 2671 3745 6413 7387 8813
0481 1642 2744 3908 6519 7611 8893
0611 1692 2877 3914 6631 7716 8915
0795 1725 3002 3934 6746 7800 9174
0868 1760 3007 4148 6750 7826
0883 1875 3069 4372 6755 7918
0922 1894 3143 4481 6822 8041
0973 1907 3321 4501 6959 8153
1085 1925 3338 5287 7009 8237

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 936136
2nd Prize Rs.7000/- 27939
3rd Prize Rs.3500/-
03416 06288 40132 49611 49833
56007 57736 70587 80332 80356
4th Prize Rs.200/-
0384 2101 2516 2915 3381 3452 3653
7844 8076 9041
5th Prize Rs.100/-
2032 2611 3187 3309 6197 6818 7027
7065 8275 9742
6th Prize Rs.50/-
0067 1260 2735 4009 5970 7720 9192
0165 1404 2835 4059 6031 7810 9371
0273 1433 2913 4171 6126 7857 9474
0289 1569 2996 4174 6330 8028 9509
0304 1636 3050 4175 6367 8304 9589
0439 1914 3130 4203 6744 8329 9595
0483 1928 3176 4784 6846 8521 9613
0489 1972 3429 4851 6868 8562 9642
0560 2202 3538 4879 6874 8596 9786
0629 2213 3610 5180 6961 8698 9860
0650 2324 3727 5238 6979 8733
0743 2363 3749 5275 7006 8807
0764 2381 3756 5330 7194 8867
0920 2419 3978 5558 7248 8884
1203 2671 3996 5728 7667 9005

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 734400
2nd Prize Rs.7000/- 56311
3rd Prize Rs.3500/-
20624 21851 36918 50300 51403
53926 63880 84832 85994 91485
4th Prize Rs.200/-
3212 3596 3710 3816 3924 4020 5848
6315 6692 7488
5th Prize Rs.100/-
1462 2221 4182 4570 4916 6508 6613
7860 7882 9990
6th Prize Rs.50/-
0095 1591 2726 4297 5677 7182 8985
0293 1745 2802 4343 5711 7403 8993
0360 1809 3094 4378 5728 7423 9007
0630 1886 3199 4424 5858 7527 9116
0707 1944 3208 4564 5974 7682 9491
0926 1968 3275 4749 5993 7750 9613
1006 2072 3323 4831 6051 7875 9629
1171 2104 3446 4876 6062 7922 9739
1241 2355 3478 5034 6151 7997 9754
1249 2387 3493 5236 6372 8227 9899
1369 2439 3547 5288 6420 8228
1401 2533 3644 5375 6681 8315
1450 2563 3748 5392 6810 8665
1461 2686 3758 5515 6813 8788
1472 2713 3888 5530 7168 8809

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 735920
2nd Prize Rs.7000/- 57515
3rd Prize Rs.3500/-
13534 24328 35487 46940 57236
68104 68635 81346 81844 92709
4th Prize Rs.200/-
1236 1348 3119 3415 5405 6273 8049
8738 8963 9575
5th Prize Rs.100/-
0495 1138 1689 4098 5186 6176 7980
8043 8754 9898
6th Prize Rs.50/-
0046 1901 3009 4573 6066 7350 9269
0150 2091 3136 4609 6073 7487 9311
0187 2161 3158 4685 6279 7543 9314
0239 2168 3159 4807 6292 7591 9349
0344 2247 3291 4860 6444 7675 9493
0432 2301 3853 5022 6687 7710 9608
0863 2407 3901 5255 6708 7948 9651
1080 2489 3947 5480 6715 8380 9667
1219 2507 3955 5526 6843 8422 9953
1390 2521 3972 5543 6855 8717 9994
1599 2601 4017 5578 7067 8768
1653 2619 4196 5681 7103 8844
1657 2687 4224 5830 7124 9118
1740 2723 4456 5871 7150 9165
1827 2999 4515 5888 7276 9240

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 523912
2nd Prize Rs.7000/- 34980
3rd Prize Rs.3500/-
12801 23145 34671 45844 56569
67223 78672 89462 91544 91703
4th Prize Rs.200/-
1303 1991 2093 2757 4736 5905 8068
8384 8442 8620
5th Prize Rs.100/-
0511 2958 4303 4471 4749 4901 4939
5722 7940 8477
6th Prize Rs.50/-
0137 1541 3094 4485 6453 7903 9052
0266 1643 3173 4729 6571 7989 9131
0307 1905 3437 4984 6671 8003 9181
0404 1913 3553 5115 6857 8118 9314
0474 2160 3590 5153 6975 8123 9481
0643 2179 3718 5281 7021 8293 9572
0681 2239 3763 5408 7174 8443 9611
0936 2271 3855 5565 7314 8447 9703
0956 2491 3894 5698 7392 8470 9763
0964 2734 3958 5805 7467 8594 9977
1228 2775 3978 5812 7615 8769
1254 2789 4051 6017 7657 8784
1266 2848 4261 6164 7678 8813
1331 2870 4289 6262 7712 8856
1427 3093 4461 6402 7726 8899

# 'ఉగ్ర' కలకలం!

వీరిని మధ్యప్రదేశ్ ఎటిఎస్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఈ ఘటనపై తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి ప్రకటన విడుదల చేయక పోవడం గమనార్హం.

హైదరాబాద్ కేంద్రంగా మరోసారి ఉగ్రవాదుల కుట్ర భగ్నమయ్యింది. ప్రపంచ దేశాలను కొంతకాలం క్రితం వరకు వణికించిన ఐసిస్ తరహాలో ఉగ్రవాదాన్ని పెంచి పో షించేందుకుగానూ మధ్య ఆసియా, తూర్పు ఆసియాలోని పలు దేశాల్లో బలంగా వున్న హెచ్‌యుటి భారత్‌లో వేళ్లూనుకునేందుకు ప్రయత్నాలు చేయడంపై పక్కా సమాచారం అందుకున్న కేంద్ర నిఘా వర్గాలు దీనిపై మధ్యప్రదేశ్, తెలంగాణ పోలీసులను అప్రమత్తం చేశాయి. 2010లో ఢిల్లీలోని బాట్లా హౌస్ వద్ద ఇజ్రాయిల్ రాయబా రులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఆ దేశానికి చెందిన వారు గుమికూడిన చోట్ల ఇదే హెచ్‌యుటి ఉగ్రవాదులు పేలుడుకు పాల్పడడం సంచలనం రేపింది. ఈ ఘ టనలో పలువురు గాయపడడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అంతకు ముందు ముంబాయి లోని తాజ్‌మహల్ హోటల్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్ఐ ఉ గ్రవాదులు దాడులు చేసిన సమయంలోనూ ఇజ్రాయిల్ దేశస్థులను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. ముంబాయి దాడుల్లో మరణించిన వారిలో ఇజ్రాయిల్ దేశానికి చెందిన వారు కూడా వున్నారు. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి కొంత కాలంగా భారత్‌లో బలపడేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఐసిస్ తరహాలో తాము బలపడాలని హెచ్‌యుటి లక్ష్యం. ఈ క్రమంలోనే పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఈ సంస్థకు పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు వున్నారు. అయితే భారత్ లో ఈ సంస్థ ఆటలు సాగడం లేదు. 2010లో ఢిల్లీలో ఇజ్రాయిల్ దేశస్థులను టార్గెట్ చేయడంలో కొంతమేర సఫలమైనా ఆ తరువాత హెచ్‌యుటి కదలికలపై కేంద్రం నిఘా వుంచ డంతో పలుచోట్ల పలువురు అరెస్టయ్యారు. ఈ సంస్థకు చెందిన కొందరు ఉగ్రవాదులు భోపాల్‌తో పాటు హైదరాబాద్‌లో మకాం వేసినట్లు, వీరంతా ఆయా ప్రాంతాల లోని యువతను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు చేయసాగారు. ఇందులో భాగంగా మహమ్మద్ సలీం అనే వైద్యుడు నగరంలోని ఓ ప్రముఖ వైద్య కళాశాల లో కీలక విభాగానికి హెచ్ఓడిగా వున్నాడు. ఇతగాడు ఆ కాలేజిలో అనేక మంది యువకులను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నించినట్లుగా సమాచారం. ఇదే సమ యంలో పాతబస్తీలో డెంటిస్టుగా వున్న షేక్ జునైద్, జగద్గిరిగుట్టలో వుంటున్న అబ్దుల్ రహమాన్ (ఇతను ఓ బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), నగరంలోని పలుచోట్ల రోజువారి కూలీలుగా పనిచేస్తున్న అబ్బాస్, హమీద్‌లు కూడా హెచ్‌యుటిలో కీలకంగా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కాగా ఈ సమా చారం ఆధారంగా మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని పటుచోట్ల సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ ఐదుగురిని అరెస్టు చేశారు. వీరితో పాటు వున్న సల్మాన్ అనే వ్యక్తి పారిపోగా అతని కోసం గాలించసాగారు. కాగా పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల వద్ద ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జీహది సాహిత్యం, కొంత పేలుడు సామాగ్రి, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. వీరిని వెంటనే విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఇదే సమ యంలో వీరి అనుచరులు 11 మందిని భోపాల్‌లో అక్కడి పోలీసులు అరెస్టు చేశారు.

**దేశంలో అల్లర్లు సృష్టించేందుకు హెచ్‌యుటి కుట్ర: ఎంపి హోం మంత్రి మిశ్రా వెల్లడి:** ఇదిలా వుండగా మధ్యప్రదేశ్‌తో పాటు తెలంగాణలో తమ రాష్ట్ర పోలీసులు హెచ్‌యుటి ఉగ్రవాదుల కోసం దాడులు నిర్వహించారని, ఈ సందర్భంగా 16 మంది ఉగ్రవాదులు పట్టుబడ్డారని మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తం మిశ్రా మంగళవారం సాయంత్రం భోపాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. పట్టుబడ్డ ఉగ్రవాదు ల్లో 11 మంది భోపాల్‌లో, ఐదుగురు తెలంగాణలో దొరికారని ఆయన తెలిపారు. వీరంతా హెచ్‌యుటికి చెందిన ఉగ్రవాదులని ఆయన తెలిపారు. దేశంలో అల్లర్లు సృష్టిం చేందుకు, షరియా చట్టాన్ని అమలు చేసేందుకు ఈ సంస్థ ప్రయత్నిస్తోందని ఆయన తెలిపారు. కేంద్రనిఘా వర్గాలు అందించిన సమాచారం మేరకు తాము ఈ దాడు లు నిర్వహించి, 16 మంది ఉగ్రవాదులను పట్టుకున్నామని, వీరిని విచారిస్తున్నామని, వీరి కుట్రలను చేధిస్తామని మిశ్రా వెల్లడించారు. హెచ్‌యుటి ఆటలు సాగనివ్వబోమని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

10-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
పంచమి మ.03-15; పూర్వాషాఢ సా.05-48
వర్జ్యం రా.01-17 ల 02-46
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# 12వ తరగతిలో 600కు 600 సాధించిన
# నందినిని అభినందించిన స్టాలిన్
## ఉన్నత చదువులకు సాయం చేస్తానని హామీ

**చెన్నై, మే 9:** తమిళనాడు ప్లస్ టు ఫలితాల్లో 600కు 600 మార్కులు సాధించిన విద్యార్థిని ఎస్.నందినిని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అభినందించారు. 12వ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో టాపర్‌గా నిలిచిన నందినికి ఉన్నత చదువులకు అవసరమైన సాయం చేస్తామని స్టాలిన్ హామీ ఇచ్చారు. ప్లస్ టులో ఆరు సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కుల చొప్పున సాధించిన నందిని మంగళవారం ఉదయం తన కుటుంబసభ్యులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యాశాఖ అధికారులతో కలిసి సిఎం స్టాలిన్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన స్టాలిన్..నందినిని చూసి గర్వపడుతున్నానన్నారు. తదుపరి చదువులకు ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించాలని స్టాలిన్ సూచించారు.

దిండిగల్లు జిల్లాకు చెందిన నందిని తండ్రి కార్పెంటర్‌గా పనిచేస్తున్నారు. అన్నామలైయార్‌మిల్స్ బాలికల హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదివిన నందిని..తమిళ్, ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, అకౌంటెన్సీ, కంప్యూటర్ అప్లికేషన్ సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించింది. ఈ క్రమంలో ఆమెకు ఫోన్ చేసి అభినందించిన స్టాలిన్ ఆహ్వానించగా.. వారు సిఎం కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా నందినికి స్టాలిన్ బహుమతులు అందించారు.

చదువు ఎవరూ దొంగతనం చేయలేని ఆస్తి అని పలు సందర్భాల్లో తాను చెప్పిన విషయాన్ని స్టాలిన్ గుర్తు చేశారు. విద్యనే ఆస్తిగా భావించి చదివానని ఆ బాలిక ఓ ఇంటర్వ్యూలో చెప్పడం చూసి గర్వపడుతున్నానన్నారు. టాపర్‌గా నిలిచిన నందినిని అభినందించిన వీడియోను స్టాలిన్ తన ట్విట్టర్‌లో షేర్ చేశారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నందినిలాంటివారు తమిళనాడు గౌరవ చిహ్నాలని స్టాలిన్ అభివర్ణించారు. స్టాలిన్‌తో సమావేశం అనంతరం నందిని విలేకర్లతో మాట్లాడారు. స్టాలిన్‌తో సమావేశం కావడం, ఆయన నుంచి గిఫ్టులు అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని నందిని అన్నారు. తాను సాధించిన విజయం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకే అంకితమన్నారు. తాను ఆడిటర్ కావాలనుకుంటున్నట్లు నందిని తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**తుల:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. పాత రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**ధనుస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**కుంభం:** కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** సామాన్య ధన లాభం. దేశ సంచారం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కారంపాడి చల్లి రైల్వేకాలనీలో చైన్ స్నాచింగ్

### తోపులాటలో బాధితురాలికి గాయాలు

### రైల్వే కాలనీలలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు



**గుంతకల్లు రైల్వే, మే 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ప్రధాన కేంద్రంలో, స్థానిక రైల్వే శాంతి నగర్ కాలనీలోని నెంబర్ 558/బిలో నివాసం ఉంటున్న, రైల్వే విద్యుత్ నిర్వహణ విభాగంలోని ట్రైన్ లైటింగ్ డిపోలో టెక్నీషియన్-1గా పనిచేస్తున్న రాజేంద్ర కుమార్ భార్య బిజిత మంగళవారం ఉదయం 6గంటల ప్రాంతంలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న సమయంలో అటుగా వచ్చిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకడు బిజిత కళ్లల్లో కారంపొడి చల్లడంతో ఊహించని పరిణామంతో భయభ్రాంతులకు గురైన ఆమె, తేరుకునేలోపే మరో వ్యక్తి ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కుని పారిపోయాడు అని బాధితురాలు బిజిత తెలిపారు. ఈ సంఘటనలో జరిగిన తోపులాటలో బాధితురాలికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు బిజితను స్థానిక రైల్వే ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు బిజిత స్థానిక వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది..

### మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన వైఎస్సార్సీపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం సంక్లిష్ట పరిస్థితుల్లో సైతం రైతులకు అండగా ఉంటుందన్నారు. తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఏ నాడు తన ప్రభుత్వ కాలంలో రైతుల సంక్షేమం గురించి ఆలోచించని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారన్నారు. రైతులపై బూటకపు ప్రేమ చూపిస్తున్నారు. సీఎం జగన్ అకాల వర్షాలకు పంట నష్టపోయిన మాగాణి, మిర్చి, పత్తి, మొక్క జొన్న తదితర పంటలను రైతు కోవాలని ఆదేశాలు జారీచేసారన్నారు. వారికి ఈ నెలలోనే పంట నష్ట పరిహారంతో సహా, తడిసిన పంటల ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు.ప్రకృతి విపత్తులు సంభవించిన సందర్భాల్లో సీఎం జగన్ రైతులకు అండగా ఉంటున్నారన్నారు. ఏ సీజన్కు ఆ సీజన్లో పంటనష్ట పరిహారం అందిస్తున్నారన్నారు. అకాల వానల నేపథ్యంలో రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు.వేగవంతంగా పంట నష్టంపై అంచనా జరుగుతున్నదన్నారు. నష్టపోయిన ఏ ఒక్కరైతును ప్రభుత్వం విడిచి పెట్టదన్నారు. ప్రజల్లో గుర్తింపు కోసం చంద్రబాబు రైతు యాత్ర అంటూ తయారవుతున్నారు.ఆయన గ్రామాలు రైతులనమ్మరన్నారు.అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆలోచన నన్నారు. ఈ విషయంలో సీఎంజగన్ స్థిర చిత్తంతో ఉన్నారన్నారు.అమరావతిలో రైతుల విషయంలో కోర్టు తీర్పునుఅనుసరించి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏపీ విద్యార్థులందరిని మణిపూర్ నుంచి రాష్ట్రానికి తీసుకు వచ్చి,వారి స్వస్థలాలకు చేర్చామన్నారు. తాజా విద్యా సంవత్సరంలో పాఠశాలలు తెరిచే నాటికే పాఠ్యపుస్తకాలను జగనన్న విద్యాకానుకతోపాటు అందిస్తోందన్నారు.



మహాయజ్ఞంకు సీఎంజగన్ను ఆహ్వానిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ

## సీఎంకు 'మహాయజ్ఞం' ఆహ్వానం

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఏపీ ప్రభుత్వం- దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలకసంస్థ క్రీడా మైదానంలో 'అష్టోత్తర (108)శతకుండాత్మక చండీ. రుద్ర, రాజశ్యామల,సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం' నిర్వహిస్తారు.ఈ నెల 12 నుంచి17వరకు ఈ మహాయజ్ఞం జరుగుతుంది.ఈ యజ్ఞానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి(దేవాదాయ ధర్మాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ,దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ,వేదపండితులు సీఎం జగన్ను ఆయన కార్యాలయంలో స్వయంగా ఆహ్వానించారు.వేదపండితులు సీఎం జగన్కు వేదాశ్వీస్సులు అందజేసారు. ప్రజలు, ప్రభుత్వ సంక్షేమాన్ని కోరుతూ ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం జగన్ వద్ద ప్రస్తావించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తుందన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ప్రారంభ క్రతువుకు సీఎంజగన్ సతీసమేతంగా హాజరు కావాలని కోరారు.ఈ యాగానికి హాజరవుతామని సీఎం జగన్ తెలిపారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, శ్రీశైల దేవస్థానం ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి సీఎం జగన్ను కలుసుకున్నారు.శ్రీశైలంలో ఈ నెల 25 నుంచి 31 వరకు జరిగే మహారుద్ర శత చండీ వేదస్వాహాకార పూర్వక కుంభాబిషేక మహోత్సవం జరుగుతుంది,ఈ కార్యక్రమానికి వారు సీఎం జగన్ను స్వయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీశైలం నుంచి వచ్చిన వేదపండితులు సీఎంకు శాస్త్రోకంగా తీర్థప్రసాదాలను అందించారు.

# మంచుకొండల్లో ఏడుకొండలస్వామి ఆలయం

### జూన్ 8న జమ్మూలో ఆలయ మహాసంప్రోక్షణ





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దేశవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు వారివారి ప్రాంతాల్లో అనుకున్నరోజు కొలిచే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయాలను నిర్మిస్తోంది. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రప్రభుత్వాల సహకారంతో అనేకచోట్ల శ్రీవారి ఆలయాల నిర్మాణాలనుచేపడుతోంది. ఇప్పటికే మంచుకొండల్లోని జమ్మూలోని మజీన్గ్రామంలో ఆ ప్రభుత్వం కేటాయించిన 62 ఎకరాల స్థలంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన స్వామివారి ఆలయం పనులు పూర్తికావడంతో ఆలయ మహాసంప్రోక్షణ వైదిక కార్యక్రమం చేపట్టేందుకు ముహూర్తం ఖరారు చేసింది. జూన్ 8వతేదీ గురువారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు మహాసంప్రోక్షణ,12గంటలకు భక్తులకు ఉచిత దర్శనం ప్రారంభంకానుంది. ఇప్పటికే జమ్మూలోని ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయానికి వేలాది సంఖ్యలో తరలివెళ్ళే భక్తులు జమ్మూ-కాట్రా మార్గంలో ఈ ఆలయం ఉండటంతో, భక్తులు దేవదేవుని దర్శనం చేసుకుని ఆశీస్సులు కూడా అందుకోవచ్చని అన్నారు. ఈ ఆలయం నగరానికి దూరంగా ఉండటంతో 24గంటల పాటు శాశ్వత భద్రతా వ్యవస్థ ఏర్పాటుకు జమ్మూ ప్రభుత్వాన్ని టిటిడి కోరింది.

హిందూ ధర్మప్రచారంలో భాగంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో ఆలయాలను టిటిడి నిర్మిస్తోంది. ఇటీవల తమిళనాడు రాష్ట్రం చెన్నైనగరం, విశాఖపట్నం రుషికొండ, భువనేశ్వర్ ,అమరావతి తదితర ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం పూర్తిచేసి ఆయా ప్రాంతాల భక్తులకు మరింత చేరువచేశారు. త్వరలో మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నవీముంబైలో గోవిందుని ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన పనులు మొదలుపెట్టనున్నారు. అలాగే రాయపూర్, అహమ్మదాబాద్లలో ఏడుకొండల వాని ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. దేశవిదేశాల నుంచి ప్రతిరోజూ కలియుగవైకుంఠం తిరుమలకు లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తున్నారు. ఆ దేవుని దర్శనానికి గంటలగంటల తరబడి నిరీక్షించి ప్రశాంత దర్శనం చేసుకుని తిరుగుముఖం పడుతున్నారు. ఇలా అనుకున్నదే తడవుగా తమకు ఇష్టమైనరోజు తిరుమలకు చేరుకోలేని భక్తులకు ఆయా ప్రాంతాల్లోనే ఆలయాలను నిర్మించి స్వామివారి దర్శనభాగ్యం, సేవలను అందుబాటులోకి తీసుకువస్తోంది. తాజాగా జమ్మూలో 30కోట్ల రూపాయలతో శ్రీవారి ఆలయం, ఉప ఆలయాలు,పోటు ఇతర సదుపాయాలు కల్పించారు.

**జూన్ 3నుంచి 8వరకు ప్రత్యేక కార్యక్రమాలు**

జమ్మూలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జూన్ 3వతేదీ నుంచి 8వరకు విగ్రహ ప్రతిష్ట,మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించను న్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఆలయంలో జరగనున్న మహాసంప్రోక్షణ కార్యక్రమానికి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, ఆలయంలో మరింత సదుపాయాలు కల్పనపై మంగళవారం జమ్మూలోని టిటిడి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఢిల్లీ ఆలయం స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, జమ్మూఎస్పి రాహుల్, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్ఇలు సత్యనారయణ, వెంకటేశ్వర్లు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఛైర్మన్ పరిశీలించారు. త్వరలోనే జమ్మూవాసులకు, భక్తులకు యాత్రికులకు వెంకన్న ఆలయం సందర్శన భాగ్యం కలగనుందన్నారు. జూన్ 8న మహాసం ప్రోక్షణ నిర్వహిస్తామన్నారు.



## పూర్తిస్థాయిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు

### బర్డ్ ఆస్పత్రి అభివృద్ధిపై జెఇఒ సదాభార్గవి

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా పలు రకాలుగా బాధపడుతున్న వికలాంగులు, మోకీళ్ళనొప్పులు రోగులకు మెరుగైన వైద్యసేవలందించే దిశగా బర్డ్ ఆస్పత్రిలో సదుపాయాలు కల్పిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. తిరుపతిలోని బర్డ్ఆస్పత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం ఆస్పత్రిలో జెఇఒ సదాభార్గవి, బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, ఇన్ఛార్జిడిఎఫ్ఒ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్,ఇఇలు కృష్ణారెడ్డి, మనోహరం, ఎలక్ట్రికల్ డిఇ సరస్వతి, ఆర్ఎంఒ డాక్టర్ కిశోర్,డాక్టర్ వేణుగోపాల్తో కలసి సమీక్షించారు. ఆస్పత్రిలో సీటింగ్ ఏర్పాట్లు, ఫలహారశాల, ఆర్వోప్లాంట్, అగ్నిమాపక పరికరాలు, రోగుల సహాయకులకు అన్నప్రసాద పంపిణీ ప్రాంతం పనులను పూర్తిచేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఆస్పత్రికి భద్రతను పెంచాలని ఆదేశించారు.



## తిరుపతి గంగమ్మ మహిమాన్విత తల్లి

### గణపతి సచ్చిదానందస్వామి

**తిరుపతి,మే 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి చెల్లెలని, ఆమె తిరుపతిలో తాతయ్యగుంట గంగమ్మగా వెలసి మహిమగల తల్లిగా ప్రజలను కాపాడుతోందని మైసూరు దత్తపీఠం పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి తెలిపారు. ఇటీవల గంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకం పూర్తిచేసుకుని వారంరోజుల గంగజాతరకు సిద్ధమైంది. గంగమ్మజాతరలో భాగంగా మంగళవారం ఆలయ ఆవరణలోని విశ్వరూపస్థూపానికి విశేష అభిషేకం నిర్వహించారు.అనంతరం గణపతిసచ్చిదానంద స్వామి శిష్యులతో కలసి అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. స్వామివారికి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్రెడ్డి, ఆలయ ఛైర్మన్ గోపీ యాదవ్, ఇఒ మునికృష్ణ ,అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న గణపతిసచ్చిదానందస్వామి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర హారతులిచ్చారు. గంగమ్మ మహామహిమాన్వితమైన తల్లిఅని, ఆలయ పునరుద్దరణ, మహాకుంభాభిషేకంతో తిరుపతినగరం మరింత అభివృద్ధి చెందుతుందని, నగర ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు.



## ఏడుకొండల్లో పదవరోజు 'సుందరతిరుమల శుద్ధ తిరుమల'

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమంలో మంగళవారం పదవరోజు పలువురు టిటిడి అధికారులు, ఉద్యోగులు పాల్గొని కొండపై రోడ్లను, పరిసరాలను శుభ్రం చేశారు. పారిశుధ్య కార్మికులు విధులను బహిష్కరించిన విపత్కర సమయంలో ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అభినందనీయమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. హోదాతో సంబంధం లేకుండా అందరూ స్వచ్ఛందంగా క్రమశిక్షణతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని కొనియాడారు. ఉద్యోగులకు తోడుగా శ్రీవారి సేవకులు ముందుకు వచ్చి పారిశుధ్యసేవలందిస్తున్నారని చెప్పారు. నెలరోజులపాటు ఇలా చేయడం వల్ల ఇతర ఆధ్యాత్మిక సంస్థలకు స్పూర్తిగా నిలుస్తామన్నారు. ఇప్పటివరకు పదిరోజుల్లో 5వేలమంది ఉద్యోగులు, 2వేలమంది శ్రీవారిసేవకులు పారిశుధ్య విధుల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు.

# శివయ్య సేవలో సంకటహార చతుర్దశి హోమాలు



అంజంజి వినాయకు ఆలయం వద్ద సంకట హార చతుర్ధశి పూజలు పాల్గొన్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,మే 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్త రుగా ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఛైర్మెన్గా బాధ్యతలు చేపట్టిన తరువాతో అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపధ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠి స్తుండగా హోమాలు నిర్వహించారు.ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు. పూజలను శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లను సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.

## జూ పార్కులో తెల్లపులి మృతి

**ఆరిలోవ (విశాఖపట్నం), మే 9, ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో సోమవారం కుమారి అనే తెల్లపులి (19)గత కొంత కాలంగా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంతో బాధపడుతూ మృతి చెందినట్టు జూ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 2004లో జన్మించిన ఈ పులి 2007లో హైదరాబాద్లోని నెహ్రూ జంతు ప్రదర్శనశాల నుండి వైజాగ్ జూ పార్కుకు తీసుకువచ్చారు. 16 సంవత్సరాల జీవిత కాలంలో మొత్తం 9 తెల్ల పులిపిల్లలకు జన్మనిచ్చింది.

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు: భక్తులతో కిట కిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,మే 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలోవెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.



షణ్ముఖ స్వామికి ప్రత్యేక అలంకారాలు

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

## తాతయ్యగుంట గంగమ్మజాతరకు శాస్త్రోక్తంగా వడిబాలు

### నేటి నుంచి వేషాలు



**తిరుపతి,మే9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిపుణ్యక్షేత్రంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మఆలయంలో వారంరోజులపాటు జరిగే గంగజాతరకు తొలిఘట్టంగా మంగళవారం ఉదయం ఆలయంలోని విశ్వరూపస్థూపానికి విశేషఅభిషేకం జరిగింది. జాతర ప్రారంభానికి సూచకంగా అమ్మవారి ప్రతిరూపమైన విశ్వరూపస్థూపానికి పవిత్రజలం, పసుపునీళ్ళు, పాలు,కుంకుమ,కొబ్బరినీళ్ళతో వేదమంత్రోచ్చరణలతో ఆలయ అర్చకులు విశేష అభిషేకం చేశారు. అనంతరం స్థూపాన్ని పసుపు, కుంకుమతో అలంకరించి పూలమాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి కర్పూర హారతులిచ్చారు. ఈ సందర్భంగా గంగజాతర విజయవంతంగా, ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని అమ్మవారిని ప్రార్థిస్తూ విశ్వరూపస్థూపానికి వడిబాలు కట్టారు. భక్తులకు అభిషేకజలం సంప్రోక్షణ చేశారు. గంగమ్మజాతరలో భాగంగా మంగళవారం రాత్రి పుట్టింటి తిరుపతి రూరల్ అవిలాల నుంచి సారె తీసుకువచ్చి చాటింపు వేశారు. బుధవారం ఉదయం నుంచి వారం రోజులపాటు చిన్నపిల్లలు, పెద్దలు, భక్తులు తమకు తోచిన విధంగా వేషధారణలతో అమ్మవారి కృపకు పాత్రులవుతారు.

# ఇయర్ బడ్స్ కోసం స్నేహితుడిని తుదముట్టించిన నిందితులు

### గంజాయితో కేసును ముడి పెట్టద్దన్న వైనం

### సామాజిక మాధ్యమాల ద్వారా వాస్తవాలను మాత్రమే ప్రచారం చేయాలని వినతి

### ఆధారాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జాషువా,ఎన్టీఆర్ జిల్లా సిపి క్రాంతి రాణా టాటాలు

**విజయవాడ క్రైం, మే 9,ప్రభాత వార్త:** పెనమలూరు మండలం, ఎనికేపాడు వద్ద జరిగిన హత్యలో మిస్టరీని పోలీసులు ఛేధించారు. మంగళవారం కృష్ణా జిల్లా ఎస్పి జాషువా, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటాలు సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెన మలూరు పోలీస్స్టేషన్ పరిధిలోని ఎనికేపాడు, విజయసాయి ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న ఖాళీ మైదానంలో జరిగిన హత్య కేవలం ఖరీదైన ఇయర్బడ్స్ కోసం స్నేహితుల మధ్య జరిగిన స్వల్ప వివాదం కారణమేనని పేర్కొన్నారు. ఈ కేసులో హతుడు చెన్నూరి అజయ్ సాయి కేసులోని నిందితులు స్నేహితులు.ఈ నెల 7న రాత్రి సమయంలో సంతోష్ అనే ఒక స్నేహితుని ఇంటి వద్ద వీరంతా కలిసారు. అనంతరం ఇందులో ఒకరైన మణికంఠకు చెందిన ఖరీదైన ఇయర్బడ్స్ కనిపించకపోవడంతో వీరు చెన్నూరి అజయ్ సాయిపై అనుమానం వ్యక్తం చేశారు. అతనిని ప్రశ్నించగా ఒకసారి తీసానని, ఒకసారి తీయలేదని పొంతన లేని సమాధానాలు చెప్పడంతో 8వ తేదీ అజయ్ సాయి,అతని ఐదుగురు స్నేహితులు వాటిని వెతకడానికి ఉదయం విజయ ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న ఖాళీ ప్రదేశానికి రమ్మని పిలిచారు. రెండు మూడు చోట్ల వెతికినా ఇయర్ బడ్స్ కనిపించక పోవడంతో వారు అజయ్ సాయిని కొట్టగా అతను అస్వస్థతకుగురయ్యాడు.అనంతరం నిందితులు అక్కడి నుండి ఉడాయించారు. నిందిఉతులైన మణికంఠ,నరాగార్జునలు విజయ హాస్పటల్ నందు ఫిట్స్ కారణంగా రోడ్డుపై స్పృహకోల్పోయిపడిపోయినట్లు పేర్కొని అడ్మిట్ చేశారు. చికిత్స తీసుకుంటూ అజయ్సాయి మృతిచెందడంతో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.పెనమలూరు పోలీసులు అజయ్సాయి మృతదేహాన్ని పరిశీలించి అతని స్నేహితులైన నాగార్జున,మణికంఠలను విచారించి వారినుండి వెల్లడైన సమాచారం మేరకు దీనిని హత్య కేసుగా నమోదుచేశారు. ఈ కేసులో మరొక నిందితుడిని కూడ అదుపులోకి తీసుకున్నామని మరో ఇద్దరునిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగానిందితులు మత్తు పదార్థాలను సేవించి ఆఘర్షణలో హత్య చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో ఆధారాలు లేకుండా ప్రసారం చేశారని,అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# హజ్ యాత్రీకులపై అదనపు ఆర్థిక భారం లేకుండా చూస్తాం

### డిప్యూటీ సీఎం అంజాద్బాషా



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళే హజ్ యాత్రీకులపై అదనపు ఆర్థిక భారం లేకుండా చూస్తామని తెలిపారు.ఏపీ డిప్యూటీ సీఎం.(మైనార్టీ మంత్రిత్వ శాఖ)అంజాద్ భాషా ఢిలీ నుంచి మీడియాతో మాట్లాడుతూ హజ్ యాత్రికులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచా ్చరు.కేంద్రాన్ని మరోసారి పరిశీలించాలని కోరారు.విమాన టిక్కెట్ ధరల్లో ఉన్న వత్యాసం వల్లే ఖర్చు పెరిగిందన్నారు. విమాన టిక్కెట్లు ధరలను తగ్గించని కోరినట్లు వివరించారు. ఎంబార్కేషన్ పాయింట్ను విజయవాడ కాకుండా,హైదారాబాద్,బెంగుళూరులకు మార్చమని అడిగామన్నారు.అదనపు ఆర్థికభారం "హజ్" యాత్రికులు మోయాల్సిన పరిస్థితే వస్తే. విధిలేని పరిస్థితుల్లో ,ఆ మొత్తం ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాజకీయ పార్టీలు విమర్శలు చేయడం తగదన్నారు. అంజాద్ భాషా విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులకు ఒక్కొక్కకి రూ.3.88లక్షల ఖరు ్చ అవుతుందని సెంట్రల్ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా,కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా సర్కులర్ జారీచేసాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి వెళ్ళే హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ.3.05లక్షల, బెంగుళూరు నుంచి రూ.3.04లక్షలు నిర్ణయించారు. ఏపీ నుంచి హజ్ యాత్రికులకు ఇది భారం అవుతుందన్నారు. ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్యసింధియాను కలిసి కోరామని తెలిపారు. విజయవాడ నుంచి 1985 మంది యాత్రి కులు అదనపు ఆర్థికభారం మోయాల్సి వస్తుందన్నారు. ఏపీ నుంచి వెళ్ళే హజ్ యాత్రికుడు అదనంగా రూ.83వేలు ఖర్చును భరించాల్సి వస్తుందన్నారు. టెండర్లు జారీచేయడం ద్వారానే విమాన టిక్కెట్లు ధరలు నిర్ణయం జరుగుతుందని కేంద్రమంత్రిసింధియా తెలిపారన్నారు. ఎయిర్లైన్స్ సంస్థతోను మాట్లాడతామని ఆయన హామీని ఇచ్చారన్నారు. ఈ విషయంపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీని కూడా బుధవారం కలువనున్నట్లు తెలిపారు.

## అందరికీ మంచిజరగాలి: తమిళనాడు మాజీ సిఎం పళనిస్వామి



**తిరుమల,మే 9ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలతో బాటు తమిళనాడు రాష్ట్రప్రజలకు అంతా మంచి జరగాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనస్వామి తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని ఉదయం ఆయన అనుచరులతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల అఖిలాండం వద్దకెళ్ళి కొబ్బరికాయను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

# ఐఎఎస్,ఐపిఎస్ అధికారుల జైలు శిక్షను నిలిపివేసిన హైకోర్టు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసులో ఐఎఎస్ అధికారి కృష్ణబాబు, ఐపీఎస్ ద్వారకా తిరుమల రావుకు విధించిన జైలు శిక్షను జరిమానాను హైకోర్టు నిలుపుదల చేసింది.తదుపరి విచారణను జూన్16కు వాయిదా వేసింది.ఆర్టీసీలో పనిచేస్తున్న ఫీల్డ్మెన్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.పిటిషన్పై విచారణ జరిపిన ధర్మాసనం,వారిని రెగ్యులరైజ్ చేయాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది.అయితే కోర్టు ఆదేశాలను అనుసరించి రవాణాశాఖాధికారులు స్పందించడం లేదని ఫీల్డ్మెన్ ఉద్యోగులు తిరిగి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆ మేరకు పిటిషనర్లు కోర్టు ధిక్కరణ వ్యాజ్యాన్ని దాఖలు చేసారు..ఉద్దేశపూర్వకంగా తమ ఆదేశాలను అధికారులు అమలు చేయలేదని హైకోర్టు సింగిల్ బెంచి అభిప్రాయపడింది.ఈ నెల 2న అప్పటి రవాణాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.తిరుమల కృష్ణబాబు, ఇప్పటి ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావులకు నెల రోజుల జైలుశిక్షను, జరిమానాను విధించింది.ఈ నెల 16లోపున లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ ఆదేశాలపై అధికారులు తిరిగి హైకోర్టును ఆశ్రయించి.తీర్పును పునఃపరిశీలించాలని అభ్యర్థించారు.ఈ రోజు జరిగిన విచారణలో అధికారులకు వేసిన శిక్షను నిలుపుదల చేసింది.

వార్త

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.

-స్వామి వివేకానంద

# 'ఉగ్ర' కదలికలు!

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉగ్రకలకలం రేగింది. హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో మధ్యప్రదేశ్‌కు చెందిన యాంటిటెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) మంగళవారం ఐదుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరొక వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేస్తున్నారు. కరుడుగట్టిన ఉగ్రవాద సంస్థ హిజ్బి ఉత్ తహరీత్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణతో అరెస్టు చేసి స్థానిక న్యాయస్థానంలో హాజరు పరిచి భోపాల్‌కు తరలించారు. కేంద్రనిఘా సంస్థలు సమాచారం మేరకు ఎటిఎస్ పోలీసులు అటు భోపాల్‌లోనూ, ఇటు హైదరాబాద్‌లోనూ ఏకకాలంలో దాడులు చేసి పదహారు మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ముగ్గురు మారుపేర్లతో చెలామణి అవుతున్నట్లు కూడా పోలీసువర్గాలు గుర్తించాయి. భోపాల్‌కు చెందిన ఒక వ్యక్తి ఒడిశాకు చెందిన మరొకరు ఐదేళ్ల క్రితమే నగరానికి వచ్చినట్లు సమాచారం. మరొకవ్యక్తి ప్రముఖవైద్యకళాశాలలో ఫార్మసుటికల్ బయో టెక్నాలజీ విభాగం అధిపతిగా ఉన్నత పదవిలో పనిచేస్తున్న విషయం కూడా దర్యాప్తులో బయటపడింది. మొత్తం మీద ఉగ్రవాద కదలికలను పసిగట్టి కేంద్ర నిఘావర్గాలు ఇచ్చిన నిర్దిష్టమైన సమాచారం మేరకే ఎటిఎస్ పకడ్బందీగా దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. యువతను ఉగ్రవాదంవైపు ఆకర్షించేందుకు సమావేశాలు నిర్వహించడం లాంటి రహస్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందింది. హైదరాబాద్‌లో జరిగిన సమావేశాలకు భోపాల్ నుంచి మరికొందరు హాజరైనట్లుకూడా నిఘావర్గాలకు సమాచారం అందింది. పేలుడు పదార్థాల తయారీలోనూ, అణు ఆయుధాల వినియోగంలోనూ వీరు శిక్షణ పొందినట్లు కూడా చెప్తున్నారు. ఈ కదలికలపై చాలా రోజుల కిందటి నుంచే నిఘాపెట్టిన పోలీసులు నాలుగు రోజుల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి తెలంగాణకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహాయంతో అనుమానితుల కదలికలపై నిఘా పెట్టి మంగళవారం అటు భోపాల్‌లో, ఇటు హైదరాబాద్‌లో ఒకేసారి వీరిపై దాడి చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించి పట్టుకున్నారు. ఉగ్రవాద కార్యక్రమాలు విస్తరించేందుకు కొన్ని ఉగ్రవాద సంస్థలునిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ సంస్థల వెనుక పాకిస్థాన్ ఐఎస్ఐ హస్తం ఉందనే విషయం నిర్వివాదం. భారత్‌లో అస్థిరపరిస్థితులను పాకిస్థాన్ గూఢాచారి సంస్థ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) తన అనుకూలంగా మలుచుకోవడం ఏనాటి నుంచో కొనసాగిస్తున్నది. దేశంలోఎలాంటి ఉద్యమాలు జరుగుతున్నా వాటిలో ఈ ఉగ్రవాదులను చొప్పించేందుకు ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉంది. ఖలిస్థాన్ ఉద్యమాన్ని పునరుద్ధరించి ప్రోత్సహించేందుకు కూడా స్థానికముఠాలను ఎంపిక చేసుకొని వారిని విద్రోహశక్తులుగా మార్చేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. దేశీయంగా ఖలిస్థాన్ ఉద్యమానికి ప్రస్తుతం అంతటి మద్దతు లేకపోయినా కొన్ని గ్రూపులు ఉత్తర అమెరికా, ఐరోపా నుంచి పనిచేస్తూ దాన్నిఎగదోసేందుకు తమవంతు కృషి చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పదవికి కెప్టెన్ రాజేంద్రసింగ్ రాజీనామా చేసిన తర్వాత లూధియానాలో జిల్లా కోర్టులో బాంబుపేలుడు సంఘటన సంభవించింది. ఆ దాడిలో కీలక సూత్రధారి సిక్కు వేర్పాటువాది జస్వందర్ సింగ్‌ను భారత సమాచారం మేరకు జర్మనీలో అక్కడి భద్రతాదళాలు అరెస్టు చేశాయి. ఐఎస్ఐతో సంబంధాలున్న జస్వందర్ సింగ్ పాక్ సరిహద్దుల నుంచి పంజాబ్‌లోకి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని అక్రమంగా తరలిస్తున్నట్లు జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఎ) గుర్తించింది. వివాదాస్పద 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉద్యమంలో జస్వందర్ సింగ్ కీలకసభ్యుడిగా ఉన్నట్లుగా బయటపడింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న జిహాది ఖలిస్థాన్‌మూకలు ఎన్నోఏళ్లుగా ఐఎస్ఐ తమ సహాయసహకారాలు అందచేస్తున్నది. ఈ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో చాపకింద నీరువలె వేళ్లానుకుంటున్నది. తీవ్రవాద విస్తరణకు కొత్తకొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యపౌరులను కూడా ఉగ్రవాదులుగా మారుస్తున్నారు. ఇంటర్నెట్ ఆధారంతో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, తదితర సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాలతో తీవ్రవాద విషవాయువులను అంతటా విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. వివిధ దేశాల్లో రిక్రూట్‌మెంట్ కోసం, శిక్షణ కోసం వీరు అనుసరిస్తున్న మార్గాలు చూస్తుంటే అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వాలకు సంబంధించిన సైనికపరమైన సమాచారాలు రాబట్టడం కోసం కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతీ యువకులకు భారీమొత్తంలో డబ్బు చెల్లిస్తున్నట్లు సమాచారం. సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని ఉగ్రవాద భావజాలాన్ని యువతరం మెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం జరుగుతున్నది. విద్వేష భరితమైన వ్యాఖ్యలు ప్రచారం చేయడం, వాటికి ఆకర్షితులై స్పందన చూపే వారిని గుర్తించి, వారిలో ఉగ్రవాద భావాలను బలంగా చొప్పించడం ఒక ఉద్యమంలా నడిచిపోతున్నది. దీంతో ఎక్కడ ఉగ్రవాదులు తయారవుతున్నరో గుర్తించలేని పరిస్థితి నెలకొంటున్నది. ప్రస్తుతం హైదరాబాద్, భోపాల్‌లో పట్టుబడినవారిలో కొందరు ఉన్నతపదవుల్లో ఉండడం గమనార్హం. ఏదిఏమైనా ఉగ్రవాద నిర్మూలనను భద్రతాదళాలపైనే వదలకుండా పిల్లలు దారితప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం మీద కూడా ఉంది.


# పరీక్షల ఒత్తిళ్లతో ప్రాణాలొదులుతున్న విద్యార్థులు!

ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్ ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే.



నీలం సంపత్

పాఠశాల విద్య బాలారిష్టాలనధిగమించి వందకి 80మంది డ్రాప్ ఔట్లుగా ఆగిపోగా కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే కోటి ఆశలతో ఇంటర్మీడియేట్ కోర్సులో చేరుతున్నారు. రాష్ట్రంలో మాధ్యమిక విద్యాశాఖ తీరుకు దర్పణంగా ఇంటర్ విద్యా వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుని సదరు విద్యార్థులలో కొంత మంది తమ ఆశల సౌధమైన ఉన్నత విద్యను చేరుకోలేక బలవంతపు మరణాలకు పాల్పడుతూ తమ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్న వైనం కన్నీళ్ల తెప్పిస్తోంది. మరికొన్నిసందర్భాల్లో కొంత మంది తల్లిదండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లల వైఫల్యానికి నిరాశ చెంది ప్రాణాలొదులుతుండడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రాజ్యాంగ ధర్మాన్ని అనుసరించి ఈదేశప్రజలకు ఉన్నతప్రమాణాలతో కూడిన ఉచిత పాఠశాల విద్యను సమకూర్చాల్సిన ప్రభుత్వాలు 80శాతం మంది విద్యార్థులను పాఠశాల స్థాయిలోనే డ్రాప్‌ఔట్లుగా మారుస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో దేశసంపద పిడికెడు మంది చేతుల్లో బందీగా మారి కోట్లాదిదేశ ప్రజలు ఆకలి చావులతో అల్లాడుతుంటే ఇంటర్మీడియేట్ స్థాయికి చేరుకున్న 20శాతం విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంటర్ విద్యను ప్రభుత్వాలు సమకూర్చలేకపోవడం బాధాకరం. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రభుత్వాలువిద్యారంగం నుండి వైదొలుగుతూ ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడురకాల జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియేట్ విద్యను అందిస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ప్రభుత్వ నిధులతో నడిచే ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు విద్యాధికులైన వ్యక్తులు తమ సమిష్టి నిర్వహణలో కొనసాగిస్తున్న సహకార జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ రంగంలో భాగంగా కొనసాగుతున్న బడ్జెట్ జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు కాగా ఆత్మహత్యల పరంపర కేవలం కార్పొరేట్ కళాశాలల్లోనే కొనసాగుతుండడం అత్యంత దురదృష్టకరం. మాధ్యమిక విద్యాశాఖ నిబంధనలననుసరించి కళాశాలల్లో అవసరమైన సంఖ్యలో తరగతిగదులు కానీ, ఆహ్లాదకరమైన క్యాంపస్ వాతావరణం కానీ, సుశిక్షితులైన అధ్యాపకుల నియామకం కానీ, క్రీడామైదానాలు కానీ, లైబ్రరీ, లాబోరేటరీ సదుపాయాలు కానీ సమకూర్చకుండా పట్టణకూడళ్లలో, ఇరుకు గదుల్లో, కోళ్ల ఫారాలను మరిపించే ఆవరణలతో ఉన్నప్పటికీ ప్రభుత్వాల దాతృత్వంతోనే కార్పొరేట్ కళాశాలలు పుట్టుకొస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ఓ దశాబ్దం రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, నెల్లూరు, విజయవాడ ప్రాంతాల్లో ట్యుటోరియల్స్ ద్వారా విద్యావ్యాపారాన్ని ప్రారంభించిన వారే అదే వ్యాపార దృక్పథంతో ఆనాటి, నేటి ప్రభుత్వాలిచ్చే ప్రోత్సాహకాలతో స్పెషల్ అకాడమిక్ జోన్లుగా రూపాంతరం చెంది కార్పొరేట్ కల్చర్‌తో తిమింగలాలుగా మారి చిన్నచిన్న పట్టణాల్లో, గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను తమ స్వాధీనంలోకి తీసుకుంటూ ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థ విధ్వంసానికి పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఎసి, నాన్‌ఎసి క్యాంపస్‌ల పేరుతో యేడాదికి రెండు నుండి మూడు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ 95 శాతం మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమకూర్చకుండా కేవలం ఐదుశాతం మంది విద్యార్థులపైనే ఫోకస్‌పెడుతూ మార్కులపోటీకి, ర్యాంకుల వేటకు వారిని మాత్రమే సిద్ధం చేస్తుండడం గమనార్హం. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ నుండి ఎలాంటి అనుమతుల్లేకుండానే అనధికారికంగా రెండు, మూడు వేల మంది విద్యార్థులతో వివిధ ప్రాంతాలలో క్యాంపస్‌లను నడుపుతున్న వైనం ప్రభుత్వ ఆజమాయిషీని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ఆకు రౌడీల్లాంటి వార్డెన్ల క్రూరత్వంలో జైళ్లను మరిపించే హాస్టల్ వాతావరణంలో అరకొర వైద్యసదుపాయాలతో అమాయకులైన విద్యార్థులు వారి టార్చర్‌ని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనంతో గుండెచెరువౌవుతోంది.




అకడమిక్ షెడ్యూల్‌ని ఫాలో కాకపోవడం. అడ్మిషన్ నోటిఫికేషన్ రాకముందే కాదు, ఇంకా యస్.యస్.సి పరీక్షా ఫలితాలు వెల్లడికాక ముందే తమతమ పి.ఆర్.ఓ సిస్టమ్ ద్వారా ఏజెంట్ల నియామకంతో, మోసపూరితమైన, ఆకర్షణీయమైన వ్యాపార ప్రకటనలతో విద్యార్థుల ఇళ్లకు చేరుకుని వారిని అంగడి సరుకుగా మార్చి తమ ప్రచార పటాటోపంతో మసిపూసిమారేడుకాయ జేసి అడ్మిషన్లను పూర్తిచేసుకోవడం షరామామూలుగా కొనసాగుతుంది. విద్యాబోధన రెండునెలలకే పూర్తి చేయడం. సెలవులు కేలండర్‌కు మాత్రమే పరిమితం కావడం బి.ఓ.ఐ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనే మాధ్యమిక విద్యాశాఖ ఉడత బెదిరింపులు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలను నియంత్రించలేకపోవడం జరుగుతోంది. తక్కువ గ్రేడ్‌పే కలిగిన తమ పిల్లలను డబ్బులున్న తల్లిదండ్రులు లక్షల రూపాయలు చెల్లించి ఐఐటి లాంటి అకడమిక్ ప్రోగ్రామ్‌లో చేర్పించే నేపథ్యంలో సదరు ప్రోగ్రామ్‌లో తోటి విద్యార్థులతో పోటీపడలేక ఒత్తిళ్లకు లోనవడం, ఉదయం 5 గంటలనుండి రాత్రి 11 గంటల వరకు అవిశ్రాంతంగా తరగతుల నిర్వహణ, రిపీటెడ్‌గా పరీక్షల నిర్వహణ ఫలితంగా విద్యార్థులు రోజూపరీక్షలతో తీవ్రమానసిక ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బంగారు భవిష్యత్తును కలగంటూ కార్పొరేట్ కళాశాలల్లోకి అడుగిడుతున్న యువతీయువకులు ర్యాంకులు, గ్రేడ్‌ల ఒత్తిళ్లలో పిట్టల్లారాలిపోతుంటే దానికి కారణమవుతున్న కళాశాలలపై చర్యలుమృగ్యమవుతున్న వైనం సమాజాన్ని కలవరపెడుతోంది. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతులకు చెందిన మెజారిటీ తల్లిదండ్రులు తమపిల్లల మెడికల్, ఇంజినీరింగ్ చదువులతో తమ కుటుంబాలు భూతలస్వర్గంలోకి చేరుకొని అమెరికన్ డాలర్లతో అద్భుతమైన జీవితాన్ని అనుభవించే స్థితికి ఎదగడానికి కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసమే ఏకైక మార్గమనే గుడ్డి విశ్వాసంతో ముందుకు సాగాలనే నిర్ణయమే వారి పిల్లలను బలవంతపు ఆత్మహత్యలవైపు తీసుకెళ్తుందేమోనని భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. పిల్లల మేధస్సునీ సదరు సబ్జెక్టులపై వారికున్న అవగాహననూ ఆసక్తినీ ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఇరుగూ, పొరుగు వారి ప్రదర్శనాప్రభావంతో తమ పిల్లలు కూడా డాక్టర్లుగా, ఇంజినీర్లుగా మారాలన్న సదరు తల్లిదండ్రుల అహేతుకమైన కోరికే పిల్లలపట్ల మృత్యుపాశంగా మారుతున్నవైనం బాధాకరం. స్వతహాగా వారికాశక్తి లేకపోవడంతోపాటు సబ్జెక్టుపై ఓ మోస్తరు అవగాహన గల సగటు విద్యార్థులను అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే నైపుణ్యాలు, అనుభవంగల అధ్యాపక వర్గాలను కార్పొరేట్ కళాశాలలు సమకూర్చలేకపోవడం కూడా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అవనసరపు ఒత్తిళ్లలోకి నెట్టివేస్తున్నాయని చెప్పకతప్పదు. విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో ఎదుర్కొనే ఒత్తిళ్ల నుండి బయటపడడానికి అవసరమైన పరిస్థితులను సృష్టించడానికి అవసరమైన క్రీడామైదానాలు గాని, వ్యాయామ ఉపాధ్యాయులతోడ్పాడు లేకపోవడం కూడా ఓ బలమైనకారణమే. నాలుగేళ్ల క్రితం గ్లోబరీనా సంస్థ నేతృత్వంలో జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పుల నేపథ్యంలో 3.28 లక్షల మంది విద్యార్థులు ఫెయిలైన నేపథ్యంలో ఓటమిని తట్టుకోలేక 23 మంది విద్యార్థులు ఆత్మహత్యల చేసుకున్నవైనం బి.ఓ.ఐ చరిత్రలో ఓ చీకటి అధ్యాయంగా నిలిచిన వైనం బహిరంగ రహస్యమే. సదరువైఫల్యాన్ని అంగీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఫెయిలైన విద్యార్థులందరికీ ఉచిత రీ వాల్యుయేషన్ సదుపాయాన్ని కలిగించడంతోపాటు కారణాలను అధ్యయనం చేసి తగు చర్యలను ప్రతిపాదించడానికి ముగ్గురు సాంకేతిక నిపుణులతో ఓ కమిటీని నియమించడం తెలిసినదే. సదరు కమిటీయే కాదు గతంలో ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి కొండల్‌రావు కమిటీ, నిరదారెడ్డి కమిటీల ప్రతిపాదనలతో పాటు ఎంతో అనుభవజ్ఞులైన జూనియర్ కళాశాలల అధ్యాపక సంఘాల నాయకుల సలహాలను, సూచనలను బేఖాతర్ చేస్తున్నవైనం ఫలితమే నేటి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణంగా మారుతుందేమోనని మాధ్యమిక విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్‌ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే. ●

రోజంతా కష్టించి పనిచేస్తేరాత్రి హాయిగా నిద్రపట్టినట్లుగా, జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటే మరణం ఆనందంగా ఉంటుంది.



లియొనార్డో దావిన్సీ

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

# ప్రజావాక్కు



## రైతులను మోసం చేయడం కాదా?

రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి రైతులపై అవాకులు చవాకులు పేలడం సరికాదు. అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్షనేతగా, చట్టసభ సాక్షిగా మద్దతు పలికారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తర్వాతే రైతులు ప్రభుత్వంతో ఓ ఒప్పందం చేసుకుని మరీ భూములు ఇచ్చారు. అమరావతే రాజధానిగా ఉంటుందనిఎన్నికల ముందు నమ్మబలికి, నాలుగు సంవత్సరాలుగా పాడుపెట్టారు. ఇప్పుడు ఒప్పందం అమలు చేయకపోతే రైతులకు భారీగా పరిహారం ఇవ్వవలసి ఉంటుంది. కోర్టుతీర్పు కూడా ఒప్పందాన్ని అమలు చేయాలనిఉంది. కోర్టుతీర్పుని ఉల్లంఘించిన వారు జైలుకుపోవడం ఖాయం. ఇప్పటికే పలువురు అధికారులకు జైలు శిక్ష పడుతున్న వైనం ప్రజలందరూ చూస్తున్నారు. పేదలపై అంత ప్రేమ ఉంటే గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఐదువేల టిడ్కో ఇళ్లు వారికి ఎందుకు పూర్తి చేసి ఇవ్వలేదు. ఇదువుల పాయలో కబ్జా చేసిన వెయ్యి ఎకరాలు పేదలకు ఎందుకు పంచడం లేదు? పాలకులే మోసగాళ్లైతే ఎలా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## శ్రమదోపిడీ

శ్రామికుడికి ప్రభుత్వాలు చాలా అన్యాయం చేస్తున్నాయనే చెప్పాలి. ఇప్పటికే ఎనిమిది గంటల పని విధానంతో కార్యాలయానికి రాకపోకలకు అదనంగా సుమారుగా రెండుగంటలు సమయాన్ని వెచ్చిస్తూ ప్రతిదినం పదిగంటలు శ్రమిస్తున్న కార్మికుడిపై ఇప్పుడు పన్నెండు గంటలు పనిభారాన్ని మోపాలని ప్రభుత్వాలు యోచించడం అన్యాయమే అవుతుంది. 12 గంటలు పని, రెండు గంటలు రాకపోకలకు వెరసి పద్నాలుగంటలు ఒకరోజులో ఒక వ్యక్తి శ్రమించడం కష్టసాధ్యమే. దానివలన ఆ వ్యక్తి కుటుంబంపట్ల తనబాధ్యతను, ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపలేకమానసికంగానూ, శారీరకంగానూ కృంగిపోవలసి వస్తుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## చులకన భావం తగదు!

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి వస్తే మంత్రులు వారిపై వెకిలి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం! మరల ఆ వ్యాఖ్యలకు వక్రభాష్యం చెప్పడం సిగ్గుచేటు. రైతు ఏమీ చేయలేరన్న అహకారంతో మాట్లాడుతున్నారు. ఈ ముణ్ణాళ్ల ముచ్చటకు అంత మిడిసిపాటు తగదు. రైతులను ఆదుకోకపోతే దేశం అధోగతిపాలుకాక తప్పదు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## టీచర్ల బదలీలు, ప్రమోషన్స్ తేలేదెప్పుడు?

తెలంగాణ రాష్ట్రంలో టీచర్లబదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. బదలీలు ప్రమోషన్స్‌కి అనుమతి ఇచ్చి షెడ్యూల్ ప్రకటించినప్పటికీ న్యాయపరంగా ఎదురయ్యే చిక్కులను . ఫిబ్రవరి మార్చి నెలల్లో బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసి ఏర్పడే ఖాళీలను టీఆర్టి ద్వారా 15వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో టీచర్ల సీనియారిటీ లిస్టు వెల్లడించి ఖాళీలను వెల్లడించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా అంతర్ జిల్లా బదలీలు, స్పౌజ్ బదలీలు చేపట్టాలని కొంత మంది టీచర్లు ఆందోళన చేశారు. స్పౌజ్ నాన్ స్పౌజ్ కేటగిరిలో పాయింట్స్ వాదం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియపై విచారణ జరిపి ఈ ప్రక్రియపై స్టే ఇచ్చింది. దీంతో ఉపాధ్యాయులు నిరాశ చెందారు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## ఇప్పుడైనా రైతుకు ఆదరణ లేదా?

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడం కోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకం చేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలంకష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలి.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్ జిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒకప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికుల రైళ్లుగా మారే ప్రమాదం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాలుష్యాలను అరికట్టలేమా?

ఐ.పి.రావు

భవిష్యత్తు మానవ మనుగడకు ప్రమాదకారులుగా క్లైమేట్ చేంజ్, పాండమిక్స్ ప్రముఖపాత్ర వహించనున్నాయి. గత శతాబ్దకాలంలో రవాణా సౌకర్యాలు పెరుగుట వలన మానవులు సంచారం ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. వాయు కాలుష్యం పెరిగిపోతోంది. పారిశ్రామికీకరణ ప్రభావంతో రకరకాల కాలుష్యాలు ప్రపంచాన్ని చుట్టిముట్టిన పరిస్థితి. ప్లాస్టిక్ వినియోగం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, రకరకాల యూజ్ అండ్ త్రో వస్తువులతో పర్యావరణ కాలుష్యం అధికం అవుతుంది. ఎక్కడచూసినా వ్యర్థాలు అనకొండ లాగా విస్తరించి ఉంది. తరచూ వివిధ దేశాల మధ్య ఘర్షణలు, యుద్ధాలు సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలు, కొన్నిదేశాల్లో, రాష్ట్రాల్లో అంతర్గత హింసతో చెలరేగుతున్న హింస, బాంబుల వర్షం మొత్తం పర్యావరణ అసమతౌల్యానికి కారణం అవుతూ మనుషులు ఆ మాటకు వస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. జనాభా పెరుగుదల వలన, వారి ఆవాసాలు కొరకు, అవసరతలు కొరకు అటవీ ప్రాంతం తగ్గుతుంది. చెట్లు మొక్కలు నరకడంతో ఢి ఫారెస్టేషన్ పెద్ద ఎత్తున జరుగుతుంది. దీంతో క్లైమేట్ ఛేంజ్ పెద్ద ఎత్తున ఇటీవల కాలంలో జరుగుతున్నది. అకాల వర్షాలు, వడగళ్ళ, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ మనుషులు మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అదే సమయంలో అడవుల్లో నివసించే పులులు, చిరుతలు, ఏనుగులు కోతులు వంటివి జనావాసాల్లోకి వస్తూ భయభ్రాంతులను కలుగ చేస్తున్నాయి. పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. ఆధునీకరణ పేరుతో మానవ జీవన విధానం పలు కొత్తపుంతలు తొక్కుతోంది. ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్స్, ఫ్రైడ్‌ఫుడ్స్, జంక్‌ఫుడ్స్ ఆయిల్‌ఫుడ్స్, నాన్‌వెజ్, ప్యాకింగ్‌ఫుడ్ భుజిస్తూ రకరకాల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఊబకాయం పెరుగుతుంది. యన్.సి.డి వ్యాధులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో గుండెపోటుతో అనేకులు మరణిస్తున్నారు. ప్రతీఒక్కరూ దాదాపు ఏదో ఒకరోగంతో చిన్నపిల్లలు నుంచి పెద్దల వరకూ బాధపడుతున్నారు అంటే అతిశయోక్తికాదు. రకరకాల మహమ్మారులు ప్రపంచవ్యాప్తంగా తిష్టవేసి ఉన్నాయి. 2019లో బయటపడి, అనేక లక్షల మంది ప్రాణాలు తీస్తున్న కరోనా వైరస్ నేడు ఇంకా రకరకాల రూపాల్లో ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. దీనికితోడు రకరకాల అలెర్జీ వ్యాధులు, నీటి సంబంధమైన రోగాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు మనుషులను పట్టిపీడిస్తున్నాయి. ఇక మహిళల్లో అనేక రుగ్మతలు పౌష్టికాహారలోపం, రక్తహీనత, పలురకాల కేన్సర్లు వెంటాడుతున్నాయి. ఇక ఆరోగ్యసంరక్షణ కోసం వాడే వివిధ డిస్పోజబుల్ వస్తువులు (మాస్కులు, గ్లోవ్స్, కాటన్, సిరంజులు వంటివి) భూభాగాన్ని ఆక్రమించి, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. శిలాజ ఇంధనాలు వాడకం, ఫ్రిజ్, మోటార్ వాహనాలు వలన అపరిమితంగా గాలి కాలుష్యం పెరిగిపోతోంది. పంట వ్యర్థాలు తరచూ కాల్చడం వలన మరింతగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అడవులు తగలబడుతూ వేడి ప్రబలిపోతున్నది. ఇటువంటి అంశాలు అన్ని భవిష్యత్తులో ఈ భూమి మీద మానవుడిని నిండునూరేళ్లు ఆరోగ్యంగా బతకనిచ్చే పరిస్థితి కనపడుట లేదు. ఇంకా మానవుడు భుజించే ప్రతీ ఆహార పదార్థాలు దాదాపు కెమికల్స్‌తో తయారు చేసినవే. ఇటువంటి పరిస్థితుల్లో మానవుడు నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను కాపాడుకోవాలి. కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలి. కల్తీలకు దూరంగా ఉండాలి. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. సైకిల్ వాడకం పెంచాలి. శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించాలి. చెట్లుపెంచాలి. కాంక్రీట్ జంగిల్ నుంచి బయటపడాలి. భూగర్భజలాలు పెంచడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. పరిశుభ్రత పాటించాలి. ప్రభుత్వాలు అటవీ చట్టాలను, పర్యావరణ పరిరక్షణ చట్టాలను సక్రమంగా అమలుచేయాలి. పౌర సమాజమూ మనం కూడా మనకోసం, భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషి చేయడం ద్వారానే ఈభూగోళంపై మరికొన్ని సంవత్సరాలు జీవరాశి మనుగడ సురక్షితంగా ఉంటుంది అని గ్రహించి ముందుకు సాగటమే మన కర్తవ్యం. ●

# సాంకేతిక పరిజ్ఞానంతోనే సమాజాభివృద్ధి!

రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించబడుతుంది. భారతదేశం 1944లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణుపరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1988, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-11 (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరో స్పేస్ ఇంజినీర్ డా. అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు, త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయవంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారతదేశాన్ని అణుదేశంగా ప్రకటించడమే కాకుండా మే 11 వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం (టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజారామన్న పాత్ర అద్వితీయం. భారతదేశ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంచలన విజయాలు సాధించడంలో అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారతదేశం 1974 మే 18వ తేదీన జరిపిన అణుపరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనుక రామన్న కృషి అసమానం. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశపు మొట్టమొదటి భూగర్భ అణుపేలుడులో రాజారామన్న కీలకపాత్ర పోషించారు. భారతదేశం మొట్టమొదటి అణుబాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజారామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75మందిశాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా



భారత ప్రధాని ఇందిరాగాంధీ, ఆమె సలహాదారు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్‌హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి ధర్‌లకు తప్ప రక్షణమంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటి మాటతో బాంబునిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించబడింది. 1997లో డాక్టర్ రాజారామన్న స్వయంగా పోఖ్రాన్‌లో పేల్చింది అణుబాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియకపోవడం గమనార్హం. ఇక 1998 మే 11 పోఖ్రాన్-11 పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి. మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా, మిగిలివన్నీ ఫిషన్ బాంబులు. ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1999 మే 11న ప్రారంభమయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తిస్థాయి అణ్వస్త్రదేశమని ప్రకటించింది. ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా, సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారతదేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్‌పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యారంగంలో విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసుకుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యాసంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేట్ సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్‌బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్‌లద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యావ్యవస్థలో సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే ఏ సమయంలోనైనా ఆన్‌లైన్ ద్వారా విద్య అభ్యసించవచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సిలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి, మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధిపరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు, నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలుగా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభివృద్ధికి దోహదపడగలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం. ●

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు
# పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్, మే 9(ప్రభాతవార్త):** రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి13,43000/ రూపాయల చెక్కులను కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని వివిధ ప్రమాదాల కారణంగా చికిత్స పొందిన వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి అండగా ఉంటూ, సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజ బాబ్జి ,వైసిపి



నాయకులు పుల్లా చందు,కొప్పి శెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



### గంజాయి
# పట్టివేత

- " వార్త " వరుస కథనాలపై స్పందించిన పోలీసులు
- పోలీసుల అదుపులో గంజాయి క్రయ విక్రయ దారులు

**అయినవిల్లి,మే 9 ( ప్రభాత వార్త ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. గంజాయి అక్రమ రవాణా పై " వార్త " వరుస కథనాలపై పోలీసులు స్పందించారు.గంజాయి స్మగ్లర్లను అరికట్టేందుకు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న లక్షల రూపాయిల విలువైన

తరువాయి 6లో..

### పథకాలు క్షేత్ర స్థాయి పరిశీలనకే
# గడపగడపకు

### మంత్రి విశ్వరూప్

**అమలాపురం, మే9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని అవి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చేరుతు న్నది లేనిది పరిశీలించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం పేరిట కార్యక్రమాన్ని రూపకల్పన చేసిందని దీనిలో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు ద్వారా ఏ మేరకు లబ్ధి పొందింది ఆరా తీస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. మంగళవారం అల్లవరం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధి ఏ మేరకు చేకూరింది లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు ప్రభుత్వం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి క్షేత్రస్థాయి



సమస్యలను పథకాల లబ్ధిని గూర్చి తెలుసుకొని, వివిధ కారణాల మూలంగా పథకాల లబ్ధి చేకూరని వారికి మరలా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే ఆరు మాసాలలో మరలా లబ్ధిని చేకూర్చడం జరుగుతుందన్నారు.

గ్రామస్థాయిలో సమస్యలు తెలుసుకుని సచివాలయ నిధుల నుండి ఆయా నిర్మాణ పనులకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎక్కడా చేపట్టని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వాటిని అర్హత కలిగిన లబ్ధిదారులు సద్వి నియోగం పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోవర్, తాసిల్దార్ ప్రసాద్, మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్, ఎంపీపి యిళ్ళ శేషారావు,మాజీ ఎంపిపి కొనుకు బాపూజీ, క్షేత్రస్థాయి అధికారులు మండల స్థాయి ప్రజాప్ర తినిధులు తదితరులు పాల్గొన్నారు



### 6లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు
# సిద్ధం చేయాలి

### కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, మే 9, ప్రభాతవార్త :** రానున్న జూన్ 25 నాటికి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలకు అవసరమైన ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ను ఆరు ప్రాంతాలలో నిలువ చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఇసుక కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ

తరువాయి 6లో..



### రావులపాలెంలో 'విరూపాక్ష' దర్శకుడు దండు కార్తీక్
# వర్మ సందడి

### ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేతులమీదుగా అభినందన సత్కారం

**రావులపాలెం, మే 09 ( ప్రభాతవార్త) :** సాయిధరమ్ తేజ్, సంయుక్త మీనన్ జంటగా ఇటీవల విడుదలై విజయం సాధించిన విరూపాక్ష సినిమా దర్శకుడు దండు కార్తీక్ వర్మ కోనసీమ వాసి కావడం మనందరికీ గర్వకారణం అని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి అన్నారు . డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో విరూపాక్ష చిత్రం ప్రదర్శిస్తున్న అక్షర సినిమాస్ మల్టీప్లెక్స్ థియేటర్ల వద్ద మంగళవారం సాయంత్రం చిత్ర దర్శకుడు దండు కార్తీక్ వర్మకు అభినందన సభ జరిగింది.ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాల, మెమెంటోలతో సత్కరించారు. కేక్ కట్ చేసి విజయోత్సవం జరుపుకున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని

తరువాయి 6లో..

# తగ్గేదేలే..

- అపరిస్కృత సమస్యల పరిష్కారానికి శ్రీకారం
- గడపగడపకులో డాక్టర్ శ్రీకాంత్



**కోనసీమ బ్యూరో, మే 9, (ప్రభాతవార్త):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తగ్గేదేలే అన్నట్లుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ దూసుకుపోతున్నారు. ఎన్నో ఏళ్ల తరబడి అపరిస్కృత ప్రజా సమస్యలకు సైతం పరిష్కారం చూపుతున్నారు. సమస్యలు తెలుసుకోవడమే కాకుండా వాటి పరిష్కారానికి శ్రీకాంత్ శ్రీకారం చుడుతున్నారు. నేనున్నానంటూ స్థానికులకు భరోసా కల్పించేలా ఫోన్ నెంబర్ ఇస్తున్నారు. దాంతో వైసీపీ క్యాడర్ లో మరింత జోష్ పెరిగింది. అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామం మర్రి చెరువు ఏరియాలో మంగళవారం

తరువాయి 6లో..

### 'వరి' ని పూర్తి స్థాయిలో
# కొనుగోలు చేయాలి

- అంబాజీపేటలో తహాశీల్దారుకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు.
- రైతులపై విరుచుకుపడుతున్న అవగాహనలేని వైసీపీ నాయకులు
- అసభ్య పదజాలంనకు వక్రభాష్యం చెప్పిన మంత్రిపై విమర్శ



**అంబాజీపేట, మే 09, ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో చేలల్లోనే తడిసి ముద్దవ్వడంతో దిక్కు తోచని స్థితికి చేరుకున్న రైతులపై వైసీపీ నాయకులు హేళనగా మాట్లాడుతున్నారని, రైతుల కంటనీరు తెప్పిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. అంబాజీపేట మండలంలో వర్షానికి తడిసిన ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తహాశీల్దారు టి. మంగతాయారుకు వినతిపత్రంను అందజేసారు. ఈ సందర్భంగా

తరువాయి 6లో..



### రైతుల అండగా తెలుగుదేశం పార్టీ
# భారీ ర్యాలీ

- రైతులకు నష్టపరిహారం తక్షణం చెల్లించాలి
- కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కాకినాడ రూరల్, కరప,మే 9(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మంగళవారం కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి రూరల్ నియోజకవర్గం కరప మండలం వరకు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మీడియా తో మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవగాహన లోపం కారణంగా ప్రతి సంవత్సరం రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని, రైతు భరోసా కేంద్రంలోని తప్పుడు సమాచారం నమోదు చేస్తున్నారని రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని రైతులు బరకాల పై వేసి ఆరబెట్టుకుని అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలన్నారు.

- మిగతా 2లో..

### రాజమండ్రిలో వైసీపీ
# నేత హత్య..!

**రాజమండ్రి సిటీ మే 9 (ప్రభాతవార్త):** రాజమహేం ద్రవరం సంజీవయ్య కాలనీకి చెందిన భవాని శంకర్(55)పై ఓ యువకుడు కత్తితో దాడి చేయగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు.. తీవ్రంగా గాయపడ్డ భవాని శంకర్ ను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన రాజమహేంద్రవరం 44వ వార్డు వైసీపీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలంటూ
# టిడిపి శ్రేణుల రాస్తారోకో

**ప్రత్తిపాడు మే 9 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలు కారణంగా జరిగిన పంట నష్టం వలన రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.. గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలపై ముందస్తు సమాచారం, తగు ఏర్పాట్లు ప్రభుత్వం చేయకపోవడంతో రైతులు విపరీతంగా నష్టపోయారు.

తరువాయి 6లో..



# గంజాయి పట్టివేత

గంజాయిని సీజ్ చేశారు. తుని నుంచి అడ్డదారిలో తరలిస్తున్న గంజాయిని అయినవిల్లి మండలం క్రాప గ్రామంలో స్మశానవాటిక వద్ద క్రయ విక్రయాలు జరుపుతుండగా ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గంజాయిని క్రయ విక్రయాలు జరుపుతుండగా దాడిచేసి గంజాయితో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి అయినవిల్లి ఎస్ఐ ఎస్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం తునికి చెందిన కర్రి సత్తిబాబు 900 గ్రాములు గంజాయిని తీసుకుని వచ్చి క్రాప గ్రామంలో సోమవారం రాత్రి స్మశానవాటిక వద్ద కాకినాడకు చెందిన జన్నాదం రాజేష్ , ఫ్రెంచ్ యానాంకు చెందిన బల్లా వెంకట శివాజీలకు విక్రయిస్తుండగా ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారంతో మాటువేసి గంజాయిని పట్టుకుని సీజ్ చేయడమే కాకుండా గంజాయిని క్రయ విక్రయాలు జరుపుతున్న ఆ ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.గంజాయి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు.. ఇందులో పాత్రదారులు ఎవరెవరు ఉన్నారనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

## రావులపాలెంలో 'విరూపాక్ష' దర్శకుడు దండు కార్తీక్ వర్మ సందడి

రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామానికి చెందిన కార్తీక్ వర్మ విరూపాక్ష సినిమాతో తన ప్రతిభను చాటుకున్నారని, భవిష్యత్తులో మరిన్ని విజయవంతమైన చిత్రాలను రూపొందించాలని ఆకాంక్షించారు. అనంతరం మంగళవారం విడుదలైన యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఆదిపురుష్ సినిమా 3డి ట్రైలర్ ను అక్షర సినిమాస్ లో ప్రదర్శించగా అంతా వీక్షించారు. ఈ కార్యక్రమంలో అక్షర సినిమాస్ అధినేత తాడి నాగ మోహనరెడ్డి, మంతెన రవిరాజు, నడింపల్లి సుబ్బరాజు, దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, మణికంఠ వర్మ, ప్రభాస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు సిద్ధం చేయాలి

సభ్యులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు అనువైన ప్రాంతాలను గుర్తించి అనుమతులు పొందుతూ ఇసుక కొరత లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకు వర్షాకాలం, వరదలు సమయంలో ప్రభుత్వ ప్రైవేటు భవన నిర్మాణాల డిమాండ్ కు అనుగుణంగా ఇసుక నిల్వలు ఉంచాలని జేపీ వెంచర్ ప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఆరు డిపోలలో సుమారు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇసుకరీచుల లో ఇసుక లభ్యత గూర్చి జాయింట్ తనిఖీలు నిర్వహిస్తూ మరిన్ని రీచ్ లను అందుబాటులో తేవాలని కలెక్టర్ శుక్లా సూచించారు. జిల్లాలో 24రీచ్లు గుర్తించడం జరిగిందని వీటిలో ఏడు రీచ్లకు మైనింగ్ ప్లాన్ ఇవ్వాల్సిందని తొమ్మిది రీచ్లకు పర్యావరణ అనుమతులు కొరకు దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. 5 రీచ్లకు అన్ని క్లియరెన్స్ లు రావడం జరిగిందని కలెక్టర్ శుక్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అండ్ జియాలజీ ఆఫీసర్ ఈ నరసింహారెడ్డి, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఏ ఎస్ పి కే లతా మాధురి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, గోదావరి ఎడ్వర్డ్స్ ఈ ఈ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ముమ్మిడివరం మే 9 ప్రభాతవార్త** : జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం కొత్తలంకలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు పితాని బాలకృష్ణ ఈ శిబిరాన్ని ప్రారంభించారు 14 సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు వైద్య శిబిరం ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యకర్తలను బాలకృష్ణ అభినందించారు ఈ కార్యక్రమంలో జక్కం శెట్టి పండు గొల్ల కోటి వెంకన్న బాబు పితాని రాజు దూడల స్వామి గేదెల స్వరూప్ వంగా విజయ సితార మొల్లేటి గోపి పెద్దిరెడ్డి చిట్టి లతోపాటు పలువురు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేయాలి అకాల వర్షంతో నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు జిల్లాకు విచ్చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యటన విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్రపీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ పిలుపునిచ్చారు పి గన్నవరం మండలం రాజుల పాలెం, కొత్తపేట మండలం అవిడి గ్రామాల్లో అకాల వర్షాలతో పంట నష్టపోయిన చేలును పరిశీలించి రైతులతో మాట్లాడతారన్నారుజనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి పర్యటన విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## ఇద్దరు కార్మికులను కంపెనీ యాజమాన్యం చిత్రహింసలు

**యానాం మే 9,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం పని నచ్చక వెళ్ళిపోతున్న ఇద్దరు కార్మికులను యాజమాన్యం చిత్రహింసలకు గురిచేసిన విషాద సంఘటన యానాంలో చోటుచేసుకుంది.స్థానిక సీతారామ నగర్ అడవి పొలంలో ఉన్న సీజన్స్ హెల్త్ కేర్ లిమిటెడ్ లో పనిచేస్తున్న ఒడిస్సా కి చెందిన ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులను మురుగు,మరో వ్యక్తిని సెక్యూరిటీ గదిలో భోజనం కూడా పెట్టకుండా పది రోజులపాటు బంధించి చిత్రహింసలకు గురి చేశారని బాధితుడు మురుగు, స్థానికులు తెలిపారు.బాధితులకు పది రోజులపాటు స్థానికుడు చిల్లా శ్రీను అనే వ్యక్తి భోజనం పెట్టినట్లు తెలిపాడు.ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇద్దరు బాదితులు తప్పించుకోవడానికి ప్రయత్నించగా మురుగు అనే వ్యక్తిని సెక్యూరిటీ సత్యనారాయణ,క్వాలిటీ అస్సూరెన్స్ మేనేజర్ సయ్యద్ అహ్మద్ లు దాడి చేస్తున్న సమయంలో స్థానికులు అడ్డుకొని మురుగు అనే వ్యక్తిని కాపాడారు.మరో వ్యక్తి ఎక్కడికి వెళ్ళిపోయాడో తెలియదని అన్నారు.విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు,కార్మికులకు అండగా నిలిచారు.బాధితులను చిత్రహింసలకు గురిచేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని,కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ గేటు వద్ద ఆందోళన చేపట్టారు.అనంతరం కార్మికుల సమస్యలపై మాట్లాడారు.కార్మికులకు అండగా సిఐటియు పోరాడుతుందని హామీ ఇచ్చారు.మన హక్కులు మనం కాపాడుకోవాలని కార్మికులు,మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెల్లం చిన్న,సబ్బతి శ్రీనివాసరావు,మెల్లం నూకాంబరం, కామిరెడ్డి వీరబాబు, యనమదల పెద్దిరాజు,మోర్తా యేసు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలంటూ టిడిపి శ్రేణుల రాస్తారోకో

ఏప్రిల్ 23 నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అంటూ రైతులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్తిపాడులో ఆందోళనకు దిగారు. ముందుగా దివంగత నేత వరుపుల రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ ఆదేశాల ప్రకారం ప్రత్తిపాడు నియోజకవర్గం నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా పిలుపుమేరకు అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ,తగిన పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నియోజకవర్గ టీడీపీ శ్రేణులు,రైతులు ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్య లో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.కార్యక్రమం లో భాగంగా నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి ప్రత్తిపాడులో వరుపుల రాజా ఇంటి వద్ద నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ ముదురూరి మురళి కృష్ణంరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, బద్ది రామారావు, జ్యోతుల పెదబాబు, జల్లిగంపల ప్రభాకర్ రావు, వెన్న శివ (ఈశ్వరుడు), పైలా సాంబశివరావు అమరాధి వెంకట్రావు, పర్వత సురేష్, లు మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది... కళ్లాల్లో ఆరబోసిన పంట దెబ్బతింది. రైతులకు గోనె సంచులు కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందనీ, మరోవైపు పండించిన పంటలకు మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అని అన్నారు. రైతులను ఆదుకోవాలి మరియు నష్టపోయిన వరి రైతుకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందజేయాలి అని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రైతులకు తగినన్ని నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలనీ తదితర డిమాండ్స్ తో ప్రత్తిపాడు రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యళ్ళ జగదీష్, మంతెన శ్రీను, పల్లా గోపి, చీకట్ల నాని వెలుగులు నాని, ఇళ్ళ అప్పారావ్, పోలిశెట్టి శ్రీను కొంబ్లే, అక్షర లోవరాజు,బోల్లు కొండ బాబు,రౌతులపూడి శంఖవరం ఏలేశ్వరం మండల పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 'వరి' ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

ప్రభాకరరావు మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యం మొలకెత్తడంతో ప్రభుత్వమే కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రాష్ట్ర మంత్రిని వేడుకున్న రైతుపై మంత్రి విరుచుకుపడడం దారుణమన్నారు. అసభ్య పదజాలంను ఉపయోగించి రైతును విమర్శించడంతో వివక్షంతో పాటు, స్వపక్షంలోనూ వ్యతిరేకత రావడంతో ఆ అసభ్య పదజాలంనకు వక్రభాష్యం చెప్పిన మంత్రి మరింత అబాసుపాలయ్యాడని ఎద్దేవా చేసారు. అవగాహనలేని మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఏం మాట్లాడుతున్నారో... ఏ చేస్తున్నారో... తెలుసుకోలేని పరిస్థితిలోకి వెళ్ళిపోయిన సీఎం జగన్మోహన్రెడ్డి రైతులను ఎలా పట్టించుకుంటారన్నారు. రైతులపై అసభ్య పదజాలం వాడిన మంత్రిని కేబినెట్ నుండి తొలగించాలని ప్రభాకరరావు డిమాండ్ చేసారు. పంట నష్టపోయిన ప్రతీ ఎకరాకు రూ.25 వేసి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని వినతి పత్రంలో డిమాండ్ చేసారు. ఏఐసీసీ సభ్యులు బి.ఆర్.కె. నాయుడు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో కేరళ ఫెడ్ ద్వారా పంటలను కొనుగోలు చేస్తున్నట్లు ఏపీలోనూ కొనుగోలు చేయాలన్నారు. ఏపీలో మార్కెట్ఫెడ్ నమామాత్రంగానే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి ములపర్తి మోహన్రావు, నాయకులు ఎండీ. ఆరీఫ్, మాచవరపు శివన్నారాయణ, ఆదుర్తి నారాయణ మూర్తి, ఎండీ. ఇస్మాయిల్, సీపీఐ నాయకులు పితాని ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## తగ్గేదేలే..

జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ తో పాటు ఆయన తనయుడు డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.
కొంత సమయం తర్వాత మంత్రి విశ్వరూప్ వేరే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లడంతో ఆయన తనయుడు శ్రీకాంత్ గడపగడపకు వెళ్లారు. తుమ్మలపల్లి తాళ్లచెరువులో గత ఎన్నో ఏళ్ల క్రితం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించినప్పటికీ ఒక రైతు అభ్యంతరం కారణంగా వాటర్ పైప్ లైన్ నిర్మాణం నిలిచిపోయింది. అయితే ఆ విషయం శ్రీకాంత్ దృష్టికి రావడంతో వెను వెంటనే స్పందించారు. సంబంధిత రైతుతో మాట్లాడి ఆ సమస్యకు పరిష్కారం చూపారు. త్వరలోనే పైప్ లైన్ పూర్తి చేసి తుమ్మలపల్లి గ్రామానికి పూర్తిస్థాయిలో మంచినీరు సౌకర్యం కలగనుంది. శ్రీకాంత్ చొరవను స్థానికులు అభినందించారు. అలాగే హెల్త్ ప్రైమరీ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరైన అవరోధాల కారణంగా ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. దీనిపై కూడా శ్రీకాంత్ దృష్టి సారించారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు మంజూరు చేయించేందుకు కలెక్టర్ హామీ ఇచ్చారు. శ్రీకాంత్ గడపగడపకు వెళుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు.అదే సమయంలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చెల్లి మీరమ్మతోపాటు పలువురు గృహాలు నిర్మించుకునేందుకు రుణాలు మంజూరు చేయించాలంటూ వేడుకున్నారు. రెండు నెలల్లో రుణాలు మంజూరు అవుతాయని శ్రీకాంత్ హామీ ఇచ్చారు. త్రాగునీటి సమస్య పరిష్కరించాలంటూ పలువురు కోరారు. పాంచాలు నిర్మించాలంటూ పలువురు మహిళలు కోరడంతో శ్రీకాంత్ వెంటనే స్పందించారు. ఆ నిర్మాణాన్ని పూర్తి చేయాలంటూ సచివాలయ కార్యదర్శికి సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులు పొందిన లబ్దిని వరుస సంఖ్యలో శ్రీకాంత్ వివరిస్తూ జగనన్నను మర్చిపోకండి అంటూ కోరారు. తుమ్మలపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం లైవ్ కార్యక్రమాన్ని శ్రీకాంత్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషారావు, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, సర్పంచులు వడ్డి సుభాషిణి, రాకాపు విజయలక్ష్మి నాయకులు సరెళ్ల రామకృష్ణ, నాతి శ్రీనివాసరావు, కొనుకు బాపూజీ, గునిశెట్టి చినబాబు, కాట్రూ శాంతి కిరణ్, వడ్డి గంగ, పులుసుగంటి గంగాధర్, పెమ్మాడి సాయిబాబు, పందిరి సూర్యనారాయణ, పల్లి జేమ్స్,ఎంపీడీవో, తహశీల్దార్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి - ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట మే 9 ప్రభాతవార్త** : జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్ సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. మంగళవారం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో . జగన్మోహన్ రెడ్డి లైవ్ ప్రోగ్రాంను వీక్షించారు. ఈ కార్యక్రమంలో రఘురామ్ మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడంతో పాటు అవి అందుతున్న తీరు తెలుసుకోవడానికి గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా తెలుసుకోవడంతో పాటు ఇప్పుడు జగన్ ఈ సమస్యలను నేరుగా తెలుసు కోవడం కోసం 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. సంక్షేమ పథకాలు అందడంతో ఇబ్బందులు ఈ జగనన్నకు చెపుదాం 1902 ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. మొబైల్ యాప్ ద్వారా పిర్యాదు చేసిన సమస్య ఏ స్థాయిలో పరిష్కార మార్గంలో ఉందో మన ఫోన్ లోనే చుసుకోవచ్చు అన్నారు. ఇప్పటి వరకు కలెక్టర్ స్థాయి నుండి స్పందన ద్వారా పరిష్కరిస్తోంటే ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అన్ని ప్రభుత్వం డిపార్ట్మెంట్ లకు చెందిన సమస్యలు పరిష్కరించానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గోలపల్లి శ్రీను, చెరుకూరి జయరాజ్,ఆకుల శ్రీధర్,వైసీపీ నాయకులు కిలపర్తి వీరబాబు,పచిపులుసు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విజేతలకు ప్రోత్సాహకాలు



**అమలాపురం,మే9,ప్రభాతవార్త** : జిల్లాల్లో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థినీలకు స్వర్గీయ బొల్లోజు సత్యనారాయణ మూర్తి జ్ఞాపకార్థం విశ్వబ్రాహ్మణ యువత ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలను అందజేశారు.పట్టణ విశ్వబ్రాహ్మణ యువత కోసూరి చిదంబరాచారి, బొల్లోజు మణి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముదపాక దీప్తి మాధురి 590 మార్కులతో టౌన్ ఫస్ట్,పట్నాల మినామృత శ్రీ నూకాంబిక శారద కాన్వెంట్ ప్రథమ స్థానం సాధించడంతో ఈ బాలికలకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలను అందించి మెమొంటోలతో సత్కరించారు. అలాగే జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు తాళాబత్తుల అప్పలాచార్యులు చేతుల మీదుగా దీప్తి మాధురికి రూ.5 వేలు,మినామృత శ్రీ నూకాంబిక కు రూ.3 వేలు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు. అదేవిధంగా మండపేట పట్టణం 588 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన దొంతాభక్తుని ఫణిబాల,పెంటపాటి కనక దుర్గ 582 మార్కులు,కోసూరి ఐశ్వర్యాంబిక 569 మార్కులు సాధించడంతో వీరికి శాలువాలు కప్పి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి అవుపాటి వేణు గోపాల్, కార్యదర్శి చేబ్రోలు గంగా నాగేశ్వరరావు,ప్రచార కార్యదర్శి ఒంపోలు పాలారాజు తదితరులు ఘనంగా సత్కరించారు.ఇందులో పట్నాల వెంకట రమణ, మల్లికార్జున రావు,బోల్లోజు శ్రీనివాసరావు,కింతాడ హేమ శ్రీనివాస్,టెకీ శ్రీను,కట్టోజు సత్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ యువత ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ సేవా కార్యక్రమాలకు ధన రూపంలో సహకరిస్తున్నారని వారందరికీ వక్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే జిల్లాలోని కులస్తుల పిల్లల చదువు నిమిత్తం కావలసిన పుస్తకాలను యువత ఆధ్వర్యంలో సమకూరుస్తామని కోసూరి చిదంబరాచారి( చిన్న) ఈ సందర్భంగా తెలియజేశారు.

## 10 వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి



**అమలాపురం టౌన్, మే 09 ప్రభాతవార్త** : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం అమలాపురం టౌన్ 10 వార్డులో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. అనంతరం ఆనందరావు రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్టంలో అనేక సంఘటనలను ప్రజలు గమనిస్తున్నారని, అక్రమ కేసులు పెట్టి నాయకులను వేధించడం మరియు ఇష్టం వచ్చినట్టు ప్రజలపై పన్ను భారం మోపడం, రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటుపడిందని విచ్చలవిడిగా పేటీఎం బ్యాచ్ దోచుకుంటున్నారని, రాబోయే రోజులు ముఖ్యమంత్రిని నారా చంద్రబాబు నాయుడు ని చేసి రాష్ట్ర అభివృద్ధి కి తోడ్పడాలని, తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పనా, అభివృద్ధిని తెలుగుదేశం పార్టీ చేస్తుందని అందరూ కలిసికట్టుగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తోడుగా పోరాడాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరంవాటిలో ఇంటి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు పంచి పెడుతూ జగన్మోహన్ రెడ్డి చేసిన దుర్మార్గాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ,మాజీ కౌన్సిలర్ అబ్బాయి వెంకన్న, ఆశెట్టి ఆదిబాబు, వలవల శివరావు, మాకిరెడ్డి పూర్ణిమ, బత్తుల ప్రసాద్, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, కాశీన జయనాధ్, భాస్కర్ల రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ వేలిగట్ల లక్ష్మణరావు, దింషా బాబు,గెల్లా మీనా కుమారి,మట్టపర్తి భాస్కర్,కాట్రు శ్రీను బాబు, దేశనీడి శ్రీనివాస్,సలాది సాయి పుల్లయ్య నాయుడు, కుసుమే సూర్య మోహన్ రావు,నామాడి తారక్, దానాకొండా పొట్టియ్య,పట్నాల రమణ, అనుపోజు శ్రీనివాస్, పేమ్మిరెడ్డి సురేష్, తిక్కరెడ్డి త్రినాధ్, ఒంటెద్దు స్వామి, కోటిపల్లి రాంబాబు, సరేళ్ళ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలి.. సర్పంచి శాంతికుమారి..



**అంబాజీపేట, మే 09, ప్రభాతవార్త** : ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని గుర్తించి దానిని నిర్మూలించెందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. మాచవరం పంచాయతీ కార్యదర్శి జి.వి.వి.కుమార్ అధ్వ్యంలో ప్లాస్టిక్ వాడకం, వాటి అనార్థాలపై అవగాహణ కార్యక్రమం, ప్లాస్టికన్ను నిషేదించాలంటూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంత కుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ కావడంతో ఇప్పటికే పర్యావరణ సమతుల్యత దెబ్బతిందని ఇప్పటికే శాస్త్రవేత్తలు పలు దపాలుగా హెచ్చరించారని, కాలుష్య రహిత, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా ప్రజల్లో చైతన్యం కల్గించడానికి ప్రతీ ఒక్కరూ ముఖ్యపాత్ర వహించాలన్నారు. అనంతరం ప్లాస్టిక్కు నియంత్రించాలంటూ నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు మట్టా పార్వతి,ఉప సర్పంచ్ సుంకర పేరయ్యనాయుడు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది,వలంటీర్లు, స్థానికులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతుల పరిష్కారమే జగనన్నకు చెబుదాం లక్ష్యం

**అలమూరు మే 9, ప్రభత వార్త:** ఇప్పటికే ఉన్న స్పందనతో పాటు జగనన్నకు చెబుదాం పేరుతో మరో కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చింది. గ్రామస్థాయిలో వివిధ ప్రజా సమస్యల పరిష్కార దిశగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేటట్టుగా ఈ వ్యవస్థను రూపొందించారు.ఈ మేరకు మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల పరిధిలో ఉన్న ప్రతీ గ్రామంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న సందర్భంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు మరింత మెరుగ్గా పరిష్కారం చూపించేందుకు వీలుగా 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు. అనంతరం ఆయా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను ఏ సమయంలోనైనా చెప్పుకోవడానికి 1902 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాన్ని గమనిస్తే సంక్షేమ పథకాలు అభివృద్ధి,వైయస్సార్ పెన్షన్ కానుక, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ సేవలు పొందడంలో అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదులు చేయవచ్చని, అలాగే రెవెన్యూ సమస్యలపై కూడా సీఎం జగన్ కు మొరపెట్టుకోవచ్చని తెలియజేసి ఈ అవకాశాన్ని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు,ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు,వైసిపి నాయకులు,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

### రైతుల అండగా

### తెలుగుదేశం పార్టీ భారీ ర్యాలీ

మా పంట మునిగింది పరిహారం ఇవ్వండి అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు, కరప మండలం తాహాసిల్దార్ కార్యాల యంలో అర్ ఐ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ ఏం సి చైర్మన్ కర్రి వెంకటరాజు, వాసిరెడ్డి ఏసుదాసు, పేరాబత్తుల రాజశేఖర్, శ్రీనివాస్ బాబా అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మహారాజశ్రీ కాకినాడ 2వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

**E.P. 31/2022 in O.S. 537/2004**

Between :
**PILLALA NARAYANA DAS**
...Decree Holder
and
**SINGIREDDY RAMA SUBRAHMANYAM**
S/o. Radha Krishna,
D.No. 2-12-18, Tripura Nilayam,
Opp. Venkateswara Swamy Temple Street,
Venkat Nagar, Kakinada.
...Judgement Debtor

పై నెంబరు డిక్రీ అమలు దావాలో కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 26-06-2023వ** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

**అద్దేపల్లి మురళీధర్,** DHr తరపు అడ్వకేట్
కాకినాడ, ప్రతాప్ నగర్, కాకినాడ
ది.06-05-2023 సెల్: **9849170270**

## స్తంభాన్ని ఢీకొని వ్యక్తి మృతి

### వాడపల్లి గ్రామంలో ఘటన

**ఆత్రేయపురం, మే 9, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో బైక్ తో ఓ వ్యక్తి అతివేగంగా ప్రయాణిస్తున్నాడు. అయితే అక్కడ కూర్చోవడానికి వేసుకున్న సిమెంట్ స్తంభాన్ని ఢీ కొట్టి మృతిచెందాడు. ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామం దళితవాడకు చెందిన పోలుమాటి మహేష్ కుమార్ (35) మంగళవారం గ్రామస్తులు కూర్చోవడానికి వేసుకున్న స్తంభాన్ని బైక్ తో అతివేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో అతని తలకు బలమైన గాయాలు అయ్యాయి. అంబులెన్స్ సహాయంతో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ తెలిపారు.

## గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు

### డా. యస్. శ్రీ రాణి



**రాజానగరం మే 9 (ప్రభాత వార్త) :** రాజానగరం మండలం పాలచర్ల గ్రామంలో పి.హెచ్.సి నందు ప్రతినెల తొమ్మిదో తేదీన గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్ శ్రీ రాణి తెలియజేశారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈ పి.హెచ్.సి పరిధిలో పది గ్రామాలకు సంబంధించి ప్రతి గర్భిణీలకు హెచ్.బి శాతం,బిపి, షుగర్ థైరాయిడ్ రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని అంతే కాకుండా స్కానింగ్ అవసరమైన వారికి స్కానింగ్ లు చేయబడుతుందన్నారు మంగళవారం జరిగిన క్యాంప్ లో సుమారు 60 మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు పదిమంది గర్భిణీలకు స్కానింగ్ చేయడం జరిగిందన్నారు. ప్రతి గురువారం ప్రత్యేక గైనకాలజిస్ట్ వచ్చి పరీక్షలు నిర్వహించి ప్రత్యేక వైద్యం చేస్తున్నారన్నారు పీహెచ్ సి కి వచ్చిన గర్భిణీలకు వేమగిరి చంటియ్య కుమారుడు శివకృష్ణ భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ బివివి రమణ,భవాని,సిహెచ్ఓ లు,ఎ యన్ ఎం లు,ఆశ వర్కర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## 100 మందికి కళ్లజోళ్లు పంపిణీ



**కడియం,మే9 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ కడియం - రాజమండ్రి హార్టికల్చర్ ఆధ్వర్యంలో మంగళవారం 100 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేసారు. గత కొన్ని రోజుల క్రితం సత్యదేవా నర్సరీ లో లయన్స్ క్లబ్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం నందు వైద్యులు గుర్తించిన 100 మందికి కళ్లజోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పుల్లా ఆంజనేయులు (అబ్బులు) మాట్లాడుతూ, తమ క్లబ్ ద్వారా రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు బొర్సు సుబ్బారాయుడు,పుల్లా చిన సత్యనారాయణ,నక్కా అమ్మిరాజు, పుల్లా వీరబాబు,పుల్లా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా వెంకన్న రథోత్సవము



**అమలాపురం రూరల్, మే 9, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక బిళ్ళ వారి వీధిలో వేంచేసియున్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సములో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవం అంగ రంగ వైభవోపేతంగా సాగింది. బిళ్ల విశ్వేశ్వరరావు, లక్ష్మీ కుమారి దంపతులు కొబ్బరికాయ కొట్టి స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా అలంకరించిన పెద్ద శేష వాహనంపై స్వామి, అమ్మవార్లను గోవింద నామ స్మరణల మధ్య ఉత్సాహభరితంగా పురవీధులలో ఊరేగించారు. అత్యధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి మంగళ హారతులు పట్టారు. ఈ రథోత్సవములో తాడేపల్లిగూడెం ధనరాజ్ బృందం చే కాంతార శక్తి వేషాలు, కోరుకొండ వారిచే వెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల వేషధారణలతో వెంకన్న జీవిత చరిత్ర భక్తి పాటలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారి గజవాహనం, గరుత్మంతుని, హంస వాహనాలు ఆకట్టుకున్నాయి. శ్రీ శ్రీనివాస బాలమిత్ర సంఘం ప్రతినిధులు చింతపట్ల బాబు, బిల్లా విశ్వేశ్వరరావు, అంకం పెదరాజు, లక్కింశెట్టి ఫణి రాజు, అంకం వెంకటేశ్వరరావు, కాశిన ప్రసాద్, ఓలేటి నాగరాజు, అంకం గిరి,బీరక భద్ర రావు, బల్ల సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పులబాధతో ఆత్మహత్య

**సీతానగరం మే 9 ప్రభాతవార్త :** మండలంలో చినకొండేపూడి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన కొల్లి రాజు(32)ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల అప్పుల బాధ ఎక్కువై తీర్చే పరిస్థితిలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు తెలిపారు. ఆర్థికపరిస్థితులు మెరువుపడతాయని మరింత అప్పుచేసి భార్యను విదేశానికి పంపాడు. అక్కడ ఉండలేని పరిస్థితుల్లో భార్య వచేస్తానని చెప్పడం , అప్పులు ఇతర కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. హెడ్ కానిస్టేబుల్ గోవిందరాజు కేసు నమోదు చేయగా మృతదేహాన్ని పంచనామ నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం

**మామిడికుదురు.మే09 ప్రభాతవార్త :** మండలం లోని లూటుకుర్రు గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం మంగళవారం సర్పంచ్ అడబాల తాతకాపు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో గ్రామంలోని పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా వాటర్ ట్యాంక్, పీపులైను గురించి చర్చించి తీర్మానించారు. ఉప సర్పంచ్ కోట బ్రహ్మానందం,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సూర్యనారా యణ రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనాలి

- మంత్రి, కలక్టర్‌లు రైతుల గోడు పట్టించుకోవాలి
- పంట నష్టం ఎకరాకు 25 వేలు ఇవ్వాలి : టిడీపీ ధర్నా



**అమలాపురం టౌన్, మే 09 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం అకాల వర్షాలు వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన, తేమ ఉన్న, ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం కొనాలని కోరుతూ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన అమలాపురం రూరల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మెట్ల రమణబాబు, డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టమహాలక్ష్మి ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం ఆనందరావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరార ఇవ్వాలని తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన, తేమ ఉన్న ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఇంతవరకు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ రైతుల వద్దకు వెళ్లి ఏ రైతును పరామర్శించిన పాపాన పోలేదని స్థానికంగా ఉంటున్న కలెక్టర్ కూడా ఏ పొలానికి పోలేదని ఏ రైతును పరామర్శించలేదని ఏ పొలాన్ని పరిశీలన చేయలేదని కలెక్టర్ గారిని విశ్వరూప్ గారిని ఒకటే కోరుతున్నాం, అయ్యా విశ్వరూప్ గారు సాక్షిలో వచ్చే కథనాలను చూసి మీరు నిజమని నమ్మవద్దని ఒక్కసారి రైతులు కల్లెలో లోకి వెళ్లి ఎంతో మంది రైతుల గోడు వినాలని, అలాగే నిన్న వ్యవసాయ అధికారులు ఉప్పలగుప్తం మండలంలో పర్యటించారని కానీ రైతులకు ధర చెప్పకుండా ధాన్యని సేకరిస్తున్నారని, ఇది చాలా దుర్మార్గమని వెంటనే తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన,తేమ ఉన్న ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని, రైతులకు రవాణా ఛార్జ్ లు చెల్లించాలని, హమాళీ చార్జీలు కూడా చెల్లించాలని, పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి 25 వేల రూపాయలు చెల్లించాలని, ఎటువంటి షరతులు లేకుండా పూర్తిగా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, రైతులకు వెంటనే ధాన్యం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికి తీవ్ర నష్టం వాటిని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టమహాలక్ష్మి ప్రభాకర్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం పై ప్రభుత్వం వెంటనే కమిటీ నిర్మించి రైతులకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు,తిక్కరెడ్డి నేతాజీ, యాళ్ల గంగాధర్ రామారావు, కర్రి రామస్వామి,నల్లా స్వామి,మాకిరెడ్డి పూర్ణిమ,రాజులపూడి వెంకటేశ్వరరావు,వలవల శివరావు,బత్తుల ప్రసాద్,కౌన్సిలర్లు అబ్బిరెడ్డి చంటి,భాస్కర్ల రామకృష్ణ,దున్నాల దుర్గ,ఆశెట్టి ఆదిబాబు,మందా గెద్దెయ్య,బొర్రా ఈశ్వరరావు,కాశీన జయనాథ్, కుసుమ, సూర్యమోహన్ రావు,కుంచె వెంకన్న బాబు,అధికార బాబ్జి,వై.వి,కాట్రు శ్రీను, యాళ్ళ జగ్గారావు, బాబు, పట్నాల రమణ, బోనం సత్తిబాబు,నామాడి తారక్,దేశనీడి శ్రీనివాస్, తిక్కిరెడ్డి త్రినాథ్, చింతలపూడి సత్తిబాబు, వంటెద్దు స్వామి,జయంతి సురేష్, ఈతకోట నాగేశ్వరావు,గుమ్మళ్ళ చిన్న, కొప్పుల బాబి,మట్టపర్తి సాయిబాబు,నల్లా మల్లిబాబు,గిడ్ల వెంకటేష్,ముత్త బత్తుల రమణ, పెరూరి విజయలక్ష్మి,గెద్దాడ సత్యవతి,కైరం సత్తిబాబు,నంద్యాల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపి ప్రభుత్వం లో రైతుకు తీవ్ర అన్యాయం జరుగుతుంది : మాజీమంత్రి గొల్లపల్లి



**మలికిపురం మే 9 (ప్రభాతవార్త) :** వైస్సార్సీపీ ప్రభుత్వంలో రైతుకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మల్కిపురం మండల పార్టీ అద్యక్షులు అడబాల యుగంధర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో రైతులు సర్వనాశనం అయిపోయారని, దీనికి కారణాలు ప్రభుత్వ వైఫల్యాలు అనేకం ఉన్నాయని, సమయానికి సంచులు అందజేయకపోవటం, సమయానికి రైతుల తరపున ఇన్సూరెన్స్ ఇవ్వకపోవడం, గిట్టుబాటు ధర చెల్లించకపోవటం రైతుని అన్నీ విధాల ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ఇటీవల పాడయిపోయిన చేలకు పంట నష్టం అంచనా వేసి త్వరిత గతిన పరిహారం చెల్లించాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగు మారిన, ధాన్యాన్ని మద్దత్తు ధరతో కొనుగోలు చెయ్యాలి, నాణ్యత కోల్పోయిన వివిధ పంటలను కొనుగోలు చెయ్యాలి, నష్టపోయిన వరి, మొక్క జొన్న రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, మిర్చి, అరటి, మామిడి రైతులకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, రాయితీ పై విత్తనాలు అందజేసి రైతులను ఆదుకోవాలని, పిడుగు పాటు కు గురై మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల పరిహారాన్ని అందజేయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ రైతుని మోసం చేస్తూ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మోటర్లకు మీటర్లు బిగించి, క్రాఫ్ లోన్స్ కు వడ్డీలు వసూలు చేస్తూ, గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన సబ్సిడీ లను పూర్తిగా ఎత్తి వేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్, ముదునూరి చిన బాబు రాజు, అడబాల సాయి బాబు, అడబాల యుగంధర్, జంపన సత్యనారాయణ రాజు, రాపాక నవరత్నం, పిండి సత్యనారాయణ, బొక్కా గోవింద్, గొణిపాటి రాజు, చాగంటి స్వామి, కాండ్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, కందికట్ల నిర్మల, సర్పంచ్లు చెల్లుబోయిన హెలీనా హరికృష్ణ, కడలి దుర్గాదేవి, అడబాల రమాదేవి, మట్టపర్తి లక్ష్మి, కొత్తపల్లి విజయలక్ష్మి, అడబాల శేషారావు, కొమ్మోజు హరీష్ మాస్టర్, సర్పంచ్ లు రాపాక అనంద్ కుమార్, యెనుముల నాగు, పితాని సూరిబాబు, కాండ్రేగుల రాము, జిల్లెళ్ల బాబూప్రసాద్, చిట్టూరి సంతోష్, ఉల్లంపర్తి భాస్కరావు, అడబాల నాని, కట్టా వెంకటరమణ, కడలి కిషోర్, గుత్తుల ఉమా, అల్లూరి రామరాజు, అల్లూరి శరత్ రాజు, రుద్రరాజు బంగార్రాజు, గుబ్బల నూకాలు, మహమ్మద్ భాషా, వాడపల్లి సాయి, చిటికెల వెంకన్న, ఓగూరి సూరిబాబు, బోనం గంగరాజు, బోనం వరప్రసాద్, కట్టా బాబులు, గుద్దటి చిట్టబ్బాయ్, కడలి నాగేశ్వరరావు, కొల్లబత్తుల గోపాలకృష్ణ, సాగిరెడ్డి బాబులు, మంద బాబూరావు, ఆకుల దుర్గారావు, చిట్టాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొండలు రియల్ఎస్టేట్ కోసమా



**సీతానగరం మే 9 ప్రభాతవార్త :** రఘుదేవపురం, నల్గొండ గ్రామ పరిధిలో కల కొండలు అక్రమారు?లకు అడ్డాగా మారాయని బర్ల బాబూరావు అన్నారు. సీతానగరం లో విలేకర్లతో మాట్లాడుతూ పేరంటాలమ్మ గుడి ప్రక్కనుంచీ కొండను తవ్వుకుపోయి వెంకటనగరం వద్ద వంద ఎకరాల్లో కొండ గ్రావెలను నింపుతూ సొమ్ములు చేసుకుంటున్నారని అన్నారు. ఈ విధంగా కొండలు మాయమవుతూన్నాయని అన్నారు. ఏ విధమైన అనుమతులు లేకుండా కొండలు మాయమైన అధికారులు పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అదికూడా అర్ధరాత్రి మాత్రమే రవాణా చేస్తూ ప్రభుత్వాదాయాన్ని, ప్రకృతిని నాశనం చేస్తూన్నారని అన్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన వారినుంచీ అపరాధ రుసుము వసూలు చేయడం మళ్లీ ఈ విధమైన గ్రావెల్ ఎగుమతులు జరువకుండా నియంత్రించాలని అన్నారు. దేవాలయం శిదిలమైపోయే పరిస్థితులు ఉన్నాయని కావున ఆలయాన్ని కూడా పరిరక్షించాలని డిమాండ్ చేస్తూన్నట్లు బర్ల బాబూరావు తెలిపారు.

## అటవీశాఖ అధికారుల ప్రత్యేక సమావేశం



**గోకవరం,మే 9 ప్రభాత వార్త :** అటవీశాఖ అధికారులు సిబ్బందితో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం గోకవరం రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి దుర్గా కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అటవీ ప్రాంతంలో తిరిగేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అటవీ సంపద అభివృద్ధికి ఏ విధమైన పద్ధతులు పాటించాలి అనే విషయాలు వివరించారు. ఎంత విస్తీర్ణంలో అటవీ ప్రాంతం ఉంది, ప్రాజెక్టు కారణంగా ఎంత అటవీ ప్రాంతానికి నష్టం వాటిల్లింది అనే వివరాలు అందరు సిద్ధంగా ఉంచుకోవాలని రేంజ్ అధికారి దుర్గా కుమార్ సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని, అందరు కలిసి అటవీ ప్రాంతాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. వన్య ప్రాణుల విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అటవీ ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. మొక్కలు పెంపకం, అటవీ ప్రాంతంలో చేపట్టవలసిన పనులు గురించి చర్చించారు.

## మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయాలి : రైతుల కష్టాలు తీర్చాలి

### టిడిపి తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల

**రావులపాలెం, మే 09 ( ప్రభాతవార్త) :** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ డిమాండ్ చేసారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు సూచనల మేరకు మంగళవారం అకాల వర్షాలతో పంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రావులపాలెంలో టీడీపీ నాయకులు నిరసన చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. రైతులను దోచుకుంటున్న దళారులకు అడ్డుకట్ట వేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని, న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని ఆకుల రామకృష్ణ స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు జక్కంపూడి వెంకటస్వామి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కేతా శ్రీనివాసరావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు యర్రంశెట్టి బుజ్జి, పార్టీ జిల్లా కార్యదర్శి మాసాబత్తుల ఆనందరావు, గుబ్బల వెంకటరమణ, గుర్రాల నాగభూషణం, పడాల బుల్లి కొండారెడ్డి, సిద్దిరెడ్డి శ్రీను, మానే గోవిందు, మిర్యాల రాము, పమ్మి శ్రీరామమూర్తి, సాధనాల శ్రీను, సాధనాల సత్యనారాయణ, వైట్ల ప్రసాద్, అత్తిలి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి రామకృష్ణ, కట్టా శ్రీను, కే.అమ్మన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులను అభినందించిన మంత్రి విశ్వరూప్



**అమలాపురం,మే9,ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పదోతరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ చూపిన సర్ సివి రామన్ స్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన వారిని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ అభినందించారు. స్కూల్ ఫస్ట్ 590 మార్కుల సాధించిన ఎం దీప్తి మాధురిని మంత్రి ప్రత్యేకంగా అభినందించి మంచి ఫలితాలు సాధించిన సర్ సివి రామన్ స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు ,ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ ,వైస్ ప్రిన్సిపాల్ పెద్దిరాజు, ఆర్ సత్య కుమార్ ను హెచ్ఎం పి వి ఎస్ ఎన్ను,ఉపాధ్యాయ బృందాన్ని మంత్రి అభినందించారు. అలాగే అత్యధిక మార్పులు సాధించిన ఇతర విద్యార్థులను కూడా అబనందనలు తెలిపారు.

## బద్రీనాథ్ కేదార్నాథ్‌లో తెలుగుదేశం జెండా



**కోరుకొండ మే 9 (ప్రభాతవార్త)** బద్రీనాథ్ కేదార్నాథ్ యాత్రకు వెళ్లి ఆ ప్రాంతంలో తెలుగుదేశం జెండాను నిలబెట్టి వచ్చిన కోరుకొండ మండలం కాపవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలగం శెట్టి శ్రీను. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ఆయన తెలుపుతూ, శ్రీను దంపతులు చార్ ధామ్ యాత్రలో పాల్గొని తెలుగుదేశంపార్టీ జెండాను రెపరెపలాడించామని, వచ్చే 2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, రాజానగరంఎమ్మెల్యే గా పెందుర్తి వెంకటేష్ విజయం సాధించిందాలనిటీడీపీ జెండాను తనతో కేదార్ నాథ్, బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రి ఆలయాలకు తీసుకువెళ్ళి దర్శనం చేసుకున్నట్లుతెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ భారీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, రాజానగరం ఎమ్మెల్యేగా పెందుర్తి వెంకటేష్ విజయం సాధిస్తారని తెలగంశెట్టి శ్రీను ధీమా వ్యక్తం చేసారు.

## చెరువు పూడికతీత పనులు ప్రారంభం



**సఖినేటిపల్లి,మే 09,ప్రభాత వార్త :** మండలంలోని అంతర్వేది కర గ్రామానికి చెందిన ప్రకాశపురం చెరువును ఆజాద్ క అమృత్ సరోవర్ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా సుమారు 8 లక్షలతో పూడికతీత పనులను మంగళవారం రాజోలు శాసనసభ్యులు రాపాక వరప్రసాద రావు ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరా మల్లికార్జునరావు,అంతర్వేది సర్పంచ్ కొండా జాన్ బాబు,వైసీపీ నాయకులు కే ఎస్ ఎన్ రాజు,జానా బాబ్జి,కుసుమ చంద్రశేఖర్,గెడ్డం అమ్ములు పాల్గొన్నారు.

## ఎస్ఐ సురేంద్ర కి అభినందనలు



**మలికిపురం,మే09,ప్రభాత వార్త:** మల్కిపురం ఎస్ఐగా సురేంద్ర బాధ్యతలు చేపట్టిన సందర్భంగా లక్కవరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు ఎస్ఐని కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ గ్రామము లో విద్యార్థులు బైక్ లపై అధిక వేగం తో ప్రయాణిస్తున్నారని, అంతే కాకుండా చాల మంది విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్సులు లేవని వారందరిని కట్టడి చేసి,అవగాహణ కల్పించాలని కోరారు.

## మణికంఠ రాథోడ్ పై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ నాయకుడు రుద్రరాజు డిమాండ్

**మలికిపురం, మే 09,ప్రభాతవార్త :** రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాథోడ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మలికిపురం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సురేంద్రకు పిసిసి సభ్యుడు రుద్రరాజు గోపాలకృష్ణన%శీ% రాజు వినతిపత్రం అందజేశారు. కర్ణాటకలో బిజెపి ఓటమి చెందుతుందని అనుమానం వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకులపై లేనిపోని ఆరోపణలు చేయడం బిజెపికి తగదని రుద్రరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ చిలకపాటి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పెచ్చెట్టి శివశంకర్, బొల్లి గర్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రామదేవతల జాతర తీర్థ మహోత్సవం

**కాత్రేనికోన, మే9(ప్రభాతవార్త) :** చేయ్యేరు గ్రామంలో చరిత్ర కలిగిన గ్రామ దేవతలు శ్రీదాచులమ్మతల్లి, శ్రీమరిడమ్మ తల్లి,శ్రీ ముత్యాలమ్మతల్లి అమ్మవార్ల జాతర తీర్థ మహోత్సవాలు 15రోజుల నుండి కమిటీఅద్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు. మంగళవారం అమ్మవార్ల ఆశీర్వాదాలతో ఘనంగా ముగించారు.ఈ 15 రోజులు రాత్రి ఘటాలను పురవీధుల్లో ఊరేగించి అమ్మవార్ల ఆలయానికి చేరుకున్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి వేలసంఖ్యలో భక్తులు వచ్చారు. కోలాటాలు, గరగ నృత్యాలు, ఇతర కళాప్రదర్శనలు, సంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి, ఎటువంటి సంఘటన జరగకుండా కమిటీ వారు చర్యలు తీసుకున్నారు.అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు , నంద్యాల పెద్దకాపు, నంద్యాల వెంకటేశ్వరరావు, నంద్యాల తాతాజీ, నంద్యాల బాబి,నంద్యాల శివాజీ, నంద్యాల సత్యంకాపు, త్సవటపల్లి బి వి నారాయణస్వామి, నంద్యాల సురేంద్ర, గాలిదేవర దొరబాబు, నామ వెర్రిబాబు,గాలిదేవర పట్టాభి, సుదా బాబురావు,కాయల బలరాం ,తదితరులు పాల్గొన్నారు

## ఆత్రేయపురం చిన్న పేటలో మహిళ హత్య

**ఆత్రేయపురం, మే 9, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం చిన్న పేటలో నక్క మహాలక్ష్మి (50) అనే వివాహిత మహిళ దారుణ హత్యకు గురైంది. దీనిపై రావులపాలెం సిఐ ఎన్ రజిని కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక ఎస్సై సిహెచ్ సుధాకర్ తెలిపారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి... ఆత్రేయపురం చిన్న పేటలో నక్క మహాలక్ష్మి వ్యవసాయ పనులు చేసుకుని జీవనం సాగించేది. రెండు పోర్షన్లు గల ఇంటిలో ఒక పోర్షన్ లో ఈమె ఉంటున్నారు. రెండు పోర్షన్లో ఆమె కొడుకు కోడలు ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానికుల ఫిర్యాదు మేరకు ఆత్రేయపురం పోలీసులు ఆమె ఇంటిని తెరచి చూడగా మృతురాలు నక్క మహాలక్ష్మి ముఖంపై రక్తపు గాయాలతో చేతులు మెలితిరిగి శవమై కనబడింది. దీనిపై కేసు నమోదు చేసి కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ తెలిపారు.

## మామిడాడ పంచాయతీకి రూ. 50వేల అభివృద్ధి ప్రణాళిక అవార్డు

**పెదపూడి, మే 9, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామపంచాయతీకి అభివృద్ధి ప్రణాళిక అవార్డు రూ. 50వేలు వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి సముదాయపాలెపు యశ్వంత్ కుమార్ మంగళవారం తెలిపారు.



ఈ సందర్భంగా యశ్వంత్ కుమార్ మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధిపై ప్రణాళికలు సక్రమంగా అమలు పరచడంతో మామిడాడ గ్రామపంచాయతీకి అవార్డు లభించిందని పేర్కొన్నారు. ఈ అవార్డుతో తమపై బాధ్యత పెరిగిందన్నారు. గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు నిర్విరామ కృషి చేస్తామని తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ కేత తులసి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ లంకా మున్ని, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు ద్వారంపూడి పద్మ వెంకటరెడ్డి ( చింతపండు), కర్రీ శ్రీ వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటిసి సత్తి భగవాన్ రెడ్డి, చింత దొరబాబు, ద్వారంపూడి వెంకటరెడ్డి ( చాంబర్ ) తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

## అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేస్తాం

బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయికుమార్ యాదవ్

**శంఖవరం మే9,ప్రభాతవార్త:** ప్రత్తిపాడు నియోజకవర్గంలో జరుగుచున్న అక్రమ మైనింగ్, మైనింగ్ లారీల రవాణాతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నివారణ చర్యలను బిజెపి చేపడుతుందని బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుండల సాయికుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని కత్తిపూడిలో 5వ రోజు ఛార్జ్ షీట్ కార్యక్రమాన్ని సాయికుమార్ మంగళవారం ప్రారంభించారు. బిజెపి ఛార్జ్ షీట్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన అక్రమ మైనింగ్, వాటిని రవాణా చేస్తున్న వాహనాలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, వీటిని అడ్డుకట్ట వేసేందుకు బిజెపి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సాయికుమార్ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సింగిలిదేవి సత్తిరాజు, మండల అధ్యక్షుడు కొయ్యా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి లోవరాజు, పార్టీ నేతలు రేఖా నాగేశ్వరరావు, కుండల అప్పారావు, మచ్చర్ల శ్రీనివాస్, ఒమ్మి గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మామిడికుదురు.మే09 ప్రభాతవార్త :** మామిడకుదురు మండలంలోని పాశర్లపూడిలంక శ్రీ బొరుసు తిరుపతయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 80 శాతం



ఉత్తీర్ణత సాధించి పాఠశాలను ప్రథమ స్థానంలో నిలిపినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఎస్.దుర్గాప్రసాద్, మొదటి సహోపాధ్యాయురాలు కె.వి.విజయలక్ష్మి లను గ్రామ సర్పంచ్ తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు,బొరుసు గోపాలకృష్ణ, పితాని వెంకటేశ్వరరావు తదితరులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : టీడీపీ డిమాండ్

**మామిడికుదురు.మే09 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల డిప్యూటీ తహశీల్దార్ కు అందించారు.ఈసందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు లు మాట్లాడుతూ పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి,రంగు మారిన ధాన్యానికి సైతం మద్దతు ధర చెల్లించి కొనుగోళ్లు చెయ్యాలన్నారు.నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతులకు రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని, రైతులకు రాయితీ పై విత్తనాలు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు,వర్ధినేని వెంకట రామయ్య,ఈలి శ్రీనివాస్,చుట్టుగుల్ల కిషోర్, వాసంశెట్టి శంకర్రావు,జాలెం సుబ్బారావు,ఉండ్రు శ్రీరామారావు, ఇంటి గణపతి,పెచెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## రైతులకు పరిహారం చెల్లించాలి

**కొత్తపేట మే 9 (ప్రభాత వార్త) :** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు ఎంతగానో నష్టపోయారు. ధాన్యం తడిచిపోయింది. సకాలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదు. రైతుల యొక్క దీన పరిస్థితి చూసి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు వద్దకు వెళ్లి పరామర్శించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆదేశాలు ఇచ్చారు. ఆదేశాలను అనుసరించి కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యానందరావు పిలుపుమేరకు కొత్తపేటలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు తో కలిసి కొత్తపేట మండల టిడిపి నేతలు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తడిసిన ,మొలకెత్తిన ధాన్యానికి ఎటువంటి నిబంధన లేకుండా ప్రభుత్వం తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రాష్ట్రంలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్ష లతో వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోడం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజుల తరబడి కురుస్తున్న భారీ వర్షాలతో నియోజకవర్గంలో పంటలు నీటిలో నాని నష్ట తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ధాన్యంతో పాటు మొక్కజొన్న, పసుపు, మామిడి, అరటి, ఇతర ఉద్యాన పంటలు బొప్పాయి, దెబ్బతిని రైతులు కోలుకోలేనీ విధంగా దెబ్బతిన్నారు.



వర్షాలతో మాగాళ్లలో నీరు నిలవడంతో ధాన్యాన్ని పొలం నుంచి రోడ్డుపైకి చేర్చుటకు రైతులు అధికమొత్తం ఖర్చు చేయాల్సిన పరిస్థితి.1. పంట నష్టం అంచనా వేసి త్వరితగతిన పరిహారం అందించాలి.2.అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.3. నాణ్యత కోల్పోయిన వివిధ పంటలను కూడా కొనుగోలు చేయాలి.నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతుకు ఎకరాకు రూ.30 వేల కొప్పున పరిహారం అందజేయాలి. రాయితీపై విత్తనాలు అందజేసి రైతులను ఆదుకోవాలి కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనువాసు, ధర్నాల రామకృష్ణ ముత్యాల బాబ్జి ,గుబ్బల మూర్తి,బండారు సత్తిబాబు బూసి భాస్కరరావు రెడ్డి శ్రీనివాస్, పల్లి ఏసు, మిద్దె ఆదినారాయణ, దేవపాటి వెంకటేశ్వరరావు, కముజు వెంకటేశ్వరరావు, అద్దంకి చంటిబాబు, చోడపనిడి భాస్కరరావు,బూసి విష్ణు చీకట్ల అబ్బులు, పప్పుల బుజ్జి గనిశెట్టి వీరేష్,చోడపనిడి బాబు, సిద్ధ బత్తుల బహుదూర్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ రైతులకు అండగా నిలిచేందుకు పవన్ కళ్యాణ్ రాక

**కొత్తపేట మే 9 (ప్రభాత వార్త)** కొత్తపేట మండలం అవిడిలో రైతులను పరామర్శించనున్న పవన్ కళ్యాణ్.

-నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు. గత వారం పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన వారి రైతులను పరామర్శించేందుకు జనసేన



పార్టీ అధినేత పవన్ కళ్యాణ్10న కొత్తపేట నియోజకవర్గానికి విచ్చేస్తున్నారు. కొత్తపేట మండలం అవిడి గ్రామంలోని రైతులను పవన్ కళ్యాణ్ నేరుగా కలుసుకుని వారి కష్టాలను తెలుసుకోనున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లను చేపట్టారు. బుధవారం ఉదయం మధురపూడి విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్ దిగుతారని తదుపరి అక్కడి నుంచి నేరుగా కొత్తపేట నియోజకవర్గానికి రోడ్డు మార్గంలో రానున్నట్లు బండారు శ్రీనివాస్ తెలిపారు. ఆలమూరు మండలం మడికి నుంచి జొన్నాడ, రావులపాలెం, కొత్తపేట మీదుగా అవిడి గ్రామం చేరుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ర్యాలీ మడికి గ్రామం నుంచి జరుగుతుందని చెప్పారు. పవన్ కళ్యాణ్ స్వాగత ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బండారు శ్రీనివాస్ కోరారు.

## సమీక్షలో అక్రమ లేఅవుట్లను వదిలేశారు

### స్పందన ఫిర్యాదులు : కోర్టు కేసులపైనే రివ్యూ

**అమలాపురం రూరల్, మే 9, (ప్రభాత వార్త):** అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈఓపీఆర్డీ, పంచాయితీ కార్యదర్శుల సమీక్షా సమావేశంలో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ లేవుట్ల అంశాన్ని గాలికి వదిలేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పంచాయితీ అధికారి మధుసూదన్ పలు అంశాలపై మాట్లాడారు. స్పందన, జగనన్నకు చెబుదాం, చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు, త్రాగునీరు, ఇంటిపన్నులపైనే ప్రధానంగా చర్చించారు. కానీ ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయలు గండి కొడుతున్న అక్రమ లేఔట్ లపై అంత సుదీర్ఘంగా చర్చించకపోవడం విశేషం. జిల్లాలో ఎక్కడబడితే అక్కడ పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్న అక్రమ లేఅవుట్లపై ఏ



విధమైన చర్యలు తీసుకున్నారని గాని, ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గాని సమీక్షలో ప్రస్తావించలేదు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూర్చే లేఔట్ల అంశాల కన్నా ఇతర అంశాలపైనే సమీక్ష సాగింది. ఈ సమీక్షలో డీఎల్పీఓ బొజ్జిరాజు, ఈఓపిఆర్డీలు మల్లికార్జున రావు, మంగాదేవి, శివరామకృష్ణయ్య, మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దొంతుకుర్రు మరిడమ్మ తీర్థం

**కాట్రేనికోన, మే9(ప్రభాతవార్త) :** మండల పరిధిలోని దొంతికుర్రు గ్రామంలో వేంచేసియున్న మరిడమ్మ అమ్మవారితీర్థ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. సోమవారం జాతర ఘనంగా నిర్వహించారు. జాతరకు భారీ ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.అమ్మవారిని దర్శించుకునేందుకు మండల పరిధిలోని నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి సన్నిధికి తరలిరావడంతో కమిటీ వారికి అసౌకర్యం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జాగరణ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక



కార్యక్రమాలలో బాణాసంచా కాల్పులు,గరగ నృత్యాలు,తీన్ మార్ డప్పులు, కేరళ డప్పులు,కాళీకా వేషాలు, కాంతారా వేషధారణలో చూపరులను ఎంతగానో అలరించాయి.మంగళవారం జరిగిన తీర్థమహోత్సవానికి మండల పరిధి నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

## రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వంనడుస్తోంది

### మాజీమంత్రి గొల్లపల్లి ధ్వజం

**సఖినేటిపల్లి,మే09,ప్రభాత వార్త :** రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు.సఖినేటిపల్లి తహశీల్దార్కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో రైతులు సర్వనాశనం అయిపోయారని, దీనికి కారణాలు ప్రభుత్వ సమయానికి సంచులు అందజేయకపోవటం, సమయానికి రైతుల తరఫున ఇన్సూరెన్స్ ఇవ్వకపోవడం, గిట్టుబాటు ధర చెల్లించకపోవటం అన్నారు. రైతుని అన్నీ విధాల వైస్సార్సీపీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు.రంగు మారిన, ధాన్యాన్ని మద్దత్తు ధరతో కొనుగోలు చెయ్యాలి, నాణ్యత కోల్పోయిన వివిధ పంటలను కొనుగోలు చెయ్యాలి, నష్టపోయిన వరి, మొక్క జొన్న రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, మిర్చి, అరటి, మామిడి రైతులకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, రాయితీ పై విత్తనాలు అందజేసి రైతులను ఆదుకోవాలని, పిడుగు పాటు కు గురై మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల పరిహారాన్ని అందజేయ్యాలని ఆయన డిమాండ్



చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ రైతుని మోసం చేస్తూ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మోటర్లకు మీటర్లు బిగించి, క్రాఫ్ లోన్స్ కు వడ్డీలు వసూలు చేస్తూ, గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన సబ్సిడీ లను పూర్తిగా ఎత్తి వేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్, తాడి సత్యనారాయణ, చాగంటి స్వామి, కాండ్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, మట్టపర్తి లక్ష్మి, కొత్తపల్లి విజయలక్ష్మి, రావి ధర్మ రాజు, ఆయినవిల్లి సత్యనారాయణ, అంతేర్వేది పాలెం పుల్లయ్య,కౌరు శ్రీను,ఆయనవిల్లి ఏడుకొండలు, పోతురాజు కృష్ణ, ఉండ్రాజవరపు బాబు రావు, యనుముల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు ఉపాధ్యాయులు సస్పెండ్..
## జిల్లా విద్యాధికారి సలీం భాషా

**రాజవొమ్మంగి, మే 9, ప్రభాతవార్త :** అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి.జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను జిల్లాకలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలను జారీచేసినట్లు డి.ఈ. ఓ తెలిపారు. విద్యార్థినులు పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నట్లు కమీషనర్ కు వెళ్లిన ఫిర్యాదుపై విచారణ నివేదిక ఆధారంగా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని డి.ఈ. ఓ..ఫోన్ లో ప్రభాతవార్త కు వివరణ ఇచ్చారు.

## 118మంది గర్భిణీలకు వైద్యపరీక్షలు

**రాజవొమ్మంగి, మే 9, ప్రభాతవార్త :** మంగళవారం ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం లో భాగంగా అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి పరిధిలో ఉన్న 118 మంది గర్భిణీలకు డా.సుజి, డా.యామిని ప్రియలు



సంయుక్తంగా ఉచిత చికిత్స, ఉచిత పరీక్షలు, ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. హై రిస్క్ ఒక్కరిని గుర్తించి, చికిత్స చేసి జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో డా. సుజి, డా. యామిని ప్రియ, ఎల్.టి లు సత్యనారాయణ, నాగేశ్వరరెడ్డి, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి, ఫార్మసిస్ట్ దుర్గ,హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెవి వెంకటరమణ, ఎం. ఎల్.హెచ్.పి.లు, ఏ ఎన్. ఎం. లు,, ఆశలు పాల్గొని సేవలు అందించారు.

## మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**ముమ్మిడివరం మే 9 ప్రభాతవార్త :** అకాల వర్షాల కారణంగా తడిసిన రంగు మారిన ధాన్యం ను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం తాసిల్దార్ వినతి పత్రం



అందజేశారు స్థానిక పార్టీ కార్యాలయం నుండి పార్టీ జెండాలతో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లి తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేయాలని అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పడుతున్నారు అన్నారు నిబంధనలు పూర్తిగా సడలించి రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేసే వరకు టిడిపి పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి గొల్ల కోటి దొరబాబు అద్దాని శ్రీనివాసరావు చెల్లి అశోక్ పొద్దోకు నారాయణరావు దొమ్మేటి రమణ కుమార్ చిక్కాల అంజి గొల్లపల్లి గోపి వెళ్ళ వీరాస్వామి నాయుడు మేండి కమల వాసంశెట్టి అమ్మాజీ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## గ్రామీణ ఆటల పోటీల విజేతలకు బహుమతులు

**ఆత్రేయపురం, మే 9, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ శ్యామ్ జాదూగర్ మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అంతరించి పోతున్న గ్రామీణ ఆటలపై ఈనెల నాలుగో తేదీ నుండి



9వ తేదీ వరకు ముంజికాయ బల్లాట, తొక్కుడు బిల్ల, ఉప్పలగుప్ప, టైరు ఆట, ఏడు పెంకుల ఆట, తాడు ఆట, చింత పిక్కల ఆటల్లో వివిధ గ్రామాల చిన్నారులు పోటీపడ్డారు. విజేతలుగా ఎంపికైన చిన్నారులకు ఇంగ్లాండ్ రిజిస్టర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ కృష్ణ తన జీతంతో బహుమతులను అందజేశారు. అనంతరం పదవ తరగతిలో మండల స్థాయి ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన హేమలత, జ్యోత్స్న శ్రీదేవిలను మ్యాజిక్ ఫ్యామిలీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గెడ్డం వెంకట్రావు, శ్యామ్, అన్నపూర్ణ, మోహిత్, ఋషిత్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన

**గండేపల్లి మే 9 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మల్లేపల్లిలో జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంను వెలిది



వెంకటరత్నం, పార్వతి దేవి దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆలయంలో ఇటీవల 28 మంది స్వాములు ఆంజనేయ స్వామి మాల వేసుకుని స్వామి వారి దీక్షలి చేపట్టారు.అన్నదాన కార్యక్రమానికి మురారి గ్రామానికి చెందిన జాస్తి వసంత్ యువసేన స్వాములు, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## ఆత్మహత్యాయత్నం

**సీతానగరం మే 9 ప్రభాతవార్త :** మండలంలో సింగవరం గ్రామానికి చెందిన కుంది నాగేంద్ర అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఇటీవల క్రింది నాగేంద్ర అతని భార్యతో తరచూ గొడవలు జరుగుతున్న సందర్భంగా భార్య కాకినాడలో తనపై పోలీసులకు ఫిర్యాదు చేసిందని మనస్థాపన చెంది సింగవరంలో అతని ఇంటి వద్ద చేతి పైన మెడ వద్ద కోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఇది గమనించిన అతని కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# సేంద్రియ సాగులో మహిళలను ప్రోత్సహిస్తూ..

**కష్టాల కొలిమిలోంచి వచ్చిన వాళ్లకే కన్నీటి విలువ తెలుస్తుంది. చిన్న వయసులో కుటుంబ బాధ్యతలు మోసిన సామల్ల శ్వేత.. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల వ్యధని అర్థం చేసుకున్నారు. వాళ్లకు అండగా నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్న ఆమె తన ప్రయాణం గూర్చి తెలులుసుకుందాం..**

మాది సిద్ధిపేట దిగువ మధ్యతరగతి కుటుంబం. అమ్మ భారతమ్మ కూలీ. నాన్న కృష్ణ హమాలీ పని చేసేవారు. నాకో చెల్లి ఇద్దరు తమ్ముళ్లు, అమ్మానాన్నలు ఇద్దరూ పనులకు వెళ్తే చెల్లి, తమ్ముళ్లను నేను చూసుకునేదాన్ని ఇంటి పనుల్లో పడి.. పదో తరగతి ఫెయిల్ అయ్యా. దాంతో పెళ్లి చేద్దాం అన్నారు. అప్పుడు మా పెద్దమ్మ కొడుకు అడ్డుపడి మళ్లీ పరీక్ష రాసేలా చేశాడు. ఉపకార వేతనాలతో ఇంటర్ నెట్టుకొచ్చా. అమ్మకు తోడుగా చిన్నచిన్న పనులకు వెళ్తూ ఉండేదాన్ని. డిగ్రీ అయిపోయిన వెంటనే మా బాబాయి సిసిసి (కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్) అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చారు. ఉద్యోగం దొరికిందని సంబరపడ్డా. నా మొదటి జీతం రూ. 4 వేలు.

**ఒక్కొక్కరిది ఒక్కో కథ...** 18 ఏళ్లకే పెళ్లి... పిల్లలు వ్యవసాయంలో వచ్చిన నష్టాన్ని భరించలేక భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకే లేనప్పుడు కోడలెందుకు అన్నారు అత్తింటివాళ్లు. ఆమెకు చావు తప్ప వేరే దారి లేదనుకున్నప్పుడు ఆవిడ దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పా, ఆర్థికంగా మా సంస్థ అదుకుంటుంది అని భరోసా ఇచ్చాను. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వ్యవసాయం చేసి అప్పుల పాలయ్యారు. భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. అటు పుట్టింటికి ఇటు అత్తింటికి కాక మిగిలిపోయిందా మహిళ. ఈ పదేళ్లలో ఇలాంటి ఎన్నో కన్నీటి కథలు విన్నా. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కనుక్కోవడం, వారిని పరామర్శించడం, ధైర్యం చెప్పడం, ఎక్స్‌గ్రేషియాకు ఎలా దరఖాస్తు చేసుకునేలా చూడటం ముఖ్యంగా పిల్లలు కూలి పనులకు వెళ్లకుండా బడులకు పంపేదాన్ని. చిన్నవయసులో భర్తను కోల్పోయిన వారితో పదోతరగతి పరీక్షలు రాయించేవాళ్లం. వాళ్లని కలిసి వారి బాగోగులు తెలుసుకునేటప్పుడు కళ్లల్లో నీళ్లు తిరిగేవి. కూలీనాలీ చేసుకుంటూ బతుకు బండిని లాగే ఆడవాళ్లే ఎక్కువ. చేసిన అప్పులు తీర్చడానికి పస్తులుండేవారు. వాటిని తీర్చలేక లైంగిక వేధింపులను ఎదుర్కొన్న వారూ ఉన్నారు. కొన్నాళ్లకు చేస్తున్న పనిమీద మమకారం పెరిగింది. ఏదో రకంగా సమాజానికి ఉపయోగపడుతున్నందుకు సంతోషం కలిగింది. మావారు అశోక్ కారు డ్రైవర్. ఉద్యోగం వదిలేసి అత్తగారి ఊరు జనగామకు వెళ్లిపోయా. ఆయన జీతంతో ఇల్లుగడవడం కష్టంగా ఉండేది. ఏడు నెలల తరువాత సిద్ధిపేటకు మకాం మార్చి పాత ఉద్యోగంలోనే చేరాను.

**సిసిసి మంచి నేలమ్మ...** ఒంటరిగా ఉన్న, సన్నకారు మహిళా రైతులు, ఆత్మహత్యలు చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి తేవాలనుకున్నా. వీళ్లందర్నీ కలిపి నేలమ్మ అనే సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఇది సిసిసి అధ్వర్యంలో నడిచే మరో సంస్థ 17 గ్రామాల్లో 202 మందిని ఒక సమూహంగా చేశాం.



వారి సమస్యలు వారే పరిష్కరిచుంకునేలా శిక్షణ ఇచ్చాం. బాధితులకు సాయం ఆలస్యం కాకూడదనే నేలమ్మ లక్ష్యం. నేలమ్మ ద్వారా స్థానికంగా మహిళలకు తరగతులు నిర్వహిస్తున్నాం. హక్కులను చెబుతున్నాం. ఆహార పదార్థాలు తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నాం. పాడి సమకూరుస్తున్నాం. చుట్టుపక్కల దాదాపు 60 ఎకరాల్లో సేంద్రియ సాగు చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వీటన్నింటికి చందాల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉపయోగిస్తున్నాం. ఒకప్పుడు ఆడపిల్లలని బరువుగా భావించేవారు. కానీ ఇప్పుడు మా అమ్మకు నేనే పెద్ద కొడుకుని, పెళ్లికి ముందు ఆడపిల్ల బయట తిరగడం ఏంటీ అనేవారు. పెళ్లి తరువాత ఆ పెత్తనాలేంటి అనేవారు. అనేవాళ్లు ఏం చేసినా అంటూనే అంటారు. మనం నిజాయితీగా ఉన్నప్పుడు అవేమీ పట్టించుకోకూడదు. నా సేవలకు మెచ్చి తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా అనిపించింది. కమ్యూనిటీ మొబైజర్ వృత్తిని ఎంచుకోవడం నా జీవితాన్నిలా మలుపు తిప్పుతుందని అనుకోలేదు. ❑

# పండ్లలో రారాజు మామిడి..



**వేసవికాలం వచ్చిందంటే ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుందో అని ఎదురుచూసే పండు మామిడి పండు ఈ పండు తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుంది. మామిడి పండును పండ్లలో రారాజుగా పిలుస్తారు.**


- ఇందులో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తుంది. విటమిన్ సి మరియు ఫైబర్ శరీరంలో హాని చేసే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.
- మామిడి పండును తినడం వల్ల పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి సమస్యలు దూరమవుతాయి. నోటిలోని బ్యాక్టీరియా నశిస్తుంది. దంతలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా ధృడంగా ఉంటుంది.
- మామిడిపండు మంచి జీర్ణకారి. ఇది అజీర్ణం మరియు అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మామిడి పండ్లను తీసుకోవడం ద్వారా సన్నగా ఉన్నవారు సహజవంతమైన బరువు పెరిగే అవకాశం ఉంది.
- దానిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందు లో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.
- ఈ పండులో వుండే విటమిన్లు, ఖనిజాలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్య సమస్యలను తగ్గిస్తుంది. చర్మపు ఆరోగ్యాన్ని పెంచుతుంది. మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది. శృంగారంలో ఆసక్తిలేని వారికి శృంగార వాంఛ ను కలిగిస్తుంది.
- మామిడిపండు లో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. ❑

# ముడిలో పూ మాలలు !





'జుట్టున్నమ్మ ఏ కొప్పు అయినా పెడుతుంది కానీ .. ఆ కొప్పున పెట్టే పూలను మాత్రం కాస్త వైవిధ్యంగా అమర్చి అందంగా మెరిసిపోవాలని తహతహలాడుతోంది ఈ తరం. అందుకేనేమో అమ్మ, అమ్మమ్మలు వేసుకునే ముడిని ఇష్టపడుతున్నారు. అక్కడితో ఆగితే ఎలా! ఒకప్పటి రెట్రో ట్రెండ్ జడ కింద నుంచి పూలను పెట్టుకునే శైలిని అనుసరిస్తున్నారు. మల్లె, గులాబీ..వంటి పూలతో చేసిన ఈ మాలల్ని అడుగునుంచి అర్ధభాగంలో అమర్చి మురిసిపోతున్నారు. వాటిని మీరూ చూసేయండి.








# వీటితో అలసట దూరం..

కొంత మంది మహిళలకు తరచుగా అలసట ఆవరిస్తుంది. చిన్న పని కూడా చేయలేనన్నట్లుగా శరీరం మొండికేస్తుంది. ఇటు వంటి సమస్య అందరు మహిళల్లో అప్పుడప్పుడు బయట పడుతుందంటున్నారు నిపుణులు. ఇది శారీరక, మానసిక అలసట కావొచ్చు అని చెబ తున్నారు.

**సమయం :** కొందరు ప్రతి నిమిషమూ విలువైనదిగా చూస్తారు. దాంతో తీరిక లేకుండా పని చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. ఇది శరీరం, మెదడు పైన తెలియని ఒత్తిడి కలిగిస్తుంది. అప్పుడే విరామం అవసరమని అర్థం చేసుకోవాలి. కాసేపు నిద్రకు సమయాన్ని కేటాయించి చూడండి.



**కలిసిమెలిసి..** కొందరు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. దాంతో ఫోన్ వినియోగం ఎక్కువ. దీని ప్రభావం ఆకస్మాత్తుగా శరీరంలో శక్తి అంతా తగ్గిపోయినట్లుగా అనిపిస్తుంది. కుటుంబ సభ్యులతో గడిపితే మనసు తేలికవుతుంది.

**ఒత్తిడికి దూరంగా..** తెలియకుండానే మనసుని ఒత్తిడికి గురి చేస్తాం. అనవసర విషయాలకి ప్రాధాన్యం ఇస్తాం. ఇవన్నీ చెడు ప్రభావాన్ని కలిగిస్తాయి. ఏది ముఖ్యం అనే అవగాహన ఉంటే చాలు.

**ధ్యానం..** రోజూ అనగంట సేపు చేసే ధ్యానం మనసును ప్రశాంతంగా మారుస్తుంది. ఉదయంపూట, అలాగే రాత్రి నిద్రపోయేముందు పది నిమిషాలు చేసే ధ్యానం మంచి నిద్రను తెచ్చి పెడుతుంది.

**అలవాటు ..** ప్రతి ఒక్కరికీ అభిరుచులు ఉంటాయి. చిత్రలేఖనం, పుస్తకపఠనం, క్రీడలు, మొక్కల పెంపకం వంటివెన్నో ఉంటాయి. వాటిలో మనసుకు నచ్చింది ఎందుకొని రోజూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ అలవాటు మనసుకు వ్యాయామంగా మారుతుంది.

**ప్రయాణం ..** కొత్త ప్రాంతాన్ని పర్యటించి రావడం లేదా బాల్యంలో తిరిగిన ప్రాంతాలను చూసిరావడం. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# స్పైసీ సలాడ్

**కావలసిన పదార్థాలు :** కీరా దోసకాయ-ఒకటి, వేరుశనగ పొడి-రెండు స్పూన్లు, మిరియాల పొడి-అరస్పూను, పచ్చిమిర్చి-ఒకటి, ఆవాల పొడి-2 స్పూన్లు, ఎండుకొబ్బరి - స్పూను, నిమ్మరసం-స్పూను, ఆలివ్‌నూనె-స్పూను, నల్ల నువ్వులు-అర స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా కీరా చెక్కుతీసి ముక్కలుగా కత్తిరించాలి. గిన్నెలో కీరా ముక్కలు, వేరుశనగపొడి, మిరియాలపొడి, ఆవాల పొడి, పచ్చిమిర్చి ముక్కలు, ఎండుకొబ్బరి, ఆలివ్ నూనె, నిమ్మ రసం వేసి అన్నింటినీ బాగా కలిపితే జపనీస్ స్పైసీ కుకుంబర్ సలాడ్ సిద్ధం. ❑



# ఆమెలో న్యూరోటిజం లక్షణాలు!

**వ్యధ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: కొంత మంది అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలు విస్మరించి ప్రవర్తిస్తుంటారు. కొందరు చట్టం, ధర్మం, మానవత్వం అనుసరించి వ్యవహరిస్తుంటారు. కొందరు స్వార్థంతో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజలకు ద్రోహం చేస్తుంటారు. అందరు మంచి విద్యార్హతలు కలిగి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలోకి వస్తారు. ఉద్యోగ నిర్వహణకు అనుగుణంగా శిక్షణ పొందుతారు. అయితే వారి విధుల నిర్వహణలో ఒక్కొక్కరు ఒక విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. నేను ఇటీవల ఒక పనిమీద ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాను. అక్కడ అధికారి కొంత మెతక స్వభావికావడంతో మరొక విభాగం అధికారికి కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతలు అప్పగించారు. మహిళ అయిన ఆ అధికారి మహిళలపట్ల చాలా చులకనగా ప్రవర్తిస్తున్నది. మాకు జరిగిన అన్యాయం గూర్చి ప్రశ్నిస్తే చాల చులకనగా జవాబు చెప్పింది. ఒక అర్జీరాసి ఇచ్చి వెళ్ళు, వారం తరువాత అన్నీ పరిశీలించి వివరాలు చెపుతానన్నది. మేడమ్ అన్ని మీకు అందించాను కదా పది నిమిషాలలో చదివి నిర్ణయం చెప్పంది అని అడిగితే నీవేమిటి నాకు చెప్పేది అంటూ ఈసడించుకున్నది. గతంలో కొన్ని కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం తనకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవలసివస్తుందని చెప్పాను. అవసరమైతే అధికారుల మీద కూడ ఫిర్యాధు చేయక తప్పదని చెప్పాను. దీంతో ఆమె రెచ్చిపోయింది. తన భర్త పేరున్న లాయరని, అవసరమైతే నామీద, నాతో పాటు వచ్చిన నా భర్త మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించింది. అధికారులతో వాదించడం వల్ల మనకే నష్టమని భావించి బయటికి వచ్చేశాను. అక్కడ మాకు తారసపడిన మరొక ఉద్యోగికి మాగోడు వెళ్ళ బోసుకున్నాము. ఆయన సావదానంగా విని, ఆ అధికారికి స్వార్థం,అహంకారం ఎక్కువని చెప్పారు. మా పనిని బట్టి కనీసం లక్ష రూపాయలు లంచం ఇవ్వనిదే పనిచేయదని చెప్పారు. ఆమెకు అంత డబ్బు ఇవ్వడం కంటే హైకోర్టులో రిట్ వేసి డైరెక్షన్స్ ఇప్పించుకోమని సలహా ఇచ్చారు. ఆయన సలహామేరకు హైకోర్టులో రిట్ వేసి మాకు అనుకులంగా డైరెక్షన్స్ ఇప్పించుకున్నాము. దీని కోసం మాకు పాతిక వేలు ఖర్చు అయింది. అయితే చట్టం, ధర్మం, రూల్సు, రెగ్యులేషన్స్ తెలిసిన కొందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారో అర్థం కావడం లేదు. ఇలాంటి వారిని మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో తెలుపగలరు.

- ఒక సోదరి, చిత్తూరు

జవాబు: అమ్మా, మీరు మంచి ప్రశ్నవేశారు. ఒకే రకమైన విద్యార్హతలు ఉండి, పోటీ పరీక్షలు రాసి, శిక్షణ పొందిన వారు అందరూ ఒక రకంగా విధులు ఎందుకు నిర్వహించడం లేదన్నదన్న దానికిచాలా కారణాలు చెప్పవచ్చు. అవినీతి, స్వార్థం, దురాశ, లంచగొండితనం లాంటివి పైకి కనిపించే కారణాలు అయితే వారి ప్రవర్తనకు మాత్రం వారి దృక్పథం వ్యక్తిత్వమే ప్రధాన కారణం. ఉదాహరణకు లంచం ఆశించినా ఇస్తే తీసుకుదాం, ఇచ్చినంత తీసుకుందాం, ఇవ్వకపోయినా పరవలేదను కునేవారు కొందరు. బెదిరించి, భయపెట్టి ముక్కుపిండి వసూలు చేసేవారు కొందరు. నిజాయితీగా పనిచేసేవారు మరికొందరు. ఉద్యోగ ధర్మాల నిర్వహణలో వారు వ్యవహరించే తీరునుబట్టి ఐదు రకాలుగా వర్గీకరించారు. నిష్కపటులు, మనసాక్షితో పనిచేసేవారు, అనుభవంతో అంగీకరించేవారు, బహిర్ముఖులు, న్యూరోటిజం ప్రవర్తన కలవారు, మీకు ఎదురైన ఆమె న్యూరోటిజం ప్రవర్తన గల అధికారిగా తెలుస్తోంది. ఇలాంటి వారికి స్వీయ శ్రేయస్సు, కోపం, ఆవేశం, అసహనం, ఉద్వేగలోపాలు, ఆందోళన చెందే తత్వం ఉంటుంది. ఇలాంటి వారిలో డిప్రెషన్ లక్షణాలు కూడా ఒక్కోసారి కనిపిస్తుంటాయి. అయితే ఇది ప్రవర్తనా లోపం అని వారు గుర్తించరు. సరైన శిక్షణ, క్రమ శిక్షణ చర్యలు, కౌన్సెలింగ్‌తో వారిలో మార్పు తీసుక రావచ్చు. ❑



# శక్తి నొసగుమా..

**ఆధ్యాత్మికం**



శ్రీమతి **బాపత్** సాయిబాబాను సందర్శించింది. ఎనిమిది అణాలు దక్షణగా సమర్పించాలనుకుంది. ఆవిడ వద్ద డబ్బు ఉన్నది. మనసు మార్చుకున్నది. ఎనిమిది అణాలు ఎందుకులే, 4 అణాలు చాలు అనుకున్నది. సాయికి 4 అణాలు ఇచ్చింది. సాయి ఆమెతో 'మిగిలిన 4 అణాలు ఇవ్వక ఎందుకీ పేద బ్రాహ్మణుడిని మోసగిస్తావ్'? అన్నారు. ఆమె తన తప్పుకు సిగ్గుపడి మరో నాలుగు అణాలు సమర్పించింది. ధనము లేని సమయములో, సాయికి గాని ఎవరికి గాని దక్షణగా గాని, ధన సహాయము చేద్దామనిపిస్తుంది. కానీ, శక్తి ఉండదు. డబ్బు ఇవ్వ శక్తి ఉన్నప్పుడు, ఇచ్చే బుద్ధి ఉండదు (మనస్సు అంగీకరించదు) బాలాసాహెబ్ భాటే కుమార్తె జానకీబాయి తంప్లే. ఆమె భర్త మరణించాడు. ఆస్తికి వారసురాలయినది. ఆమె తండ్రి (ఆమె వివాహమునకు పూర్వము) షిరిడీకి చేరాడు సాయిని దర్శించాడు. ఇక ఉద్యోగం కూడా చేద్దామనిపించలేదు భాటేకు. జానకీబాయి తంప్లేకు ధనం వచ్చింది. తండ్రి భక్తిని చూచింది. సాయి మహత్తు ఆమెకు అవగతమే. ఆమకు ఉన్న స్థిర చిరాస్తులన్నీ సాయి సంస్థానానికి రాసి ఇచ్చింది. అది జనవరి 2వ తారీకు 1943. ఆమె కంటే చాలా ముందు రాధాకృష్ణమాయి సాయి సంస్థానాన్ని నెలకొల్పింది. ఎంతో సేవ చేసింది. ఆరతులు, చావడి ఉత్సవము ఆ మహనీయురాలి రూపకల్పనలే. రాధాకృష్ణమాయి తనువు చాలించింది. ఆమె మరణానంతరం ఆమె లేని లోటును తీర్చినది జానకీబాయి తంప్లే. ధనాన్ని సాయి పరం చేయటం ఒక మినహాయింపు. మరో విశేషం కూడా ఉన్నది. ఆమె సంస్థాన భోజన గృహాన్ని అత్యంత సమర్థవంతంగా నడిపించింది. దానినే సాయినాథుని సేవా మందిరంగా మార్చింది. ఆమె ఆరోగ్యముగా లేకున్నా, తన శరీరాన్ని సాయి భక్తుల కొరకు అరగతీసింది. వారికి ఆదర్శంగా తీసుకుని అందరూ ఏ కొంచెంగానైనా ఆచరించి చూపిస్తే చాలు, అదే పదివేలు. అప్పుడే మనకు సాయి ఆశీస్సులు లభిస్తాయి. సాయి చెప్పినట్లు మనకున్న దానిలో కొంతైనా ఇతరులకు పంచి వారిని సంతోషపరిస్తే సాయి మనసు సంతోషపరుస్తాడు. **బుద్ధి నొసగుమా! శక్తి నొసగుమా !!**

- యం.పి.సాయినాథ్

# బ్యూటిఫుల్ మెలోడీయస్‌గా ఖుషీ సాంగ్



డాషింగ్ హీరో విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా ఖుషీ మూవీ నుంచి ఓ బ్యూటిఫుల్ మెలో డియస్ సాంగ్‌ను విడుదల చేశారు.. శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందు తున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మి స్తోంది.. ఇప్పటికే ఈచిత్రంపై భారీ అంచనాలున్నాయి.. వాటిని రెట్టింపు చేస్తూ విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా సాంగ్ కన్పిస్తోంది.. హెషమ్ అబ్దుల్ వాహబ్ స్వరపరిచి ఈ పాటను తనే పాడా రు.. ఈ గీతాన్ని దర్శ కుడు శివ నిర్వాణ రాయటం విశేషం... నా రోజా నువ్వే.. అంటూ పాట మొత్తం లో లెజెండరీ డైరెక్టర్ మణి రత్నం సినిమాల పేర్లు కలిసి వచ్చేలా సాహిత్యం ఉండటం విశే షం.. నా కదలి కెరటంలో ఓమౌన రాగం,,, నువ్వేలే.. నీ అమ్మపు జడిలో ఓ ఘర్షణే మొదలైంది.. అంటూ మంచి సాహిత్యం కూడ ఈ పాటలో కన్పిస్తోంది.. ఏ సినిమా నుంచి అయినా మొదటి పాట వస్తోందంటే అది ఆ మూవీ ఫ్లేవర్‌ను తెలియజేస్తుంది. ఖుషీ నుంచి వచ్చిన ఈ గీతం కూడ ఓ ప్లెజెంట్ లవ్‌స్టోరీని చూడబోతున్నాం అనేలా కన్పిస్తోంది.. శివ నిర్వాణే నృత్యరీతులు సమకూర్చిన ఈ గీతాన్ని కశ్మీర్‌లోని అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించారు.. సమంత ఓ కశ్మీరి యువతిగా కన్పిస్తోంది. తన ప్రేమను గెలుచుకునే యువకుడిగా విజయ్ నటిం చారు.. వీరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరిందని పాటను చూస్తే తెలుస్తోంది.. ఫస్ట్ సాంగ్‌తోనే బెస్ట్ ఇంప్రెషన్ వేసిన ఖుషీ చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాటు హిందీలోనూ సెప్టెంబర్ 1న విడుదల చేయబోతున్నారు.

# విజయ్ దేవరకొండ బర్త్‌డే కానుకగా విడి12 పోస్టర్



యువ సంచలనం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్‌సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందిస్తోంది.. విజయ్ దేవరకొండ కెరీర్‌లో12వ చిత్రంగా తెరకెక్కనునన ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగశంశీ ,సాయిసౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే3న సినీప్రముఖుల సమక్షం లో పూజా కార్యక్రమాల తో ఘనంగా ప్రారంభమైంది.. కాగా మే 9న విజయ్ దేవరకొండ బర్త్‌డే సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఓప్రత్యేక పోస్టర్‌ను విడుదలచేశారు.. పోస్టర్ చాలాక్రియేటివ్‌గా ఉంది. పియానోని తలపిస్తూ పేర్చిన కాగితపు ముక్కలపై హీరో రూపం కన్పించటం ఆకట్టుకుంది.. హీరోకళ్లల్లో ఇంటెన్స్ కన్పిస్తోంది.. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రంగా అందిస్తామని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. ఈచిత్రంలో విజయ్ సరసన శ్రీలీల నాయికగా నటిస్తోంది. తన అందం, అభినయం నాట్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వరుస సినిమాలతోదూసుకుపోతున్న ఈ యువ తార తొలిసారిగా విజయ్‌తో జోడీగా నటిస్తోంది.. ఈసినిమా షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. సంతష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందించిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. మిత్ర వింధా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచేసింది.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలోనటించిన నటి వాసుకి మీడియాతో మాట్లాడింది.**



## కంఫర్ట్ జోన్ ఫీలయ్యా

**తొలిప్రేమ చేశాక దాదాపు 23 ఏళ్లు తర్వాత ఇపుడు ఈచిత్రంలో చేశారు కదా.. ఈ కథతోనే రావాలని ఎందుకు అన్పించింది?**

తొలిప్రేమ తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి..నాకు నచ్చిన అవకాశాలు కూడ వచ్చాయి. కానీ చేయం నాకు కుదరలేదు.. ఎందుకంటే నేను మల్టీ టాస్కర్‌కాదు.. అన్ని పనులు ఒకేసారి చేయలేను.. ముందు పిల్లలు, వాళ్ల చదవులు, ఇపుడు ఇద్దరు పిల్లలు యూకేలో చదువుకుంటు న్నారు. పాప మెడిసిన్ (ఫోర్త్ ఇయర్) బాబు సెకండ్ ఇయర్ ఆర్కి టెక్చర్.. ఆనంద్‌గారు ఆయన పనిలో బిజీగాఉంటారు. ఇపుడు ఏదైనా చేయ టానికి నాకు సమయం కుదిరింది.. ఇలాం టి సమయంలో నందినిరెడ్డిగారు ఈ కథతో వచ్చారు. నాకు నచ్చింది సినిమాతోపాటు చదువుపై కూడ దృష్టి పెట్టాను.. సైకాలజీలో పిహెచ్‌డి చేస్తున్నాను.

**ఇండస్ట్రీకి దూరం అయ్యారనే ఫీలింగ్ ఉండేదా?**

లేదండి.. ఇరవై మూడేళ్లుగాసినిమాలు చేయకపోయినప్పటికీ ఆనంద్‌గారి వలన ఏదో ఒక సినిమా గురించి ఇంట్ల చర్చ జరుగుతూనే ఉంటుంది.. అలాగే సినిమా చేసినపుడు కూడ నేను ఇండస్ట్రీ దగ్గర ఉన్నాననే ఫీలింగ్ లేదు (నవ్వుతూ)

**యాక్టింగ్ కెరీర్‌ను ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదు?**

యాక్టింగ్ కాదు. నేను దేన్ని సీరియస్‌గా తీసుకోను.. ఇదే మన దారి. ఇదే చేయాలని అనుకోను.. అది నా తత్వం.. కొంచెం ఫిలసాఫికల్‌గా వెళ్లిపోతాను.

**ఇంత విరామం తర్వాత ఇందులో పాత్ర చేయటానికి మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

ఒక విరామం తర్వాత మళ్లీ సినిమా చేస్తున్నామంటే మన కంఫర్ట్‌జోన్‌ముఖ్యం.. తొలిప్రేమ చేసినప్పుడు నాకు 18 ఏళ్లు.అపుడు డైలాగ్ రాకపోయినా తెలుగు రాకపోయినా , కొత్త స్థలమైనా ఏదైనా ఒక ధైర్యంతో ముందుకు వెళ్లిపోతాం.. ఈ ఏజ్‌లోరీఎంట్రీ చేయాలంటే మాత్రం ఒక సేఫ్ అండ్ కంఫర్ట్‌జోన్ చూస్తాం... స్వప్న ఎపుడూ సినిమా చేయమని అడుగుతుండేది.. ఫైనల్‌గా నాకు సినిమా చేయాటానికి వీలు కుదిరింది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో చాలా క్యూట్ సిస్టర్ పాత్రలో కన్పిస్తా.. అన్నీ ఫ్యామిలీస్‌లో ఉన్న సిస్టర్ క్యారెక్టరే.. తమ్ముడు ఏం చేసినా, సపోర్ట్ చేసే ఒక అక్క ఉంటుంది.. అలాంటి పాత్రే నాది.. సంతోష్ పాత్రకు చాలా మంచి బాండింగ్ ఉంటుంది.. ప్రేక్షకులు కచ్చితంగా కనెక్ట్ అవుతారు

**మీరు చాలా రోజుల తర్వాత సినిమాచేస్తున్నారంటే ప్రేక్షకులకు కచ్చితంగా అంచనాలు ఉంటాయి కదా.. తొలిప్రేమ ప్రభావం ఉంటుంది కదా?**

అంచనాలు గురించి నాకు తెలియదు.. కానీ తొలిప్రేమ అనేది సపరేట్ ఏరా (యుగం),, అందులో ఉనన కొన్ని అంశాలు ఇందులో ఉంటేనే ఈ పాత్రని అంగీకరించిఉంటాను.. ఆ పేరుని పాడుచేసుకోను కదా...తొలిప్రేమకు దగ్గరగాఈ పాత్ర కన్పించింది..

**యాదాద్రి నిర్మాణంలో ఆనంద్‌గారి పనితీరుకు చాలా మంచి పేరు వచ్చింది..ఇందులోమీ పాత్ర ఎలా ఉండేది?**

యాదాద్రి ప్రాజెక్ట ఆరంభం నుంచి చివరిదాకా నేను ఆయనతోనే ఉన్నాను. చిన్న కాగితంలో కొండను గీసి చూపించినప్పటి నుంచిసిఎం కెసిఆర్‌గారు ఆయనకి సన్మానం చేసిన రోజు వరకూ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి డెవలప్‌మెంట్ నాకు తెలుసు.. ఆయనప్రతిది చెప్పేవారు.. యాదాద్రి ప్రాజెక్టుచేయటం మాకు దొరికిన గొప్ప ప్రాప్తం.. అది చరిత్రలో నిలిచిపోతుంది..

**భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

నాకు నచ్చే విధంగా ఉండాలి... నాకు నచ్చాలి.. ఒక మార్క్ క్రియేట్ చేసేలా ఉండాలి... అలాంటి పాత్రలే నాకు వస్తాయని భావిస్తున్నాను.



# గర్వంగా ఫీలవుతున్నా: శ్రియశరణ్

శర్మన్ జోషి, శ్రియాశరణ్, షాన్,సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రలోల నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్... ఇళయరాజా సంగీత సారధ్యం వహిస్తున్న ఈ మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ ఈనెల 12న రిలీజ్‌కాబోతోంది.. ఈనేపథ్యంలో నాయిక శ్రియాశరణ్ మీడియాతో కాసేపు మాట్లాడారు.. ఇదొక అందమైన సినిమా అన్నారు. ఇళయరాజాగారితో వర్క్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు, నిర్మాత పాపారావుగారుచాలా ప్యాషన్‌తో ఈసినిమానుచేశారన్నారు. నేటి తరంలో చదువు పేరుతోపిల్లలపై ఒత్తిడి తీసుకొచ్చి, వాళ్ల క్రియేటివిటీని చంపేస్తున్నారని అన్నారు. అయితే ఈ విషయాన్నిమంచి పాటలతో, ఆహ్లాదకరంగా చూపించబో తున్నామని తెలిపారు. ఇలాంటి సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు.

# 'చాంగురే బంగారురాజా' నుంచి పాట



మాస్ మహారాజ రవితేజ యువ ప్రతిభావంతులైన ఫిల్మ్ మేకర్స్‌తో కంటెంట్‌రిచ్ సినిమాలను తీయ టానికి ఆర్టీ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. లేటెస్ట్ ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా..ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తు న్నారు. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు ఈచిత్రానిక క్రియేటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహ రిస్తున్నా రు.. ఈచిత్రంలో కార్తీక్ రత్నం హీరోగా, గోల్డీ విస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది.. రవిబాబు, సత్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. టీజర్‌కు మంచి స్పందన వచిచంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ సామిరంగా.. పాటను విడుదల చేశారు.. కృష్ణసౌరభ్ క్యాచీ ట్యూన్‌గా కంపోజ్‌చేశారు.. ఈచిత్రం కోసం సతీష్ వర్మ కామెడీ ఎంటర్ టైనర్‌లో ఫ్రెష్‌క్రైమ్ జానర్‌ను ఎంచు కున్నారు. ఈచిత్రం విడుదలకు రెడీ అవుతోంది.

# కథ వెనుక కథ.. రిలీజ్‌కు రెడీ



కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూటాలెంట్‌ను ఎంకరేజ్ చేయ టానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్రం ' కథ వెనుక కథ'.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి అవనీంద్ర కుమార్ నిర్మించారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన ఈమూవీని మే 12న విడుదల చేస్తున్నారు. ఈసం దర్భంగా చిత్ర నిర్మాత అవనీంద్ర కుమార్ మాట్లాడారు.. కథ వెనుక కథ సినిమాను మే12న విడుదల చేస్తున్నామని తెలిపారు. మా సాయి సినిమాను ముందుండి నడిపించారని అన్నారు. సినిమా చాలా బాగా వచ్చింది.. సీట్ ఎడ్జ్ మూమెంట్స్ తో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందన్నారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ సహ నటీనటులు, టెక్నీ షియన్లకు థాంక్స్ అన్నారు.. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి మాట్లాడుతూ ఇండస్ట్రీ లోకి వచ్చి 30ఏళ్లు అయ్యిందని, 80కిపైగా చిత్రాలు చేశానని అన్నారు.. మే 12న వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# విజువల్ ఫీస్ట్‌లా 'ఆదిపురుష్' ట్రైలర్

ప్యాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్,కృతిసనోన్ సీతారాములుగా నటించిన సినిమా ఆదిపురుష్...సైఫ్ ఆలీఖాన్, సన్నీసింగ్, దేవదత్త వాగే, వత్సల్ సేన్, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రమిది.. ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.అంచనాలకు భిన్నంగా ట్రైలర్ ఈ సారి అద్భుతం అనే టాక్ తెచ్చుకుంటోంది.. ఎఎంబి మాల్‌లోజరిగిన ట్రైలర్ ప్రివ్యూ కు మూవీ టీం హాజరైంది.. ట్రైలర్ విజువల్ వండర్‌గా ఉంది.. హనుమంతుడి కోణంలోసాగే కథలా ఈ ట్రైలర్ ఆరంభంలోనే కన్పిస్తోంది.. ఇదే నా రాముడి కథ..



ఆయన మనిషిగా పుట్టిన భగవంతుడైన మహనీయుడు. ఆయన జీవితం ధర్మానికి, సన్మార్గానికి నిదర్శనం.. ఆయన నామం రాఘవ.. ఆయన ధర్మం, అధర్మానికి ఉన్న అహంకారాన్ని అంతం చేసింది.. ట్రైలర్‌ను బట్టిచూస్తే ఆదిపురుష్ రామాయణ కావ్యం మొత్తం కాకుండా కేవలం సీతా పహరణం ఎపిసోడ్‌ను మాత్రమే చూపించేలా కన్పిస్తోంది.. చివర్లో వచ్చిన రామ, రావణ యుద్ధానికి నేటి ఆధునిక టెక్నాలజీని జోడించినట్టు కన్పిస్తోంది.. ఇది సినిమాకు ప్రధాన బలంగా ఉండే అవకాశం ఉంది.. విజువల్స్ పరంగా సింప్లీ సూపర్బ్‌గా ఉన్నాయి.. మొదట్లో వచ్చిన విమర్శలకు ధీటైన జవాబుగావిజువల్ ఎఫెక్ట్స్ , గ్రాఫిక్స్ కన్పిస్తున్నాయి.. రాముడు ప్రభాస్, సీతగా కృతిసనోన్ జోడీ బాగుంది.. ఈఏడాది మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఉన్న ఈచిత్రం జూన్16న ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు,. తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిసుతన్నారు.. మే 12న ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు వెంకట్ ప్రభు మీడియాతో మాట్లాడారు.**

## ఆడియెన్స్ ఎక్సయిట్ అవుతారు



**కస్టడీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

కోవిడ్ సమయంలో ఈ కథ ఆలోచన వచ్చింది.. అపుడే రాసుకున్నా.. ఈ కథ ఆలోచనకు స్ఫూర్తి మలయాళం సినిమా నయట్టు.. అయితే అందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు.. తెలుగు తమిళ ప్రేక్షకుల కోసం చేసినపుడు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి.. పెద్ద ఆశయాతో ఉన్న ఒక సాధారణ కానిస్టేబుల్‌కథ చెప్పాలనేది ఆలోచన.. అలా రాయటం స్టార్ట్‌చేశాను.. అలా కస్టడీ పుట్టింది.. లవ్‌స్టోరీ లో ఒక పాట చూశాను.. అందులో నాగచైతన్య ఈ పాత్రకు సరిపోతాడని అన్పించింది.. నాగ చైతన్య కు కథచెప్పా... ఆయనకు నచ్చింది. అలాగే నిర్మాత శ్రీనివాసగారు జాయిన్ అయ్యారు.. ఆయనకు ఎప్పటి నుంచో తానుసినిమా చేయాలని ఉంది. అలా జర్నీ మొదలైంది.

**కస్టడీలో ప్రేమకథ ఉంటుందా?**

శివ ఒక చిన్న టౌన్ నుంచి వచ్చిన కానిస్టేబుల్.. తనకు కుటుంబం ఉంటుంది.అలాగే ప్రేమగా కూడ ఉంటుంది.. సినిమా శివకి వచ్చిన సమస్యతో మొదలౌతుంది.. తనది కాని సమస్యను తను ఎదుర్కొవాల్సి వస్తుంది.. ప్రీ ఇంటర్వెల్ నుంచి క్లైమాక్స్ వరకు సినిమా ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్‌గా ఉంటుంది.. తెలుగు, తమిళ ఆడియెన్స్ అభిరుచికి తగ్గట్టుగా ఈచిత్రాన్ని రూపొందించాం.. ఇది యూనివర్సల్ సబ్జెక్టు.. అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది.స్క్రీన్‌ప్లే ఫాస్ట్ ఫీస్ట్‌గా ఉంటుంది.

**నాగ చైతన్య నటన గురించి?**

నాగచైతన్య అద్భుతమైన నటుడు. ఈచిత్రంలో కొత్త చై..ని చూస్తారు. నాసినిమాల్లో హీరోలని డిఫరెంట్‌గా చూపించటానికి ఇష్టపడతాను.. ఇందులో కూడ చై .చాలా కొత్తగాకన్పిస్తారు.. యాక్షన్‌ఉ చాలా యూనిక్‌గా డిజైన్ చేశాం.. అన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి.

**కృతిశెట్టి పాత్ర గురించి?**

ఇందులో కృతి పేరు రేవతి... చాలా అద్భుతంగా చేసింది..తన పాత్ర కథలోకీలకంగా ఉంటుంది.నేను రాసుకున్న పాత్రకు తగ్గట్టుగా స్క్రీన్‌పై కన్పించింది..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

ఒక పెద్ద ప్రాజెక్ట ఉంటుంది.త్వరలోనే చెబుతాను.

# 'చత్రపతి'తో హిందీలో శ్రీనివాస్ బెల్లంకొండ స్టార్ అవుతాడు...

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, స్టార్ డైరక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లోరూపొందుతున్న చిత్రపతి తోబాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. రాజమౌళి బ్లాక్‌బస్టర్ చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తోఈచిత్రాన్ని హిందీలోతెరకెక్కించారు.. ఈనెల 12న ఈచిత్రం విడుదల కానుంది. తాజాగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వివి వినాయక్ మాట్లాడారు.. మంచి కథను అందించిన విజయేంద్ర ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు అన్నారు.



రాజమౌళిగారు చత్రపతిని అద్భుతంగా తీశారన్నారు.. వారు చేసిన దాన్ని పాడుచేయకుండా ఐకానిక్ సీన్స్ షాట్‌స ఏమీ మార్చకుండా చాలా జాగ్రత్తగా చేశామన్నారు. ఏదన్నాచిన్నమార్పు ఉన్నా ప్రసాద్‌గారితో మాట్లాడి చాలాజాగ్రత్తగా చేశామని తెలిపారు.. సాయి సినిమాలన్నీ నార్త్‌లో బాగా ఆడాయని, ఆ నమ్మకంతో పెన్‌స్టూడియోస గడా గారు ఈసినిమా చేశారన్నారు.. బెల్లంకొండ సురేష్‌గారు మాకు బ్యాక్‌బోన్ అన్నారు.. ఈచిత్రంతో సాయిచాలా పెద్ద హీరోగా హిందీలోనిల బడతాడని అన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, అరవై కోట్లుతో పెన్ స్టూడియోస్ లాంటి నిర్మాణ సంస్థ మా అబ్బాయితో సినిమా చేయటం తండ్రిగా నేను ఎంతో గర్వపడే విషయం అన్నారు. నార్త్‌లో చాలా అద్భుతంగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు.

# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్
## ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుంచే ది కేరళ స్టోరీ సినిమా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాలు తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరి సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్ ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శనను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు
### కర్ణాటక ఓటర్లకు ప్రధాని
## మోడీ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఆదేవుడే తనకు ఆశీస్సులు అందచేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహణ ఉందని పేర్కొన్నారు పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని,ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కొవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఐటిరంగంలోను ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారగంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వస్తుందని ఆయన అన్నారు. మంత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కువినియోగించుకుంటున్నారు. గ్రామీణ,పట్టణ మౌలికవనరులపరంగా సమస్యలనుప్రస్తావిస్తూ రవాణరంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందానల్నాఆరు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవనరులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తుందన్నారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటికి దించింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజన్లకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు.పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు.పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది. గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కుని వచ్చి అరెస్టుచేసి ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్ కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ ఛైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనాముల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ విడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుపర్యాయాలు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ ఆజమ్ స్వాతిని నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు.



ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలోనే ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణహాని ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కుని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నిజనరల్, పోలీస్ చీఫ్‌లు 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్థాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయి ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.

## కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్
## ఒకేసారి 5,500 బస్సులు మాయం




**బెంగళూరుమంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారులు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్ఆర్‌టిసి, బిఎంటిసి బస్సుకసలు వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరిచంప 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయకులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం



చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయకత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలుసు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.



## రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ,బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముఃః నిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముఃః నిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహాటిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

# ‘కీలక మలుపు వద్ద ప్రపంచం’
## విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్భంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే’ మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. ‘ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు’ అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం. అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందుకు గర్వంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్కో విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.



## ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు
## 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.

## గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని 2124 మంది మహిళల ఆచూకీ

**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక అంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రబుత్వం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.



## కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం
## టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝూవోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019,2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝూవోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘుర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

# ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షి ప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామడిబ్రాండ్‌నుహకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్కావనికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసేటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 డాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకాగవా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమేల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి.



విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌లోఇ సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగావా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్ధిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.



# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌ఝెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్ధమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.



# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసిబ్బందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.

మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.

తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా దేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానే, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహార్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఐదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.

# వాణిజ్యం

# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి-1, కేటగిరి-2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి-1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్ల ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.



# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతన్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిద సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహళ్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300 కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే. తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్‌కాన్ భారత్‌కు అధిక



# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా ఫైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందిద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.

# లింక్డ్‌ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్‌ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్‌ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా-ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గుదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్‌ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కి ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్-మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.



# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్‌కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్‌ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ట ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.